ఫామిలీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

20-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 20, పేజీలు : 10+4 వెల : 6.50

**శివసేన పేరు, గుర్తుకోసం రూ. 2000 కోట్ల డీల్!**

**విచారణ వాయిదా కోరిన సిసోడియా**

5లో



ఆదివారం మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు తదితరులు

## మాఫియా చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం

### కులంపేరిట విభజించి పాలన: పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేశంలో అధికారంలోవున్న బిజెపి ప్రభుత్వం కులం, మతం, భాష, ప్రాంతం పేరిట విభజించి పాలిస్తూ ప్రజలకు తీరని నష్టం కల్గిస్తోందని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుఆరోపించారు. చిత్తూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో లబ్దిపొందడం కోసం ప్రధాని మోడి తనకు అనుకూలమైన వారికి వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండేళ్ల క్రితం వరకు 609వ స్థానంలో వున్న ఆదాని ప్రస్తుతం రెండవ స్థానంకు చేరుకోవడంతో ప్రధాని హస్తం వుందన్నారు. అదాని సంస్థకు దేశంలోని ఓడ రేవులు, ఎయిర్‌పోర్టులు, బొగ్గు గనులను ఒకే సంస్థకు కట్టబెట్టి బిజెపి ప్రభుత్వంకు లబ్ది కలిగేలా చేసుకొంటున్నారని ఆరోపిం ≫2

# అర్హులకు సంక్షేమ పథకాలు

**● నాలుగు లక్షలు పైగా ఉద్యోగాల కల్పన ● ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్ ● ప్రభుత్వ ఆదాయ వనరుల పెంపుపై సిఎం జగన్ సమీక్ష**



**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమపథకం అర్హులందరికి అందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందిచాలన్నారు. ఇదే సందర్భంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి నవరత్నాలను అమలు చేస్తున్న క్రమంలో ఆదాయవనరులను వృద్ధి చేసుకోవాలని సిఎం జగన్ అన్నారు. రాష్ట్రానికి ఆదాయంవచ్చే మైనింగ్‌కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలు అందరికి అందుబాటులో ఉండాలన్నారు. ఏ ఒక్కరు సంక్షేమ పథకం తనకు అర్హత ఉన్నా అందలేదన్న మాటరాకూడదన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్లామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్లామన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. దాదాపు మూడేళ్ల పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అధికారంలో వచ్చిన తరువాత అతి స్వల్పకాలంలో నాలుగు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500లకుపైగా కీలకసేవలు అందుతున్నాయన్నారు. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.
అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే విషయంలో జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. పేదలకు గృహాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు వలన భారీగా పేదలకు లబ్ది చేకూరిందన్నారు.సంక్షేమ పథకాలు మరింతగా అందరికి అందించేందుకు ఆదాయ వనరులను సమీకరించాలన్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి ఆదాయాన్నిసమకూర్చే వనరులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విష ≫2

# వరికెపూడిసెల ఒక వరం



ఆదివారం విజయవాడలో ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సురేష్

### రూ.1500 కోట్ల అంచనాతో రెండో విడత పనులు

### అధికారులతో సమీక్షలో మంత్రి ఆదిమూలపు సురేష్

**గుంటూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాతోపాటు పుల్లలచెరువు మండల ప్రజలకు వరికెపూడిసెల ప్రాజెక్టు ఒక వరమని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపుసురేష్ అన్నారు.. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. పల్నాడుజిల్లాలో వరికపూడిసెల ద్వారా రెండు ఫేజ్‌ల్లో మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల, బొల్లాపల్లి మండలాలకు సాగునీరు అందే విధంగా రూపకల్పన చేశారు. అయతే ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు పుల్లలచెరువు మండలంలోని కొన్ని గ్రామాలకు కూడ అందించవచ్చని గ్రామస్తుల సూచన మేరకు మంత్రి సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంతో శతకోడు, ముటుకుల, మర్రివేముల గ్రామాలను డిపిఆర్‌లో చేర్చటం జరిగింది.. దీని ద్వారా మర్రివేములలో 2476. 74 ఎవకరాలు, ముటుకులలో 6641.96 ఎకరాలు, శతకోడులో 1228.06 ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు వివరించారు. అయితే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలలు అడుగంటడం ప్రతి ఏటా మంచినీటికి ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి అధికారులకు వివరించారు.
ఈసమస్యను దృష్టిలో పెట్టుకుని ఈ మూడు గ్రామాల్లో ఉన్న చెరువులను కూడ ఈ ప్రాజెక్టు నీటితో నింపటం ద్వారా దాదాపు 14 గ్రామాలకు మంచినీరుకూడ అందేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు.. త్వరితగతిన అంచనా వ్యయం తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని కొద్ది నెలల్లోనే ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ఫస్ట్‌ఫేజ్ కింద కేవలం 24,900 ఎకరాలు మాత్రమే సాగునీరు అందనుండగా, రెండో దశకింద 1లక్ష 5వేల ఎకరాలకు సాగునీరు అందించనుంది.. మొదటి ఫేజ్ పనులను మేఘా ఇంజనీరింగ్ సంస్థ చేపట్టనుండగా, రెండో దశ పనులు చేపట్టేందుకు అంచనాల కోసం డిటైల్డ్ రిపోర్టు అందజేసేందుకు పీఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కు అప్పగించారు.. వరికపూడిసెల వద్ద నుంచి రెండు చోట్ల ఎత్తిపోతల పథకం దనఆవరా ఈ సాగునీరు మండలాలకుఅందుతుంది.. ముందుగా పుల్లలచెరువు మండలంలోని గ్రామాలకు నీరు చేరిన తర్వాత బొల్లాపల్లి మండలానికి నీరు వెళ్తుందని అధికారులు తెలిపారు.. త్వరలో వరికపూడిసెవల వద్దకు వెళ్లి పరిశీలించేందుకు ఏర్పాటు చేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు.
రెండో విడత పనులు సర్వే ఇప్పటికే పూర్తయిందని, ఇందుకోసం 3కోట్లు కేటాయించటం ≫2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## మేదరమెట్ల వద్ద ఘోర ప్రమాదం

### డ్రైవర్ సహా ఐదుగురు మృతి

**అద్దంకి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఘోరరోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో సహా ఐదుగురు మృతిచెందిన ఘటన శనివారం అర్ధరాత్రి బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అద్దంకి పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమందర వలి భార్య వహీదావలి (38) కుమార్తె లయేషా హుమేర వలి(9), గుంటూరు పట్టణంలో ఎస్సై కుటుంబానికి ప్రక్కనఉండే గుర్రాల దివ్య తేజ(29) వారి కుమార్తె గుర్రాల జయశ్రీ (9) తో పాటుగా కారునడుపుతున్న అద్దంకి మండలం ఉప్పటలపాటు గ్రామానికి చెందిన కొండముది వీర బ్రహ్మాచారి(22) ప్రమాద ఘటనలో అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. అద్దంకి పట్టణ ఎస్ఐగా విధులులో నిర్వహిస్తున్న సమందర వలి ఇటీవల తమ కటుంబాన్ని తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్న క్రమంలో ఈప్రమాదం సంభవించింది. మహాశివరాత్రి కావడంతో చిన్నగంజాం మండలం సొంపిరాలలో విధులు నిర్వహించడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఇక్కడకు చేరుకున్నారు. మహాశివ రాత్రి ఘనంగా నిర్వహించడంతో స్వామివారి దర్శనం కోసం భార్యకుమార్తె, వారి ఇంటి పక్కన నివాసం ఉండే వారు కూడా ఎస్సై భార్యతో కలిసి స్వామివారి దర్శనం కోసం రావడం జరిగింది. దర్శనం అనంతరం కారులో అద్దంకి వస్తున్న సమయంలో శనివారం అర్ధరాత్రి మేదరమెట్ల సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి మరో రోడ్డుపై పడడంతో అటుగా వస్తున్న కంటైనర్ కారును ఢీకొట్టడంతో దానిలో ప్రయాణిస్తున్నఐరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. మేదరమెట్ల కొరిశ పాడు ఎస్సైలుపోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని కారు లోని మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రభుత్వ వైద్యశా లలో మృతదేహాలను పరిశీలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గ వైఎస్సార్సీ ఇంచార్జి కృష్ణచైతన్య మృతదేహాలకు నివాళులర్పించారు.

## తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు

### ఇళ్ల నుండి బయటకు పరుగులెత్తిన ప్రజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్వల్పంగా భూమి కంపించింది. రెండు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం భూ ప్రకంపనాలు సంభవించాయి. తెలంగాణలో ఇటీవల కాలంలో భూ ప్రకంపనలు సంభివిస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని స్యూర్యాపేట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం భూమి కంపించింది. జిల్లాలోని కృష్ణానదీ తీర ప్రాంత గ్రామాల్లో ఈ ప్రకంపనలు సంభవించాయి. ప్రధానంగా చింతలపాలెం, మేళ్లచెర్వు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో ఉదయం 7.25 గంటల నుండి 10 సెకన్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌లపై భూకంప తీవ్రత 3.2గా నమోదైంది. పెద్ద పెద్ద శబ్దాలతో భూ ప్రకంపనలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దాలు ఎక్కడి నుండి వచ్చాయే అర్థకం కాక అయోమయం చెందారు. చివరకు భూ ప్రకంపనలు అని తెలిసి భయంతో వణికిపోయారు. ఈ మండలాల్లో గతంలోనూ పలుమార్లు భూమి కంపించింది. అలాగే ఎపిలో కూడా వివిధ జిల్లాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రాష్ట్రంలోని ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, కంచిక చర్ల, చందర్లపాడు, వీరుపాడు మండలాలతో పాటు, పల్నాడు జిల్లాలోని అచ్చంపేట్ మండలం మాదిపాడు, చల్లగరిగ, గింజపల్లి గ్రామాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. పులిచింతల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కూడా భూమి కంపించింది.వాస్త వానికి ఇది స్వల్ప భూ కంపమైనా ఇటీవల సిరియా, టర్కీ దేశాల్లో జరిగిన భూకంప ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడిన భూకంపనం స్వల్పంగానే ఉన్నా ప్రజలు మాత్రం బెంబేలెత్తిపోయారు.



ఆదివారం హైదరాబాద్‌లో తారకరత్న భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు తదితరులు

## తారకరత్నకు ఘననివాళులు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరంజీవి, బాలకృష్ణ, రాఘవేంద్రరావు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్ (శంకర్‌పల్లి), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గత 23రోజులుగా మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచిన ప్రముఖ సీని నటుడు నందమూరి తారకరత్న (40) శనివారం రాత్రి బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థీవదేహాన్ని బెంగళూర్ నుండి నేరుగా అంబులెన్స్‌లో రోడ్డు మార్గంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని గౌతమి కంట్రీసైడ్ విల్లాస్‌లో తన నివాసంకు ఆదివారం ఉదయం 8గంటలకు తీసుకువచ్చారు. పార్థీవ దేహం వచ్చిన విషయాన్ని కుటుంబ సభ్యులు, రాజకీయ, సీని ప్రముఖులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తారకతర్న నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. తన అల్లుడి పార్థీవదేహాన్ని చూసేందుకు ఎపి మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరీ, కొడుకు నారా లోకేష్, కోడళ్లు బ్రహ్మణితో కలిసి వచ్చి నివాళులర్పించి తారకరత్న కుటుంబ సభ్యులను ఓదార్చి తాను అండగాఉంటానని ధైర్యంచెప్పారు. సీనినటుడు బాలకృష్ణ, ఆయన సతీమణి వసుందర తారకరత్న దేహానికి నివాళులు అర్పించారు. సోదరుడి పార్థీవదేహాన్ని చూసి ప్రముఖ సీనినటులు జూ.ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు కన్నీటి పర్యంతమయ్యారు. ఎపిరాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఉదయంనుంచి పార్థీవ దేహం వద్దేఉండి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ≫2

**రేపటినుంచి విశాఖలో అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు**

2లో





తారకరత్న భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి తదితరులు

# ఘననివాళులు

ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తారకరత్న భౌతికకాయానికి నివాళులర్పించారు. వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల భౌతికకాయానికి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజకీయ ప్రముఖులు మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, మాజీ ఎంపి మురళిమోహన్ దంపతులు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం తారకరత్న దేహానికి నివాళులర్పించారు. సినీప్రముఖులు చిరంజీవి, రాఘవేందర్‌రావు, అశ్వినిదత్, జీవిత రాజశేఖర్, అలీ దంపతులు, రవిబాబు, ఆర్యన్ రాజేష్, రాజేంద్రప్రసాద్, తనీష్, అజయ్, శ్రీకాంత్ దంపతులు, శివబాలాజీ,అభిమానులు, కార్యకర్తలు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో తారకరత్న ఇంటికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించారు. మోకిల గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి.



శివాజీ జయంతి సందర్భంగా ముంబయిలో ఆయన విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న అమిత్‌షా

# అర్హులకు సంక్షేమ పథకాలు

యంలో సిఎం జగన్ సంబంధిత అధికారులతో తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రానికి ఆర్థిక వనరులు అధికంగా వచ్చేందుకు వీలుగా అధికారులు అధ్యయనం చేయాలన్నారు.అదనపు ఆదాయాల కోసం వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు.రాష్ట్రాల సొంత ఆదాయాన్ని పెంచుకోవడాని(ఎస్ఓఆర్)కి ఎటవంటి విధానాలను అనుసరిస్తోన్నారనే అంశాలను కచ్చితంగా గమనించాలన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల, సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి, పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు. ఇంగ్లీషు ల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు. కచ్చితంగా తెలుగుపాఠ్యంశంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు. మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు. వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను 'మనబడి,నాడు,నేడు'తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. 16 వైద్య కళాశాలు, మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్లు అయినప్పటికి చదువుకునే అవకాశం లేదన్నారు. విద్యాపరమైన అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు..మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లును ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు, ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామన్నారు. పోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేలచొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు.లక్షలాది మందివిద్యార్థులకు చేయూతగా వారి తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర,రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన,చోదుడు,చేయూత,కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల ఇళ్ళ పట్టాలు,కంటివెలుగు,,పాఠశాలలు,అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లోను 'నాడు,నేడు', వైస్సార్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సార్ ఆసరా,బడుగు వికాసం.జగనన్న కాలనీల నిర్మాణం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజుల నుంచి కిడ్నీ వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. అయితే ఈ నెల 16వ తేదీన సికింద్రాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి రెండు రోజుల్లోనే క్షిణించడంతో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ప్రజలు, అభిమానులు టిఆర్ఎస్ నేతలు, మాజీ బోర్డు సభ్యులు, వందలాది మంది నాయకులు,కార్యకర్తలు యశోధ ఆసుపత్రికి తరలివచ్చి కంటతడి పెట్టారు. సాయన్నకు భార్య గీత, ముగ్గురు కూతుర్లు నమ్రత, నివేదిత, లాస్య నందిత అనే ముగ్గురు కూతుర్లు ఉన్నారు. సాయన్న నిజామబాద్ జిల్లా వల్లాపూర్ ప్రాంతంలో సాంఘీక సంక్షేమం హాస్టళ్లలో చదివి విద్యాభ్యసం చేశారు. బిఎస్సీ, ఎల్ఎల్.బి.చదివి ఓ బ్యాంక్‌లో ఉద్యోగం సంపాదించారు. 1986లో టిడిపి దోమలగూడ డివిజన్ నుంచి కార్పోరేటర్‌గా పోటీ చేశారు. అదే విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994, 1999,2004, 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శంకర్ రావ్ చేతిలో ఓటమిపాలైయ్యాడు. 2014లో టిడిపి ఎమ్మెల్యేగా టిడిపి ఎమ్మెల్యేగా ఉండి. టీటిడి పాలక మండలి సభ్యుడిగాపనిచేశారు. ఆతరువాత టిఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా హుడా డైరెక్టర్‌గా 6 సార్లు బాధ్యతలు నిర్వహించారు. అదే విధంగా 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరుపున భారీ మెజార్టీతో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

**సాయన్న చేసిన సేవలు చిరస్మరణీయం : సిఎం కేసిఆర్**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మరణం పట్ల సిఎం కెసిఆర్ సంతాపం ప్రటించారు. నగరంలోని కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5 సార్లు ఎమ్మెల్యేగా సాయన్న అరుదైన ఘనత సాధించుకున్నారన్నారు. వివిధ పదవుల ద్వారా సాయన్న చేసిన ప్రజా సేవ చిరస్మరణీయమని కొనియాడారు. సాయన్నకుటుంబ సభ్యులకు సిఎం ప్రగాడ సానుభూతి తెలిపారు.

**మంత్రి కేటిఆర్ సంతాపం ..**

ఎమ్మెల్యే సాయన్న మృతిపట్ల పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటిఆర్ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు. సాయన్న కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలన్నారు. అదే విధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, ముఠా గోపాల్, బిఆర్ఎస్ మల్కాజిగిరి తదితరులు పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రిరాజశేఖర్ రెడ్డి, సాయన్న బౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.




# రేపటినుంచి విశాఖలో అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆంధ్రవిశ్వకళా పరిషత్ (ఆంధ్రవిశ్వవిద్యాలయం) సమైక్యభారతి ఆధ్వర్యంలో ఇంకా గురువుల విశ్వవిద్యాలయాల పర్యవేక్షణలో ఆంధ్రవిశ్వకళాపరిషత్ విశాఖపట్నం వేదకగా అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు-2023 ఈనెల 21, 22 తేదీల్లో ఏయూలో జరపాలని నిర్ణయించడం జరిగింది. తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు ప్రాశస్త్యం అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలిపారు. ఏయూ తెలుగు విభాగం సమావేశ మందిరంలో మీడియా సమావేశంలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా వైభవం నలుదిక్కుల విస్తరించి నేడు భారతదేశంలో భాషా ప్రయుక్తంగా 16 కోట్ల మంది వ్యవహార్తలతో ప్రథమ స్థానంలో నిలిచిందని, మాతృభాషా ప్రాశస్త్యాన్ని భావితరాలు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులకు దేశ విదేశాల నుంచి ప్రముఖ వక్తలు హాజరవుతారని ముఖ్యంగా ప్యారిస్‌నుంచి ఆచార్య డేనియల్ నేజర్స్, శ్రీ కృష్ణదేవరాయులు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య శలాక రఘునాథశర్మ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య కప్పగంతల శ్రీనివాస్, వంటివారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏయూ విసి ఆచార్య పివిజిడిప్రసాదరెడ్డి పాల్గొంటారని తెలిపారు. గౌరవ అతిథిగా ఏయూ ఆర్ట్స్ కామర్స్ కాలేజి ప్రిన్సిపల్ ఆచార్య ఎ నరసింహారావు ముగింపు సమావేశానికి ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత,రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ఆచార్య యన్ కిషోర్‌బాబు, ముఖ్య గౌరవ అతిధులుగా హాజరవుతారని తెలిపారు. రెండు సభా మందిరాలలో 12 సమావేశాలు నిర్వహిస్తున్నామని 68మంది ప్రతినిధులు వివిధ సమావేశాలలో వక్తలుగా హాజరవుతారని తెలుగుభాషా పరిశోధన తెలుగు భాష అంతర్జాల వినియోగం తెలుగు ప్రసార మాధ్యమాలు భాషా విశేషాలు ప్రాచీన సాహిత్య భాషా విశేషాలు పొడుపుకథలు, సామెతలు, పుస్తకప్రచురణ వంటి అంశాలపై విస్తృత చర్చ సమావేశాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మెరుగుమిల్లి వేంకటేశ్వర్లు, సినీనటులు తనికెళ్ల భరణి, డా.అద్దంకి శ్రీనివాస్ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య జి యోహాన్‌బాబు, సదస్సు సమన్వయకర్తలు డా. బూసి వెంకటస్వామి, డా.బి. మూర్తిరేమెళ్ళ సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తారకరత్న మృతికి సిఎం జగన్ సంతాపం

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** తారక రత్న మంచి భవిష్యత్తు ఉన్న నటుడు,యువనేత అని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఆయన ఆకస్మిక మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసారు.ఎన్టీఆర్ మనవడిగానే కాక,పలు చిత్రాల్లో ఆయన తనకుంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు.ఆయన అనుహ్యాంగా అస్వస్థతకు గురైమరణించడం తనను ఎంతగానో చలించిందన్నారు.ఆయన భార్య, కుమార్తెకు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు సీఎంజగన్ సానుభూతిని తెలియచేసారు. తారకరత్న మరణం ఆశనిపాతమని, కుటుంబ సభ్యులు ఈ కష్టకాలంలో తట్టుకుని నిలవాలన్నారు.వారికి తామంతా అండగా ఉంటామన్నారు. తారకరత్న మృతి పట్ల ఎపిలో పలువురు విచారం వ్యక్తం చేసారు.భారత రాష్ట్రీయ సమితి(బిఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్,జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్, మంత్రులు అంబటి రాంబాబు,చెన్నుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ,జోగి రమేష్,కొట్టు సత్యనారాయణ,మాజీ మంత్రులు కురసాల కన్నబాబు,పేర్ని నాని,కొడాలి నాని తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## కేరళ స్ట్రయికర్స్‌పై తెలుగు వారియర్స్ గెలుపు

### 91 పరుగులు చెసిన అఖిల్ అక్కినేని

**హైదరాబాద్:** సెలబ్రిటి క్రికెట్ లీగ్‌లో టాలివుడ్ జట్టు దుమ్మురేపింది. కేరళస్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తెలుగు వారియర్స్ 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. ప్రొఫెషనల్ క్రికెటర్ కూడా అయిన టాలివుడ్‌కెప్టెన్ అక్కినేని అఖిల్ 30 బంతుల్లోనే 91 పరుగులతో చెలరేగిపోయాడు. దీనితో రాయ్‌పూర్‌స్టేడియంలోజరిగిన మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో తెలుగువారియర్స్ 10 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. బదులుగా కేరళస్ట్రైకర్స్ ఐదు వికెట్లనష్టానికి 98 పరుగులు మాత్రమే చేయగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లో అఖిల్ 19 బంతుల్లోనే 65 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. వారియర్స్ నాలుగు వికెట్ల నష్టానికి 119 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని కేరళ ముందు 170పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా ఆజట్టు ఆరువికెట్లు నష్టపోయి 105 పరుగులు మాత్రమేచేసింది. జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడిన అఖిల్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ లభించింది. ఈ విజయం జట్టులో సభ్యుడిగా ఉన్న దివంగత తారకరత్న్‌కు అంకితం ఇస్తున్నట్లు అఖిల్ ట్వీట్‌చేసాడు.

### వారం - వర్జ్యం

**20-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అమావాస్య మ.01-27; ధనిష్ఠ మ.12-44
వర్జ్యం రా.07-03 ల 08-35
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# వరికెపూడిసెల ఒక వరం

జరిగిందన్నారు. పూర్తిస్థాయి అంచనా మార్చి నాటికి అందిస్తామని అధికారులు తెలపగా, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. కాగా పుల్లలచెరువు మండలానికి తీగలేరు కాలువ ద్వారా కండలేరు, వరకు వెలిగొండ నీరు రావటం, తద్వారా 11 వేలకు పైగా ఎకరాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ఇపుడు వరికపూడిసెల ద్వారా 10 వేలకు పైగా ఎకరాలకు సాగునీరు, మంచినీరు అందనుందని మంత్రి వివరించారు. ఈ రెండు పనులు పూర్తిచేసేందుకు వైకాపా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పుల్లలచెరువు ప్రజలకు వరప్రసాదిలాంటి ఈ పనుల పట్ల నిర్లక్ష్యం లేకుండా అన్ని పనులు వేగంగా పూర్తిచేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఎస్ఇ ఉమామహేశ్వరరావు, ఇఇ రమేష్, డిఇ శ్రీనివాసరావు, మేఘా జీఎం కృష్ణారావు, పిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాఫియా చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం

చారు. అలాగే రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. బ్రిటీషు ప్రభుత్వ కాలంలో సైతం లేని జిఓనెం.1ను తీసుకువచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి సిఎం వైఎస్ జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా పోలీసులతో ప్రభుత్వం అడ్డుకొంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ప్రస్తుత సిఎం వైఎస్ జగన్ ఒక్కరే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇప్పటికే 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ప్రజలపై మోయలేని భారం వేశారని ఆరోపించారు. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను సిఎం వైఎస్ జగన్ నిర్వీర్యం చేశారన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క పనికి వాలంటీర్లు వెళ్తుంటే స్థానిక సంస్థలకు ప్రతినిధులుగా ఎన్నికైన వారు పనిలేని వారుగా మిగులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా జరిగిన జోడో యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. ఇదే ఊపుతో నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి కొత్త రక్తం నింపడానికి పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్రంను కాంగ్రెస్ 2004 నుండి పదేళ్ల పాటు పాలించిందని ఆ సమయంలోనే ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి, జాతీయ స్థాయిలో ఉపాధిహామీ తదితర పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందిందన్నారు. కాంగ్రెస్ అనంతరం సిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఒక్కరు ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం చేయడానికి కసరత్తు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, రాకేష్‌రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి మొయప్పన్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌బాబు, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ టిక్కీ రాయల్, పిసిసి సభ్యులు బుల్లెట్ రవి, ధనంజయనాయుడు, వెంకటరమణ, వెంకటేష్, ఇనాయతుల్లా, మధుకుమార్, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** ఊహించని వార్తలు వింటారు. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**కర్కాటకం:** ఆర్థిక బాధలను అధిగమిస్తారు. విద్యార్థులకు అధిక శ్రమ.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**కన్య:** వృథా ఖర్చులుంటాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ప్రముఖులతో పరిచయం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. గృహ యోగం.

**వృశ్చికం:** సహోద్యోగులతో సన్నిహితం ఏర్పడుతుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సౌఖ్యం. వ్యాపారులకు పోటీ ఉంటుంది. ఖర్చులధికం.

**మకరం:** భూ వివాదాలు తీరుతాయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 844193
2nd Prize Rs.7000/- 13120
3rd Prize Rs.3500/-
00866 02770 04434 18312 19461
37422 63836 72876 81975 90528
4th Prize Rs.200/-
0155 0313 0429 1227 2040 2369 3944
4541 7915 9250
5th Prize Rs.100/-
0280 0551 1616 3371 4158 6815 7183
8016 9430 9629
6th Prize Rs.50/-
0022 1569 3079 4404 5763 6808 8600
0091 1611 3192 4605 5970 7041 8931
0109 1700 3227 4650 6085 7223 9245
0145 1704 3284 4970 6122 7599 9332
0159 2305 3362 4974 6126 7702 9460
0226 2316 3368 5048 6255 7757 9480
0332 2389 3529 5111 6257 7932 9549
0521 2399 3607 5121 6361 7974 9616
0790 2466 3667 5127 6380 8069 9635
0849 2590 3680 5283 6428 8245 9763
0956 2819 3694 5380 6434 8399
1174 2827 3919 5489 6453 8404
1486 2896 3920 5590 6632 8429
1513 2967 4037 5649 6646 8510
1516 3035 4219 5759 6734 8560

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 233917
2nd Prize Rs.7000/- 35353
3rd Prize Rs.3500/-
00348 00353 08739 24332 28007
56845 70429 74221 97489 97530
4th Prize Rs.200/-
0065 0116 0230 0335 1279 2703 5132
8461 8646 8698
5th Prize Rs.100/-
0058 1227 1648 3818 3845 4845 6400
7757 8695 9233
6th Prize Rs.50/-
0058 1491 3270 4507 6198 7707 9109
0080 1499 3348 4554 6476 7832 9194
0097 1682 3747 4833 6525 8002 9235
0164 1694 3977 4911 6539 8107 9446
0273 1735 4055 4994 6669 8209 9467
0457 1874 4104 5241 6732 8365 9532
0694 1937 4139 5253 6830 8473 9568
0734 1985 4155 5278 6922 8508 9821
0819 2218 4159 5440 6978 8603 9827
0847 2378 4204 5515 7095 8644 9925
0904 2436 4228 5581 7490 8672
0947 2561 4306 5593 7504 8706
1059 2683 4343 5753 7582 8831
1158 2750 4419 6051 7634 8862
1315 3000 4474 6177 7671 8914

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 372285
2nd Prize Rs.7000/- 95149
3rd Prize Rs.3500/-
10882 16615 24380 24704 30834
39009 67523 87235 91444 99742
4th Prize Rs.200/-
0874 1690 2243 2385 2783 2847 3757
4520 5946 9485
5th Prize Rs.100/-
0019 1983 2938 3320 4483 4946 5592
6317 6436 9281
6th Prize Rs.50/-
0279 0949 2332 3769 5875 7126 8912
0443 1029 2379 3925 6063 7176 9163
0447 1053 2580 4015 6070 7296 9175
0470 1096 2654 4095 6120 7531 9340
0490 1201 2675 4142 6228 7551 9365
0503 1288 2738 4246 6432 7626 9536
0557 1323 2756 4275 6533 7692 9603
0562 1895 3014 4569 6578 7940 9612
0581 2035 3066 4907 6591 7957 9897
0597 2042 3069 5045 6617 8085 9952
0651 2132 3522 5307 6857 8231
0781 2185 3526 5383 6964 8406
0813 2196 3612 5562 7002 8587
0875 2276 3666 5686 7011 8656
0945 2277 3670 5819 7072 8900

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 667536
2nd Prize Rs.7000/- 43513
3rd Prize Rs.3500/-
09313 20995 28342 39233 42931
53848 63651 86431 94809 97513
4th Prize Rs.200/-
1978 2430 4317 5019 5427 6666 6928
7394 7599 8230
5th Prize Rs.100/-
0057 0271 0922 5351 5814 6312 8037
8769 9133 9342
6th Prize Rs.50/-
0022 0793 2101 3455 5368 6930 8723
0030 0809 2156 3613 5545 7072 8893
0260 0820 2160 3976 5575 7229 8930
0288 0849 2250 4049 5693 7287 8940
0289 0872 2460 4124 5944 7388 9144
0351 1003 2464 4227 6067 7649 9376
0354 1264 2529 4348 6250 7810 9409
0382 1351 2630 4387 6317 7841 9464
0421 1468 2702 4397 6320 7984 9633
0535 1695 2795 4473 6343 8254 9868
0559 1823 3053 4691 6364 8294
0647 1889 3092 4773 6580 8315
0654 1919 3228 5138 6719 8320
0679 1995 3364 5218 6790 8329
0773 2019 3388 5221 6891 8621

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 482299
2nd Prize Rs.7000/- 27622
3rd Prize Rs.3500/-
00483 06029 24085 47672 53181
56719 70257 71356 75846 98738
4th Prize Rs.200/-
0386 0812 2635 5583 6959 6975 7655
9090 9169 9507
5th Prize Rs.100/-
1179 2088 2788 3919 4317 6275 6747
7101 7946 9646
6th Prize Rs.50/-
0122 1472 3054 4745 6347 7595 8725
0166 1752 3308 4980 6349 7642 8865
0493 1769 3448 5108 6459 7740 8890
0517 1776 3451 5111 6636 7862 9215
0592 1923 3496 5132 6710 7877 9268
0607 2014 3817 5167 6822 7917 9309
0676 2240 3877 5265 6879 7987 9529
0696 2346 3949 5279 7053 8087 9769
0710 2347 3970 5402 7094 8092 9845
0726 2525 4089 5551 7359 8251 9893
1242 2575 4240 5557 7411 8309
1251 2694 4342 5981 7436 8444
1266 2931 4358 6116 7460 8456
1297 2943 4604 6129 7484 8565
1444 2969 4706 6238 7490 8631

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 528119
2nd Prize Rs.7000/- 30868
3rd Prize Rs.3500/-
15561 26211 34321 42499 47836
50034 64165 84038 84470 87308
4th Prize Rs.200/-
0215 1591 1912 4481 4942 5651 6007
6460 7053 9915
5th Prize Rs.100/-
2333 3585 3659 4114 4767 6448 7332
7336 7641 7911
6th Prize Rs.50/-
0066 2094 3805 5393 6666 7947 9044
0101 2306 3864 5519 6688 8060 9268
0151 2508 3878 5653 6695 8280 9435
0242 2644 3891 5683 6716 8311 9497
0654 2785 3995 5951 6739 8443 9623
0661 2792 4044 5981 6852 8473 9639
0704 2823 4061 6012 6969 8516 9688
0713 2884 4270 6131 7034 8552 9870
0823 2967 4308 6248 7119 8660 9954
0826 3087 4519 6317 7135 8699 9956
1128 3112 4687 6333 7229 8875
1417 3488 4703 6344 7525 8958
1490 3677 5000 6379 7652 9004
1642 3712 5075 6494 7717 9011
2080 3750 5287 6512 7720 9023

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 639226
2nd Prize Rs.7000/- 86440
3rd Prize Rs.3500/-
00650 01425 01859 05320 09477
09747 50266 70958 84663 95638
4th Prize Rs.200/-
0152 0371 0379 1349 3325 4477 6271
6767 7220 8983
5th Prize Rs.100/-
0659 1021 1412 1475 2159 3998 5594
7524 8754 9577
6th Prize Rs.50/-
0027 1824 3005 4386 5894 7886 8710
0213 1848 3198 4555 6017 7892 8826
0355 1977 3213 4649 6392 7930 9079
0368 2019 3364 4981 6410 8102 9489
0390 2139 3403 5203 6434 8138 9691
0435 2226 3500 5214 6445 8154 9736
0466 2248 3542 5274 6585 8163 9777
0473 2294 3641 5334 6619 8205 9808
0780 2570 3648 5343 6797 8228 9887
0879 2576 3763 5392 7135 8283 9925
0902 2756 3801 5673 7213 8377
0904 2901 3893 5674 7248 8384
1031 2908 4083 5684 7337 8410
1478 2933 4096 5751 7596 8635
1693 2997 4250 5841 7647 8693

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 548441
2nd Prize Rs.7000/- 07034
3rd Prize Rs.3500/-
07689 35705 38863 48105 51312
58691 67758 86132 96551 98354
4th Prize Rs.200/-
0405 2034 2273 3134 3455 5057 5690
6180 6896 8012
5th Prize Rs.100/-
0133 1695 3061 3667 4420 6300 6644
7581 7818 8332
6th Prize Rs.50/-
0012 1843 3033 4004 5181 6851 8855
0161 2023 3233 4009 5242 6868 8992
0327 2119 3368 4017 5336 7058 9143
0420 2192 3469 4078 5488 7092 9217
0436 2265 3481 4093 5750 7176 9486
0492 2280 3501 4171 5775 7348 9516
0505 2421 3617 4184 5856 7438 9610
0598 2422 3638 4311 5936 7650 9648
0790 2587 3659 4387 5985 7655 9655
0826 2728 3739 4570 6052 7777 9668
1324 2775 3792 4635 6198 8152
1360 2820 3851 4703 6443 8280
1467 2853 3878 4777 6725 8350
1476 2864 3889 4818 6805 8509
1799 2903 3899 4997 6841 8671

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 927280
2nd Prize Rs.7000/- 52659
3rd Prize Rs.3500/-
00707 41772 42379 45006 52531
63250 64096 74869 75703 93971
4th Prize Rs.200/-
0587 1180 2103 3317 3463 6809 7336
7675 8985 9434
5th Prize Rs.100/-
0484 0605 1768 2369 3101 3362 5304
5932 7024 9488
6th Prize Rs.50/-
0034 1773 3044 3907 6026 7504 9141
0093 1788 3063 3917 6085 7590 9147
0271 1839 3140 4111 6128 7624 9221
0540 2180 3141 4260 6192 7723 9466
0554 2191 3148 4495 6416 7820 9592
0619 2229 3164 4552 6443 7870 9679
0621 2263 3209 4668 6486 7929 9724
0921 2462 3329 4713 6488 8353 9768
1022 2559 3504 4779 6637 8422 9901
1094 2628 3516 4891 6652 8733 9990
1143 2665 3624 4907 6660 8823
1154 2696 3726 5162 6790 8861
1270 2714 3730 5338 7134 8896
1375 2922 3785 5534 7445 8945
1629 2939 3815 5705 7487 9048

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 745358
2nd Prize Rs.7000/- 62138
3rd Prize Rs.3500/-
03660 04758 09351 09762 25873
28879 45677 55250 81704 86307
4th Prize Rs.200/-
1305 1826 3832 4140 4693 5459 6032
9435 9831 9919
5th Prize Rs.100/-
0650 0715 1123 1639 1943 4339 4350
6101 6780 9177
6th Prize Rs.50/-
0027 1400 2869 4805 5786 6956 8605
0124 1476 2878 4815 5829 7003 8773
0141 1670 2922 4875 5872 7191 8861
0193 1879 3052 4984 5923 7276 8939
0243 1883 3127 5155 6102 7362 9125
0336 1958 3525 5196 6141 7414 9145
0366 1965 3647 5219 6217 7573 9297
0556 2000 3819 5223 6224 8180 9421
0557 2012 4004 5251 6250 8271 9465
0575 2192 4187 5398 6348 8325 9928
0725 2227 4300 5539 6472 8334
1000 2307 4359 5554 6572 8403
1094 2331 4405 5632 6646 8414
1178 2641 4408 5699 6729 8556
1372 2791 4675 5752 6786 8571

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 948870
2nd Prize Rs.7000/- 61604
3rd Prize Rs.3500/-
15735 26725 37588 48428 59462
61272 72323 72622 83114 94304
4th Prize Rs.200/-
0049 1442 1689 2188 4289 6061 6661
7128 8494 9132
5th Prize Rs.100/-
1195 1684 2431 3630 3860 4036 4523
5552 6996 9844
6th Prize Rs.50/-
0028 1057 2852 4476 6045 7693 8973
0042 1187 2920 4534 6200 7731 9119
0280 1385 2931 4547 6431 7803 9404
0354 1474 2992 4592 6433 7989 9458
0378 1664 3132 4663 6444 8081 9567
0435 1667 3250 4696 6517 8178 9581
0481 1687 3302 4762 6594 8397 9804
0490 2045 3482 4772 6667 8490 9838
0500 2107 3694 4866 7002 8586 9946
0595 2434 3801 5084 7036 8794 9950
0670 2440 3962 5438 7047 8809
0693 2647 4039 5514 7369 8821
0820 2785 4379 5567 7547 8874
0847 2786 4396 5616 7559 8921
0900 2842 4454 5743 7658 8960

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 214236
2nd Prize Rs.7000/- 36945
3rd Prize Rs.3500/-
14511 25830 36334 36830 47589
58234 69488 71916 82623 93375
4th Prize Rs.200/-
0027 0652 1049 1925 4464 4903 5471
6367 7552 7712
5th Prize Rs.100/-
0266 2260 3525 4254 4402 7180 7192
7458 8548 9620
6th Prize Rs.50/-
0107 1547 3321 4809 5919 7973 9219
0247 1570 3578 4852 5962 8006 9224
0436 1779 3719 4901 6306 8084 9241
0437 1887 3732 4947 6772 8107 9288
0440 1889 3853 5090 6797 8144 9298
0679 1904 4048 5106 6875 8196 9307
0761 1920 4081 5178 7012 8202 9315
0810 2018 4482 5338 7052 8208 9373
0994 2306 4546 5464 7129 8218 9462
1137 2388 4557 5630 7149 8338 9888
1277 2446 4574 5652 7211 8539
1365 2567 4599 5727 7262 8674
1407 3021 4640 5763 7442 8706
1480 3104 4706 5789 7754 8941
1535 3266 4775 5858 7893 9078

# హర హర మహాదేవ శంభోశంకర

## కదిలిన గౌరీ శంకరుల రథాలు



రథోత్సవానికి హాజరైన భక్త జనం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరః కరోతు నిత్య కళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహా దేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాథుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శనివారం, రథోత్సవం ఆదివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంఠుడు పునర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు. ఈ ఉత్సవానికి ఏ ఏడాదికా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోంది, మహాశివ రాత్రి జన జాగరణలో కనురెప్పపాటు కునుకు తీసిన శ్మశానాధీశుడు మేల్కొన్న సందర్భంగా దేవదానవులు జరుపుకునే ఉత్సవాన్ని నంది సేవ అంటారు. ప్రజలుజరుపుకునే ఉత్సవాన్ని రథోత్సవం అంటారు. ఈ ఉత్సవాన్ని తిలకించుటకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లను 11 గంటలకు ముందే ఆలయం నుంచి బయటికి తెచ్చారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు నాటి రాజులు బహూకరించిన ఏడువారాల నగలు ప్రత్యేకాకర్షణగా మారింది. అలంకార గురుకుల్ ముస్తాబు చేసారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:**

శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు. దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు. మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయ దారులు కోనేటి జగదీశ్వర రావు కుటుంబసభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.నిప్పాళ మండపం వద్ద శాస్త్రోకంగా పూజలు జరిపి పదకొండున్నర గంటలకు సోమాస్కందమూర్తిని రథంలో ప్రతిష్టించారు. అనంతరం రథాన్ని లాగే పర్యవేక్షణబాధ్యతను చేపట్టిన నిర్వాహకుడు నిమ్మకాయమీద కర్పూరం ఏర్పాటు చేసి దిష్టి తీసారు.అనంతరం నాయకులు అధికారులు అంగరంగ వైభవంగా స్వామి రథాన్ని కదలించారు. అలాగే అమ్మవారి రథాన్ని కూడా కదిలించారు.ఈ వైభవాన్ని చూడటానికి భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు.



### తిరుమల రెండోఘాట్‌లో పిట్టగోడను ఢీ కొన్న ఆర్టీసి బస్సు

### కాల్వలోకి ఒరగడంతో తప్పిన భారీప్రమాదం!

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే రెండోఘాట్‌రోడ్డుపై ఆదివారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఘాట్‌లో కొండపైకి చేరుకునేందుకు కిలోమీటరు దూరం ఉండగానే ముందు వెళుతున్న ట్యాక్సీ, ద్విచక్ర వాహనాలు ఓవర్‌టేక్ చేయడాన్ని గమనించిన ఆర్టీసి తిరుపతి బస్సుడ్రైవర్ బస్సును కుడివైపుకు తిప్పడంతో అదుపుతప్పి భాష్యకార్లసన్నిధి మార్గం సమీపంలో పిట్టగోడను ఢీ కొని కాల్వలోకి ఆర్టీసి బస్సు దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో అదృష్టవశాత్తు ఎవరికీ చిన్నపాటి గాయాలు కూడాకాలేదు. బస్సులో తిరుపతి నుంచి తిరుమలకు 30మంది వరకు యాత్రికులు, టిటిడి ఉద్యోగులు ఉన్నారు. ఈ మలుపువద్ద ఏ మాత్రం అజాగ్రత్తగా ఉండి బస్సును ఎడమవైపుకు మళ్లించి ఉన్నా 40 అడుగుల లోతులో లోయ ఉంది. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి, మలుపువద్ద ఓవర్ టేక్ చేయబోయిన జీపు, ద్విచక్రవాహన దారుడిని తప్పించబోయి పిట్టగోడను ఢీకొంది. ఈ సంఘటనతో ఘాట్‌లో కొంతసమయం ట్రాఫిక్ స్తంభించింది. బస్సులోని ప్రయాణీకులు కొంతదూరంలో నడిచి కొండపైకి చేరుకున్నారు. రెండోఘాట్‌లో ఈ మలుపు ప్రాంతంలో, లింకురోడ్డు మలుపు ప్రాంతంలో వాహనాలు ఓవర్‌టేక్ చేయడాన్ని నియంత్రాంచాల్సినఅవసరం ఉంది.

## మద్యం 'మత్తు'లో కొండకొస్తున్నారు!

### జిఎన్‌సి టోల్‌గేట్‌లో పట్టుబడుతున్న మందుబాబులు

### నివ్వెరపోతున్న పోలీసులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి నగరం శివార్లలో మద్యం సేవించి ఆపై ఘాట్‌రోడ్డులో వాహనాలు నడుపుకుంటూ మందుబాబులు ఎంచక్కా తిరుమల కొండకు వచ్చేస్తుండటం సంచలనం కలిగిస్తోంది. ఎవరికీ అనుమానంరాకుండా అలిపిరి టోల్‌గేట్ తనిఖీ కేంద్రంనుంచి తప్పించుకుని తిరుమలకు వస్తుండటంతో అనుమానంతో తిరుమల ట్రాఫిక్ పోలీసులు గత రెండు వారాలుగా చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో ట్యాక్సీడ్రైవర్లు, కొందరుస్థానికులు చివరకు టిటిడి ఉద్యోగులు ఇద్దరు ముగ్గురు పట్టుబడటం విస్మయం కలిగిస్తోంది. మద్యం సేవించి ద్విచక్ర వాహనాల్లో కొండపైకి వస్తున్న వారిలో కొంతమంది ఆలయ సిబ్బంది కూడా పట్టుబడటం,ఇటీవల న్యాయస్థానంలో 22మంది మందుబాబులు జరిమానాలు చెల్లించడం తిరుమల,తిరుపతిలో హాట్‌టాపిక్‌గా మారింది. తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాల్సినవాళ్లే ఇలా విరుద్ధంగా కార్యకలాపాలకు పాల్పడుతుండటం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా తరచూ తిరుమలకొండపై మద్యం బాటిళ్లు, మాంసంతో కొందరు పట్టుబడుతున్నారు. తాజాగా శనివారం తిరుమలలో బార్బర్ క్వార్టర్స్ వద్ద 22మద్యం బాటిళ్లతో నలుగురు వ్యక్తులు ఎస్ఇబి అధికారులకు పట్టుబడ్డారు. అనంతపురం జిల్లా బత్తలపల్లికి చెందిన సుమలత, నాగేంద్రప్రసాద్, బిన్నీ, ప్రవీణ్‌కుమార్ ఈ మద్యం బాటిళ్లను తనిఖీలుదాటుకుని కొండకు తీసుకురావడం విశేషం. సాధారణంగా తిరుమలకు ప్రధాన రోడ్డు మార్గం అలిపిరి వద్ద తనిఖీకేంద్రం దాటుకుని ఘాట్‌లో వస్తుంటారు. అలిపిరిలో క్షుణ్ణంగా లగేజీ బ్యాగ్‌లు, ప్రతి భక్తుడిని,స్థానికుడిని భద్రత సిబ్బంది నిశితంగా తనిఖీ చేసి ఆ తరువాత అనుమతిస్తారు. మద్యం సేవించి ఉన్నా వెనక్కుపంపుతారు. నిషేధిత పదార్థాలు కలిగివున్నా పట్టుకుని పోలీసులకు అప్పగిస్తారు. ఇంత పటిష్ట తనిఖీల్లోనూ కొందరు ట్యాక్సీడ్రైవర్లు, ద్విచక్రవాహనదారులు మద్యం సేవించి తిరుమలకొండకు వచ్చేస్తుండటం కొసమెరుపు. ఇటీవల తిరుమల ట్రాఫిక్ పోలీసులు తరచూ జిఎన్‌సి టోల్‌గేట్‌లో చేపట్టిన ఆకస్మిక బ్రీత్ అనలైజర్ తనిఖీల్లో మందుబాబులు పట్టుబడటం ఆశ్చర్యకరం.

**పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగం వాటిల్లేలా!:**

తిరుమల పుణ్యక్షేత్రాన్ని పవిత్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రదేవాదాయశాఖ 1987లోనే చట్టంచేసింది. తిరుమలలో మద్యం, మాంసం,ధూమపానం సేవించడం నిషేధం. అంతేగాక వీటిని తీసుకురావడం కూడా నిషేధించింది. చివరకు ఇళ్లలో పెంచుకునే పెంపుడు కుక్కలను కూడా నియంత్రించారు. ఈ నిబంధనను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అమలుచేస్తున్నారు. అయితే కొందరు తరచూ తిరుమలపైకి మద్యం,మాంసం, కోడిగ్రుడ్లు,సిగరెట్టు తరలించి పట్టుబడుతున్నారు. గత ఏడాదిలో ఇలాంటి కేసులు తగ్గుముఖం పట్టాయి. మళ్ళీ నూతన ఏడాదిలో ఏకంగా మద్యం సేవించి వాహనాలు నడుపుకుంటూ తిరుమలకు వచ్చేస్తున్నారు. ట్యాక్సీడ్రైవర్లు, కొందరుస్థానికులు, చివరకు టిటిడి ఉద్యోగులు కూడా వుండటం ఆందోళన కలిగించే అంశం. రెండు వారాల్లోనే తిరుమల పోలీసులు 22 డ్రంక్ అంక్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ఇందుకు తార్కాణం. తిరుమల పవిత్రతను కాపాడటంలో యాత్రికులతో బాటు స్థానికులు కూడా సహకరించాలని అటు టిటిడి ఇటు పోలీసు వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## సంస్కరణలు సఫలం, లింగోద్భవ దర్శనం సక్సెస్



లింగోద్భవ దర్శనానికి హాజరైన ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ప్రతి ఏడాది విమర్శలు వివాదాలు, ఆరోపణలకు గురై రసాభాసగా మారే మహాశివరాత్రిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన లింగోద్భవ దర్శనం ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి,చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వి కె సాగర్‌బాబు,డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్ పర్యవేక్షణలో ప్రణాళికా బద్దంగా వ్యవహారించి విజయవంతం చేశారు. ప్రతి ఏడాది లింగోద్భవ దర్శనం అంటే అమ్మో అనుకునే విఐపిలు, సామాన్య భక్తులు ఈ సారి ఎంతో చక్కగా దర్శనం చేసుకోగల్గినారు. గతంలో లింగోద్భవ అభిషేకమంటే కేవలం స్వామి గర్భగుడి వద్ద మాత్రమే వివిపిలను అనుమతించే వారు. దాంతో అమ్మవారికి అభిషేకం జరిపినా అక్కడకు ఎవరూ వెళ్లే వారు కాదు. దాంతో గందరగోళంగా మారేది. అయితే ఈ ఏడాది పలుమార్లు అర్చకులతోచర్చించిన మీదట అమ్మవారి ఆలయంలో ప్రారంభించే అభిషేకాన్ని రెండు గంటల ముందు నిర్వహించుటకు అంగీకరించి ఆదివారం వేకువ జాము 2.45 గంటలకే ప్రారంభించారు. సమయపాలన విజయానికి తొలిమెట్టుగా మారింది. విఐపిలు, వివిఐపిలను మొదట అనుమతించటంతో దాంతో స్వామి గర్భగుడివద్ద కొంత రద్దీ తగ్గింది. అయితే ప్రకటించిన సమయం ప్రకారం స్వామి గర్భగుడిలో కూడా మూడున్నర గంటలకు అభిషేకం ప్రారంభించారు.దాంతో ప్రతి భక్తునికి దర్శనం భాగ్యం కల్గింది.

ఈ ఏడాది శివరాత్రి పర్వదినాన చోటు చేసుకున్న సంఘటనలతో లింగోద్భవ అభిషేకానికి అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి,ఎఎస్‌పి సుప్రజ,డిఐయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్‌లు ఎంతోసమయ స్ఫూర్తితోవ్యవహారించి సుఖాంతం చేశారు. తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్ల కుటుంబానికి చెందిన మాజీబోర్డు సభ్యుడు రామనాథం శెట్టియార్‌కు అవకాశం కల్పించారు. దాంతో ప్రతి ఒక్క భక్తుడు ఎంతో సంతృప్తిగా గత పాతికేళ్లుగా తాము ఇలా దర్శించుకోలేదంటూ సంతృప్తి వ్యక్తం చేశారు.



### భగవంతుని పాదాల చెంత జీవితం అంకితం

### భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు అవతారోత్సవం

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో పూలతోటను ఏర్పరచి, భగవంతుని పాదాల వద్ద తన జీవితాన్ని పుష్పంగా సమర్పించుకున్న భక్తాగ్రేసరుడు అనంతాళ్వార్‌అని జీయంగార్లు, పండితులు తెలిపారు. వైష్ణవ భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు 969వ అవతారోత్సవాలు ఆదివారం తిరుమలలోని అనంతాళ్వారుతోటలో జరిగాయి. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు.

102ఏళ్ళ సుదీర్ఘ జీవనప్రస్థా నంలో స్వామివారికి పుష్పకైంకర్యాన్ని ప్రారంభిం చింది అనంతాళ్వార్ అని కొనియాడారు. ఈ సంద ర్భంగా హైదరాబాద్‌కు చెందిన బసవరాజు విజయ లక్ష్మి రచించిన 'భక్తి ముక్తి'పుస్తకాన్ని, అనం తాళ్వార్‌పై మరో కన్నడ పుస్తకాన్ని ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్ వంశీకులు తాతాచార్యులు, టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి విజయలక్ష్మి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో జన జాగరణ



జనజాగరణ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన శిబిరాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన శివయ్య సన్నిధిలో నిద్ర చేస్తే మంచిదనే నమ్మకం నేటికి ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్‌బాబులు వారి సిబ్బంది కలసి ఎలాగైనా భక్తులకు సదుపాయాలు కల్పించుటకు వారి మనోభిష్టానికి అనుకూలంగా డార్మెంటరీలను ఏర్పాటు చేశారు.స్థుపద మండపం సమీపంలోనూ, అలాగే సన్నిధివీధి, శివయ్య గోపురంపక్కన కొత్తగా షెడ్లులను నిర్మించి నిద్రించుటకు అవకాశం కల్పించారు. కాలకృత్యాలు తీర్చుకోవటానికి మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాక ఈ ఏడాది మాస్టర్‌ప్లాన్‌లో ఖాళీ చేయించిన స్థలాల్లో చక్కగా పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు.దాంతో భక్తులు రాత్రి జాగరణకు నిద్రించటానికి ఎంతో అనుకూలంగా మారింది.

**ఇదేక్కడి భక్త జనం స్వామి:**

దక్షిణ కైలాసానికి భక్తజనులు కడలి తరంగాల్లా కదలివచ్చారు.శనివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భక్తుల సందడి అంతంత మాత్రంగా ఉండగా మధ్యాహ్నం నుంచి పల్లె జనం తరలి వచ్చారు.దాంతో ఆలయంలో దర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. రాత్రి పదకొండు గంటల వరకు కూడా భక్తులు దర్శనానికి నిరీక్షిస్తూ కనబడ్డారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం చేసుకున్నారు.

**జాగరణకు అవకాశం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూర్వం రద్దీ లేని రోజుల్లో శివరాత్రి పర్వదినాన బాలజ్ఞానాంబిక ఆలయం నుంచి దక్షిణ గోపురం వరకు నిద్రించే వారు. శివరాత్రి వేళ శివుని సన్నిధిలో జాగరణ చేసినా, అక్కడ నిద్రించినా మంచి జరుగుతుందనే నమ్మకం ఉంది. అయితే మారుతున్న కాలానుగుణంగా నేడు భక్తుల సంఖ్య పెరిగింది. ఉత్సవాల్లో కొత్తదనం ఆపాదించుకుంది. దాంతో భక్తుల జాగరణకు కొంత ఇబ్బందికరంగామారింది.అయితే కొత్తగా బాధ్యతలు తీసుకొని శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని శహభాష్ అంటూ నిర్వహిస్తున్న శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు, వారిసిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు భక్తుల మనోభావాల్నిగుర్తించి వారిని 'స్థుపదమండపంతో పాటు నూతనంగా నిర్మించిన త్రినేత్ర డార్మెంటరీలో నిద్రించుటకు అవకాశం కల్పించారు. దాంతో భక్తుల మనోరథం తీరిందని పలువురు వ్యాఖ్యానించారు.

ఉచిత దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తాము గతంలో ఎన్నడూ ఇంత ప్రశాంతంగా దర్శనం చేసుకోలేదంటూ పలువురు భక్తులు తమ సంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే రాత్రంతా శివనామ స్మరణతో జాగరణ చేసిన భక్తులు ఆలయంలో నిద్రించిన వారు వేకువ జామున లేచి లింగోద్భవ అభిషేక దర్శనం కూడా చేసుకున్నారు. ఇలాంటి వాతావరణానే తాము కోరుకున్నదని పలువురుసంతృప్తి వ్యక్తంచేశారు.



## టిటిడి ఆస్తుల రక్షణకు చర్యలు వేగవంతం!

### అన్యాక్రాంతమైన స్థలాలపై చట్టపరంగా ముందుకు

### టిటిడి నివేదికపై తిరుపతివాసుల్లో ఆందోళన

**తిరుపతి,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవవ... వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం చర్యలు వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారు చేయడంతో ఈ స్థలాలను కలిగివున్న యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా దేశంలోనేగాక తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ టిటిడి ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ, రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలా వరకు పలువురు ఇళ్లు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరిచారు. తిరుపతిలో ఇప్పుడు ఈ స్థలాలు రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో కొందరు కొనుగోలుచేసిన బాధితులు లబోదిబోమంటున్నారు. త్వరలోనే సబ్‌డివిజన్ల వారీగా సర్వేనంబర్లతో టిటిడి తుది జాబితా అందజేస్తే స్థలాలు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారనుందనే చర్చ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులు కున్నట్లు ఇప్పటికే గుర్తించారు.

## జగన్ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తోంది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక హక్కులను కాలరాచే స్థితిలో జగన్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో నెంబరు ఒకటిని రద్దు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణ డిమాండ్ చేసారు.ఎన్ని నిరసనలు చేసినా ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో కనీసం చలించడంలేదని ఆరోపించారు.ఆదివారం మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐక్య పోరాట వేదిన సదస్సులో రామకృష్ణ మాట్లాడుతూ జగన్ ఓ మూర్ఖుడన్నారు.ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం నిరంకుశ చర్యలను అమలు చేస్తోందన్నారు. ఉద్యమాలను తీవ్రంగా అణచివేసిందన్నారు. జీవో నెంబరు1 అమలు నిలుపు చేయలేదన్నారు.దీనిపై హైకోర్టు స్టే ఇచ్చినా ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. యుటీఎఫ్ ఉపాధ్యాయులు గన్నవరంలో ప్రైవేటు స్థలంలో ధర్నా చేస్తే, ప్రభుతవం అరెస్టులతో అడ్డుకుందన్నారు.సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఎవ్వరిని లెక్క చేయడం లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన ప్రశాంతంగా జరిగిందన్నారు. మూడో రోజుమాత్రం అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.అనపర్తిలో చేతగాని దద్దమ్మల్లా అధికార పార్టీ వ్యవహారించిందన్నారు.పోలీసులు ఖాకీ బట్టలు వేసుకున్న పక్కా జీతగాళ్లని ఆరోపించారు. ఐపీఎస్ అధికారుల తీరు అంతే ఉందన్నారు.తాము పట్టిన కుందేళ్ళకు మూడే కాళ్ళు అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.జీవో నెంబరు 1 రద్దును కోరుతూ త్వరలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## రాయలసీమ నికరజలాల దోపిడీని అడ్డుకుంటాం

### రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,ఫిబ్రవరి19ప్రభాతవార్తప్రతినిధి:** తుంగభద్రపై ఆధారపడి కొనసాగుతున్న హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి,ఆర్డిఎస్,కెసి కాలువల నికర జలాల పరిరక్షణకు రాజోలి బండనుండి రిక్రియేషన్ క్లబ్‌గ్రౌండ్ ఆదోని వరకు మహాపాదయాత్ర ,ప్రజాప్రదర్శన చేపడుతున్నట్లు రాయలసీమ పరిరక్షణ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల25వతేదీ నుండి 28వరకు జరిగే సభ, ప్రదర్శన పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కలసి వచ్చే ప్రజాసంఘాల,ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖం రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహాపాదయాత్ర సాగుతుందన్నారు. కర్నాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తూ 5,300కోట్ల రూపాయలు నిధులు బడ్జెట్‌లో మంజూరుచేసినా రాయలసీమలోని ప్రజాప్రతినిధులు రోమ్‌చక్రవర్తులులాగా మారార న్నారు. రాయలసీమజిల్లాలోని రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే తుంగభద్ర మన జీవనాధారం అని చాటారు. కర్నాటకలో ఎన్నిక లను దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ స్వార్థప్రయోజనాలకు అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు అనుతివ్వడం అన్యాయమన్నారు. రాయలసీమనికరజలాల పాదయాత్ర, ప్రజాప్రదర్శనను విజయవంతంచేయాలని నవీన్ విజ్ఞప్తి చేశారు.

## 2024లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు

### రాష్ట్రంలో సంస్థాగతంగా పార్టీబలోపేతం చేస్తా :తిరుమలలో పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఏరాజకీయ నాయకుడు చేపట్టని విధంగా ,ఒక సంకల్పంతో కాంగ్రెస్ ఎంపి, యువనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేశారని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు తెలిపారు. దేశంలో ప్రజలందరినీ కలుసుకుంటూ చేపట్టిన యాత్రతో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. 2024ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఉంటుందని, ప్రభుత్వం కూడా ఏర్పాటుచేసి,ప్రధానిగా రాహుల్‌గాంధీ పదవిని చేపడతారని జోస్యం చెప్పారు. ఇందుకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు అందించాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. పిసిసి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీకాకుళం నుంచి చేపట్టిన పార్టీ నాయకులతో సంస్థాగత ఎన్నికల సమావేశం విజయవంతంగా జరుగుతోందన్నారు.

సోమవారం తిరుపతిలో పార్టీ నాయకులతో, 21న నెల్లూరుజిల్లాలో పార్టీ నాయకులతో సంస్థాగత ఎన్నికలు, పార్టీ బలోపేతం అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరినీ కలుపుకుని పనిచేయడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఆదివారం ఉదయం పిసిసి అధ్యక్షుడు హోదాలో రుద్రరాజు దంపతులు తొలిసారిగా తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. రుద్రరాజువెంట పిసిసి ప్రధాన కార్యదర్శి దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి ఉన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా లింగోద్భవ అభిషేకం

**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వేకువజామున మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం నిర్వహంచి భక్తులకుసర్వదర్శనం కల్పించారు. ఇక రోజువారీ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం కపిలేశ్వరస్వామి ఉత్సవమూర్తి కామాక్షిమేత సోమస్కంధమూర్తి పురుషామృగ వాహనంపై భక్తులను అనుగ్రహించారు.

వార్త


నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# తప్పుడు ప్రచారాలకూ ఓ వేదిక...

ఆధునికత సంతరించుకుంటున్న నేటి సమాజంలో రోజురోజుకూ ఇంటర్నెట్ ప్రాధాన్యం పెరిగిపోతున్న సంగతి మనందరికీ తెలిసిందే. అదేరీతిలో సోషల్ మీడియా కూడా అత్యంత ప్రభావవంతమైన శక్తిగా అవతరిస్తోంది. ఈ రంగాన్ని అడ్డుపెట్టుకుని కొన్ని చోట్ల ప్రభుత్వాలను సైతం కూలదోసే విధంగా విషప్రచారానికి కూడా బీజాలు పడుతున్నాయి. అలాగే విద్వేషపూరిత ప్రసంగాలకు సైతం వేదికలవుతున్నాయి. సరైన రీతిలో, సవ్యమార్గంలో వినియోగిస్తే సోషల్‌మీడియా సమాజానికి ఎంతో మేలు చేస్తుందనడంలో సందేహంలేదు. అధికార దాహం, పదవీ కాంక్షలతో రగిలిపోతున్న రాజకీయ పార్టీలకు నేడు సోషల్ మీడియా ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాన అస్త్రంగానే లభించింది. అదే క్రమంలో సామాన్య పౌరులకు సైతం ఈ రంగంతో నిలదీసి ప్రశ్నించే ధైర్యం లభిస్తోంది. అయితే బోగస్ వార్తల ప్రచారం కూడా భారీ ఎత్తున కొనసాగుతున్నదనడానికి ఇటీవలి కాలంలో నిర్వహించిన సర్వేలే కీలకం. ఇజ్రాయిల్‌కు చెందిన పెగాసస్ సాఫ్ట్‌వేర్ సాయంతో రాజకీయ నాయకులు, వాణిజ్య, పాత్రికేయరంగానికి చెందిన పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్న వివాదం ముగియకముందే మరో వివాదం ఇపుడు ప్రపంచదేశాలను కుదిపేస్తోంది. అదే ఇజ్రాయిల్ నుంచి టీమ్‌జార్జ్ అనే సంస్థ 30కిపైగా దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు వెలువడిన కథనాలు ఇపుడు సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. ఎన్నికలను ప్రభావితం చేసేలా ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించింది. భారత్‌లోను ఈ సంస్థ తప్పుడు ప్రచారానికి దిగిందని అంతర్జాతీయ మీడియా కథనాలతో ఈ కొత్త సంస్థ గురించి బయటి ప్రపంచానికి తెలిసింది. అడ్వాన్స్ ఇంపాక్ట్‌మీడియా సొల్యూషన్స్ పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ప్యాకేజిని రూపొందించి 30కిపైగా దేశాల్లోని క్లయింట్లకు అందించినట్లు సమాచారం. వాటిలో 27దేశాల్లో ఈ టీమ్‌జార్జ్ విజయవంతం అయినట్లు సాక్షాత్తూ ఆ సంస్థ ప్రకటించడాన్ని చూస్తే ఇపుడు సోషల్‌మీడియాపరంగా ఎంతమేర ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నదో అవగతం అవుతోంది. కేవలం బోగస్‌వార్తల ప్రచారంతోనే దేశాల ఎన్నికలను సైతం ప్రభావితం చేసిందంటే ఈ సంస్థ పనితీరును చూసి ముక్కున వేలేసుకోవాల్సిందే. ఇజ్రాయిల్ మాజీ సైనికుడి నేతృత్వంలో ఈ టీమ్‌జార్జ్ నడుస్తోంది. హ్యాకింగ్, దౌర్జన్యం, ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారాలే వీరి ప్రధాన అజెండా. వీటిని వెలికితీసేందుకు క్లయింట్ల పేరిట అంతర్జాతీయ కన్సార్టియం కృషిచేయడంతో ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని సోషల్‌మీడియా ఖాతాలను హ్యాక్‌చేసి మరీచూపించి సోషల్‌మీడియా ప్రచారాలు ఎలా నిర్వహించవచ్చో కూడా ప్రయోగాత్మకంగా చూపిస్తున్న ఈ సంస్థపై ఇపుడు ప్రపంచదేశాల్లో సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇదంతా చట్టవ్యతిరేకం కాదా అని ప్రశ్నిస్తే చట్టప్రకారమే తాము నడుచుకుంటున్నట్లు కూడా టీమ్‌జార్జి యాజమాన్యం స్పందించింది. ఏదేని ఒక ప్రభుత్వాన్ని కూలదోసి ఎన్నికల్లో తమ క్లయింటు పార్టీకి మేలు చేయాలంటే చాలు ఈ సంస్థను సంప్రదిస్తే సరిపోతుంది. ఇక అన్నీ చూసుకుంటుంది. డాలర్లు విసిరేస్తే అన్నీ సమకూరుతాయన్న నమ్మకానికి అనుగుణంగానే ఈ సంస్థ పనిచేస్తుంది. క్లయింటుకు అనుగుణంగా వారి విజయాలను కాంక్షించేటట్లుగా ఈ సోషల్‌వీ ఎడియాలో బోగస్ వార్తలు ప్రసారం చేస్తుంది. ఇందుకు ప్రముఖ సోషల్‌మీడియా ఖాతాలన్నింటినీ వాడేస్తుంది. అవసరమైతే ఫేక్ ఖాతాలను కూడా తెరిచి వాటిపై ఉధృతమైన ప్రచారం నిర్వహిస్తుంది. అందుకు అనుగుణంగానే మూడొంతుల దేశాల్లో తాము విజయం సాధించినట్లు కూడా సంస్థ చెప్పుకుంటోంది. కేంబ్రిడ్జి అనలిటికా తరహాలోనే ప్రస్తుతం ఇజ్రాయిల్ టీమ్‌జార్జ్ పనిచేస్తున్నట్లు కూడా పాత్రికేయ బృందం పరిశోధనలో వెల్లడి అయింది. బ్రిటన్, అమెరికా, కెనడా, జర్మనీ, స్విట్జర్లాండ్, మెక్సికో, సెనెగల్, యుఎఇతో పాటు భారత్‌లో కూడా ఇదే తరహా ప్రచారానికి పాల్పడినట్లు అంతర్జాతీయ పాత్రికేయుల సమాఖ్య నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో బయటపడింది. భారత్‌లో హత్యకు గురయిన గౌరీ లంకేష్ స్ఫూర్తితోనే ఈ స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి మొత్తం వాస్తవాలను వెలికితీసే లక్ష్యంతో పనిచేసినట్లు ఐజెసి ప్రకటించింది. ఇదేవిధానం కొనసాగితే ఇక ప్రజలను తప్పుదోవ పట్టించినట్లే. ఇదే తీరు కొనసాగితే సమాజం ఇక ఎటువైపు పోతున్నదన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. ఎవ్వరైనాసరే తమకు నచ్చని వారుంటే చాలు విద్వేషపూరిత ప్రచారం పెరుగుతుందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం. స్టింగ్ ఆపరేషన్లతో వెలుగులోకి రాని పలు నిజాలను బహిరంగపరిచిన సంగతి తెలిసిందే. తెహల్కా నుంచి ఇటీవలి కాలంలో బిసిసిఐ చీఫ్‌సెలక్టర్ వరకూ స్టింగ్ ఆపరేషన్లతోనే సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. అదేవిధంగా అంతర్జాతీయ పాత్రికేయుల ఫోరమ్ నిర్వహించిన ఆపరేషన్లు, కొనసాగించిన పరిశోధనలు కూడా కొన్ని ప్రభుత్వాలనే కూల్చేసాయి. పనామాపత్రాల కుంభకోణంలో దాయాది దేశంలో ప్రభుత్వమే కూలిపోయింది. అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఈ పత్రాలే కొంపముంచాయి. ప్రభుత్వంలోని అత్యున్నత పదవిలో కొనసాగుతూ బ్రిటన్‌లో అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలు ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేసాయి. చివరకు విచారణలో ఎన్నికల్లో పోటీకి అనర్హతను కూడా ఎదుర్కొన్న ఆయన అనారోగ్యంతో బ్రిటన్‌కు వలసపోయే దుస్థితి దాపురించింది. ఇపుడు కొత్తగా వస్తున్న ఇజ్రాయిల్ పెగాసస్, ఇపుడు టీమ్‌జార్జ్ వ్యవస్థలు ఇపుడు మరో పెద్ద ప్రమాదాన్నే తెచ్చిపెడుతున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

మంచి మాటయే గొప్ప అలంకారం, ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

తోటి మానవులను అసహ్యించుకోవడం కన్నా, వారి యెడల నిరాదరణ చూపడమే ఘోరపాపం. అమానుషత్వానికి అర్థం అదే.



జార్జి బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



## రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళం జిల్లాలో గ్రామీణప్రాంతాల్లో రోడ్లు,ఆయా గ్రామాలకు వెళ్లే కొన్ని ప్రధానమైన రోడ్లు కూడా సక్రమంగా ఉండడం లేదు. దారిడొంకలు లేని గ్రామాలెన్నో నేటికీ ఉన్నాయి. వాహనాల్లో కూడా వెళ్లడానికి వీలుకాక అనునిత్యం ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఈ దుస్థితిలో ఎలాంటి మార్పు ఉండకపోవడం పట్ల గ్రామీణ ప్రజల్లో అసంతృప్తి, ఆవేదన వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో కొన్ని మారుమూల గ్రామాలకైతే ఇప్పటికీరోడ్లన్న మాటేలేదు. కాలిబాటలు, అడవిదారుల గుండా, కొండగుట్టల మీదుగా ఎంతో అవస్థలు పడి వెళ్లాల్సి వస్తోంది. అక్కడ నుంచిఏదైనా అవసరంవచ్చి దూరంగాఉన్న పట్టణాల్లో ఏఆస్పత్రికో, కళాశాలలో వెళ్లాలంటే ఆ గ్రామాల మీదుగా పట్టణాలకు కూడా రోడ్లుసరిగాలేక, ప్రయాణం నరకయాతనగా ఉంటోంది. ఒక్కోచోట ప్రధాన రహదారులు కూడా గుంతలు పడిఉండడం, వాటిని బాగుచేసే నాథులు లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లేరోడ్లు కూడా అధ్వాన్నంగా ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీ గురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలోఅదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలే గెలిపించేటట్లయితే గతంలో పనిచేసిన సిఎంలు, ఎమ్మెల్యేలు ఓడిపోయి ఉండేవారు కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## కేసులు పరిష్కారం అయ్యేనా?

ప్రజాప్రతినిధుల అవినీతి బాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడం లేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలా అవినీతికి పాల్పడి, అభియోగాలను ఎదుర్కొంటున్న వారు, బాహాటంగా సవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక అని చెప్పాలి. ఈ దురదృష్టకర పరిణామానికి మేధావులు పరిష్కారం చూపాలి.

-పి.నాగేష్, యాదాద్రిజిల్లా

## స్వార్థ రాజకీయాలు విడనాడాలి

మన భారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్య పోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించేవారేమోకాని వారు అలా చేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని పందికొక్కుల్లా రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కి స్వార్థ పూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట

## ప్రచార ఆర్భాటం

ఓట్ల కోసం, అధికారం కోసం ఏవేవో పథకాలు తేవడం వాటికి ఆకర్షణీయమైన పేర్లు పెట్టడం, ఆపైన రేడియో, దినపత్రికలు, సోషల్ మీడియాల్లో అదే పనిగా ప్రచారం చేసుకోవడం చేస్తున్నారు. దీనికోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారు. దేశాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారు. గతంలో పనిచేసిన ప్రధానమంత్రులు ప్రచారం కోసం ఇంతలా తాపత్రాయపడలేదు. డబ్బుల్ని ఖర్చు పెట్టలేదు. పని మాత్రం బాగా చేశారు.

-మిథునం, హైదరాబాద్

## అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలో అంకుర వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలో స్టార్టప్‌ఇండియా అనేపథకానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఈ అంకురాలు అనుకున్న స్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టం చేస్తోంది. ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ, వ్యాపారవేత్తలు కృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలుఅందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధిచేయకపోవడం ఇత్యాదికారణాలు అంకుర పరిశ్రమల విజయవంతంఅవకపోవడానికి ముఖ్య కారణాలు. అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు. అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

# ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు!

*నగరంలో మతపరమైన, జాతీయ, అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లూ, క్రీడాపోటీలు, ఆధ్యాత్మికపరమైన ఊరేగింపులు, సమావేశాలు జరుగుతున్నప్పుడు కానీ, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముందస్తు ప్రణాళికలతో ముందు కుసాగాలి. నగరంలో రద్దీకి పార్కింగ్ కూడా ప్రధానసమస్యగా మారుతున్న నేపథ్యంలో నగరంలో అన్ని రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ పార్కింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. ముందస్తు ప్రణాళికలోపం ఫలి తంగా నిన్నటికినిన్న సాగరతీరాన జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ స్థాయి ఫార్ములా ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ దిగ్బంధంలో ప్రజలు విలవిల్లాడిన వైనం ఓ గుణపాఠంగా తీసుకోవాల్సిందే.*



నీలం సంపత్

ఒక కోటికిపైగా జనాభాతో పదివేల కిలోమీటర్లరహదారుల విస్తీర్ణతతో తెలంగాణ రాష్ట్ర రాజధానిగా కొనసాగుతున్న హైదరాబాద్ మహానగరం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక నగరాల జాబితాలో అగ్రభాగాన నిలవడం గర్వకారణం. సాఫ్ట్‌వేర్ బూమ్‌తో ప్రపంచస్థాయి ఐటి దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ లాంటి ఐటి, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ కంపెనీలతోపాటు, ప్రపంచ ఔషధ నగరిగా వెలుగొందుతున్న ఈనగరంలో 800 పైచిలుకు ఔషధ తయారీ కంపెనీలు, లెక్కకు మించి ప్రపంచస్థాయి విద్య, వైద్య సంస్థలే కాక సినిమా, రియల్ ఎస్టేట్, టూరిజమ్, భవన నిర్మాణ రంగాలతో పాటు ఇతర అనేక వ్యాపార వాణిజ్య రంగాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రమే కాదు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి ప్రజలు జీవనోపాధి అన్వేషణ కోసం వలస కార్మికులుగానో, మరో రకమైన ఉద్యోగులుగానో పట్టణీకరణ మోజులో పల్లె జీవనానికి స్వస్తి చెప్పి హైదరాబాద్‌కి తరలివస్తుండడంతో నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతోంది. కోటికి మించిన ఈ జనాభా తమ దైనందిన, వృత్తిపరమైన, ఉద్యోగపరమైన బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో అనివార్యంగా తమ నివాసస్థలాల నుండి పని చేస్తున్న ప్రదేశాలకు రకరకాల రహదారులపై వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తూ ప్రయాణం చేయాల్సిందే. అయితే నగరంలో ఓ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కేవలం ఓ పది ఇరవై నిమిషాలలో చేరుకోవాల్సిన గమ్యాన్ని సైతం గంటలు గడిచినా చేరుకోలేక ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కి విలవిల్లాడుతుండడం బాధాకరం. మరోవైపు ట్రాఫిక్ ఇండెక్స్ ప్రకారం దేశంలోనేఅత్యంత నెమ్మదిగా కదిలే ట్రాఫిక్ నత్తను మరిపిస్తూ కర్బన ఉద్గారాల విడుదలతో హైదరాబాద్ ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకుని పర్యావరణ విధ్వంసానికి ఊపిరులూదుతూ మానవ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. కోటికిపై జనాభా కలిగిన ఏ మహానగరంలోనైనా 70శాతం జనాభా ప్రయాణ అవసరాలను పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ తీర్చగలిగినప్పుడే ట్రాఫిక్ సమస్యలుండవనే రుజువైనసత్యాన్ని పరిశీలించినప్పుడు రాజధాని నగరంలో టి.యస్.ఆర్.టి.సి కేవలం తన పదివేల మెట్రో సర్వీసులతో 863 రూట్లలో 3509 బస్‌స్టాపుల ద్వారా 30 శాతం జనాభా ప్రయాణ అవసరాలను మాత్రమే ప్రజారవాణా వ్యవస్థ తీరుస్తుంది. మిగతా 70శాతం జనాభాఅనివార్యంగా తమ సొంత రవాణాఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో తిరుగాడే 1కోటి 50 లక్షల వాహనాల్లో సగం కన్నా ఎక్కువ. 77 లక్షలపై చిలుకు మోటారు వాహనాలు హైదరాబాద్ మహానగరంలో తిరుగుతుండడం గమనార్హం. అందులో 57 లక్షల టూవీలర్లు, 18లక్షల కార్లు, 5 లక్షల ఆటోరిక్షాలు, 60వేల ఆప్‌బేస్ట్ క్యాబ్‌లు, 30వేల ట్యాక్సీలు, 20వేల టూర్స్ అండ్ ట్రావెల్స్ వాహనాలు, 14వేల ప్రభుత్వ శాఖలదగ్గర నడుస్తున్న అద్దెవాహనాలకు అదనంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి రాజధాని నగరానికి వచ్చి వెళ్లే వేలాది వాహనాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వచ్చి వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ రద్దీ ఏస్థాయిలో ఉంటుందో సులభంగానే ఊహించవచ్చు. మొత్తం వాహనాల సంఖ్యలో 90శాతం వ్యక్తిగత వాహనాలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో రోడ్లపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. 20 శాతం రోడ్ల లోపాల మూలంగా 80 శాతం రోడ్లపై సైతం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడం గమనార్హం. ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి ఫ్లైఓవర్లు, ఔటర్‌రింగ్ రోడ్లు, ఇన్నర్ రింగ్‌రోడ్లు, అడిషనల్ లింక్ రోడ్లనిర్మాణం పెరుగుతున్న డిమాండ్‌కు సరిపడాలేకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. మరోవైపు సదరు రోడ్లపై ఎలా మెలగాలో రోడ్డు యూజర్లందరికి సరైన అవగాహన కలిగించకపోవడం దురదృష్టకరం. సదరురోడ్లపై రెగ్యులేటరీ సైన్స్, వార్నింగ్ సైన్స్, గైడ్‌సైన్స్ లేకపోవడంతోపాటు కొన్ని సందర్భాలలో ఉన్న ప్రదేశాలల్లో సైతం యూజర్లలో కొంత మంది ట్రాఫిక్



నియమాలను ఉల్లంఘిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని చెప్పకతప్పదు. ప్రతియేటా వరదల మూలంగా రోడ్లు పాడైపోవడం ఒకవైతైతే, నిర్మాణంలో నాణ్యతాలోపం మరో కారణం. పాడైన రోడ్లను వెంటవెంటనే రిపేర్ చేయించాల్సిందే. గత సంవత్సరం పాడైన రోడ్లను రిపేర్ చేసిన కాంట్రాక్టర్లు తమకు చెల్లించాల్సిన 1000 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రోడ్లెక్కి ధర్నాచేయడం గమనార్హం. నిజానికి రోడ్లు రిపేరు చేస్తున్న సందర్భంలో వాహనదారులకు రోడ్డు క్లోజ్, మళ్లింపు లాంటి సూచనల బోర్డులు కనపడకపోవడం బాధాకరం. ఇలాంటి సూచనల బోర్డులు పెట్టనప్పుడు ట్రాఫిక్ రద్దీతోపాటు రహదారి ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతుండడం గమనార్హం. ఉదయం ఎనిమిది గంటలకే అతి సామాన్యమైన ఉద్యోగాలు చేసే రోజు కూలీలతోపాటు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేసే ఉన్నతోద్యోగులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్ఖానాలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనికి వెళ్లే ఉద్యోగాలతోపాటు విద్యార్థుల ప్రయాణం కోసం ఉపయోగించి ప్రజారవాణా వ్యవస్థ వాహనాలతోపాటు ప్రైవేట్ వాహనాలు రోడ్లపై పోటీ పడి పరుగులెత్తే క్రమంలో విపిల సంస్కృతిని పెంచి పోషించడంతోపాటు ఇతరత్రా పనుల కోసం ట్రాఫిక్ మళ్లింపు షరా మామూలుగానే ప్రయాణికులపాలిట నరకంగా మారుతుందని చెప్పకతప్పదు. మళ్లీ తిరిగి ఐదుగంటల తర్వాత పని ప్రదేశాలనుండి వారి వారి ఇళ్లకు తిరిగి వెళ్లే వాహనాల ప్రయాణం ఏ అర్ధరాత్రి వరకు వారిని ఇంటికి చేరుస్తుందో చెప్పడం చాలా కష్టం. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలకు పాల్పడుతున్నవారి నుండి రోజూ 15వేల చలాన్లు విధించడం ద్వారా కోట్ల రూపాయల ఆర్థిక వనరులను ప్రభుత్వ ఖజానాకు సమకూర్చగలుగుతున్నారే గాని రోడ్లపై వాహనదారుల ప్రవర్తనలో మార్పులు తీసుకురాలేకపోతున్నారు. ఎందుకంటే నియమాల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిలో 85శాతంమంది ట్రాఫిక్ పోలీసుల వలలో చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రధాన జంక్షన్లలో నియమాలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణంతోపాటు రోడ్లపైననే తోపుడు బండ్లతో హాకర్ల వ్యాపార సందడి కూడా ట్రాఫిక్ సమస్యలకు ఊతమిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల, వాహనాల డిమాండ్‌కి సరిపడే సురక్షితమైన స్మార్ట్‌రోడ్ల నిర్మాణం జరగాలి. ట్రాఫిక్‌ని శాస్త్రీయంగా నియంత్రించడానికి ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. రోడ్లపై వాహనాల రద్దీ భారాన్ని తగ్గించడానికి 80 శాతం ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి పబ్లిక్‌ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను సంసిద్ధం చేయాలి. ఈ వ్యవస్థలో లాభాలను ఆశించకుండా ప్రభుత్వమే వనరుల కల్పనతో దాని అభివృద్ధికి కృషి చేయాలి. పీక్‌అవర్స్‌లో ఒత్తిడిని తగ్గించడానికి అదనపు బస్సులతోపాటు మెట్రోరైలు లాంటి ప్రత్యామ్నాయ ప్రయాణ సదుపాయాలను సమకూర్చాలి. హైదరాబాద్ నగరంలో అన్నిరకాల రోడ్డు యూజర్లకు ట్రాఫిక్ సెన్స్‌తక్కువే అనే అపప్రథ నేపథ్యంలో క్రమశిక్షణతో ట్రాఫిక్ నియమాలను అమలుపరచడం కోసం ప్రత్యేక నైపుణ్యాలు గల ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థని ఏర్పాటు చేసి వారికితక్కువ పనిగంటలను మాత్రమే కేటాయించాలి. కృత్రిమ మేధస్సు ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో ప్రపంచస్థాయి కమాండ్ కంట్రోల్ సదుపాయం ఆలంబనగా అన్ని రహదారులపై నడుస్తున్న వాహనాల కదలికలను సిసి కెమెరాల డేగకళ్లతో అనునిత్యం పరిశీలిస్తూ ట్రాఫిక్ అవరోధాలను సృష్టిస్తున్న వాహనాలనూ, వ్యక్తులను గుర్తిస్తూ వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను మరువరాదు. అవసరమైతే ట్రాఫిక్ నియమాలను ప్రజలకు తెలియ చేయడం ద్వారా వారికిసరైన అవగాహనకలిగించడం కోసం ఒకప్రత్యేకటెలివిజన్ ఛానెల్‌ను సైతం ఏర్పాటు చేయవచ్చు. ట్రాఫిక్ చలానాల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న వేలకోట్ల రూపాయలను ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై వెచ్చించాలి. ప్రధానమైన చౌరస్తాలు, జంక్షన్లలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్ క్రాసింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తూ, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలతోపాటు అండర్ గ్రౌండ్ ప్యాసేజిలను నిర్మించాలి. నగరంలో మతపరమైన, జాతీయ, అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లూ, క్రీడాపోటీలు, ఆధ్యాత్మికపరమైన ఊరేగింపులు, సమావేశాలు జరుగుతున్నప్పుడు కానీ, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముందస్తు ప్రణాళికలతో ముందు కుసాగాలి. నగరంలో రద్దీకి పార్కింగ్ కూడా ప్రధానసమస్యగా మారుతున్న నేపథ్యంలో నగరంలో అన్ని రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ పార్కింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. ముందస్తు ప్రణాళికలోపం ఫలితంగా నిన్నటికినిన్న సాగరతీరాన జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ స్థాయి ఫార్ములా ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ దిగ్బంధంలో ప్రజలు విలవిల్లాడిన వైనం ఓ గుణపాఠంగా తీసుకోవాల్సిందే. ●

# బిసిలను విస్మరిస్తున్న పాలకులు

వై.శివ

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఇక తెలంగాణలో అతి త్వరలోనే ముందస్తు ఎన్నికలు రాబోతున్నాయని రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల లక్ష్యం ఒక్కటే. 2023లో ఎన్నికల్లో అధికారంలోకి రావడం. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బిసిల ఓట్ల ద్వారా అధికారంలోకి రావాలని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ కార్యాచరణలో భాగంగానే రాజకీయపార్టీలు పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి పాలనలో బిసిలకు రాజ్యాధికారంలో చోటు లభించలేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు, సామాజిక తెలంగాణ అనే నినాదాలు తెరపైకి రావడంతో బిసిలు ముందుఉండి ఎన్నో త్యాగాలు, ఆత్మబలిదానాలు, పోరాటాలు చేసి ప్రత్యేకరాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారు. కానీ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిసిల జీవితంలో ఎలాంటి మార్పురాలేదు. నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని బిసిల పరిస్థితుల గురించి మాట్లాడుకోవాలి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో బిసిల పరిస్థితి కన్నా తెలంగాణ బిసిల పరిస్థితి కొంచెం భిన్నం. బ్రిటిష్ పాలనలో ఉన్న సీమాంధ్ర, నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి గల హక్కులు, స్వేచ్ఛ, వేర్వేరుగా ఉన్నాయి. నిజాం దోపిడీ పీడనలకు బలైంది బిసీలే. అంతెందుకు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నది బిసిలే. హత్యలు, అవమానాలు, అత్యాచారాలకు గురైంది బిసిలే. ఇప్పటివరకుదేశంలో ఇటు రాష్ట్రంలో బిసిలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూసిన రాజకీయ పార్టీలకు నేడు బిసిల ఓట్లు తప్పనిసరి అయ్యాయి. ఎన్నోఏళ్ల నుండి దేశంలో అతిపెద్ద సామాజిక వర్గంగా ఉంటూ దేశ సంపదను సృష్టించడంలోను, దేశం ఐక్యతను కాపాడటంలో గాని ముందు వరసలోఉండి దేశంలో ఉన్న రాజకీయ పార్టీలను 75 ఏళ్లుగా తమ భుజాలపై మోస్తున్న బిసిల గురించి, వీరి అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాధికారం గురించి గాని ఏ ఒక్కరాజకీయ పార్టీలు ఆలోచించలేదు. ఇలాంటి తరుణంలో బహుజన్ సమాజ్ వాది పార్టీ మాత్రం మరో అడుగు ముందుకు వేసి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెంచడం వల్ల వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని 52 శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బిసి కులాలను మోసం చేయడమే అవుతుందని, బిసిలకు కూడా 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1932 సంవత్సరం నుండి నేటివరకు బిసిల లెక్కలు ఎందుకు తీయలేదో సమాధానం చెప్పాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయలేని గొప్ప సాహసంతో మరో అడుగు ముందుకు వేసి రాబోయే ఎన్నికల్లో బిసిలకు 70శాతం అసెంబ్లీ సీట్లను ఇస్తామని బహిరంగ ప్రకటన చేయడం రాజకీయ వర్గాలలో, బిసి కులాల్లో గొప్ప చర్చలకు తెర లేపారు. ఇటీవలకాలంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో అత్యధిక జనాభా కలిగిన బిసిలకు ఏఒక్క రాజకీయ పార్టీ కూడా టిక్కెట్టు ఇవ్వకుండా, బిసిలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగానే చూశారు. కాని బహుజన్ సమాజ్ వాదిపార్టీమాత్రం బిసికులానికి పెద్దపీట వేసింది. కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తెచ్చేవిధంగా చేయాలని, బిసిలకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా బిసి గురుకుల పాఠశాలలో జరుగుతున్న నిర్లక్ష్యంపై విద్యార్థులకు కల్పించాల్సిన కనీస వసతులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. నేడు బిసిల ఆలోచనాధోరణిలో కూడా మార్పువచ్చింది. తమకు జరుగుతున్న అన్యాయాలను గుర్తిస్తున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ఏ రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారో అర్థం చేసుకోగలుగుతున్నారు. కాబట్టి తమ హక్కుల గురించి రాజ్యాధికారం గురించి అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే పార్టీలనే గెలిపించేందుకు మొగ్గుచూపుతున్నారు. ●

# రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యం లభించేనా?

సంపత్ గడ్డం

దేశానికి నిజమైన సంపద బంగారు గనులో అద్దాల మేడలో, అందాలనగరాలో కాదు. దేశానికి నిజమైన సంపద యువత. అటువంటి యువశక్తిని ఎంత గొప్పగా వాడుకుంటే అంత గొప్పగా అన్ని రంగాల్లో ఈ భారతదేశం అభివృద్ధి చెందుతుందని స్వామి వివేకానంద మాటలు మనకు తెలిసినవే. ఈ దేశ భవిష్యత్తు అంతా ప్రధానంగా యువత చేతుల్లో ఆధారపడి ఉందన్న సంగతి పాలకులకు తెలిసినప్పటికీ యువ నాయకత్వాన్ని మాత్రం పాలకులు ఒప్పుకోలేకపోతున్నారు. యువ నాయకత్వం బలపడితే తమకు అవకాశాలు ఉండవనో, మరే విధమైన ఆలోచనో కానీ భారతదేశవ్యాప్తంగా యువకులకు చట్టసభల్లో నాయకునిగా అవకాశాలను ఇవ్వడంలో ఏ పార్టీలు మనస్ఫూర్తిగా సిద్ధంగా లేవు. ఆయా పార్టీల్లో ఎంతోమంది విద్యార్థి నాయకులుగా సమాజం పట్ల అవగాహన ఉన్నప్పటికీ వారికి రాజకీయ అవకాశాలు ఇవ్వాలంటే ఆధిపత్య భావజాలం కలిగిన రాజకీయ నాయకులకు మనసు రావడం లేదు. ఫలితంగా యువత జెండాలు మోసే కూలీలుగా మారిన దుస్థితి నెలకొని ఉంది. ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికల విధానాన్ని పాలకులు పూర్తిగా మార్చిపారేశారు. యువకులు అన్ని రంగాల్లో ముందుండాలంటూ ప్రోత్సహిస్తున్నప్పటికీ రాజకీయ అవకాశాలు ఇవ్వడంలో అన్ని పార్టీలు ఒకేలా వ్యవహరిస్తున్నాయనడంలో సందేహంలేదు. ధనస్వామ్య దేశంగా మార్చి ఎన్నికల ప్రక్రియలో యువత అనర్హులుగా అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. విలువలు కలిగి ఉన్నతమైన చదువులు చదివి, సమాజం పట్ల అవగాహన కలిగిన యువతకు అవకాశాలు ఇవ్వకుండా అరవైఏళ్లు దాటిన వారికే ప్రాధాన్యతను ఇస్తున్నారు. భారతదేశంలో జరిగిన అనేక సామాజిక, అసమానతల రాజకీయ పోరాటాల్లో యువత భాగస్వామ్యం లేని ఏ ఉద్యమం లేదు. అది భారతదేశ విముక్తి అయినా తెలంగాణ రాష్ట్రం కోసమైనా అనేక మంది విద్యార్థుల, ఆత్మబలిదానాల ప్రాణాలకు తెగించిన వారి పోరాటం వల్లనే సమాజంలో గుణాత్మక విలువలు కాపాడేలా కృషి చేస్తున్నారు. బార్డర్‌లో బాహ్య శత్రువులు దేశంలోకి చొరబడకుండా రక్షణగా నిలుస్తున్నారు. 30ఏళ్లలోపు దేశరక్షణలో అమరులైన యువత కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. భారతదేశ రాజకీయాల్లో ముఖ్యంగా వారసత్వానికి పెద్దపీట వేయడంలో వేదికలా మారింది. దీంతో సమాజానికి మంచి చేయాలనే తపన సామాజిక స్పృహ కలిగిన యువతలో రాజకీయ నైపుణ్యం ఉన్నప్పటికి దానిని ఎప్పటికప్పుడు నాయకులు ఎదగకుండా తొక్కిపెడుతున్నారు. అయినా ఎంత అణచివేసినా అక్కడక్కడ యువచైతన్యం తమ సత్తాను చాటుతోంది. పరిశ్రమలలో, ఉద్యోగాల్లో, వివిధ



రంగాల్లో యువతను అడ్డుకునేవారు లేరు. ఎందుకంటే అవి వారి ప్రతిభ ఆధారంగా పొందినవి. కానీ ఓ విద్యావంతుడు యువకుడు నాయకునిగా ఎదిగితే మాత్రం పాలకవర్గం తట్టుకోలేకపోతుంది. అయినప్పటికీ ఆయారాష్ట్రాలలో యువకులు స్వతంత్ర అభ్యర్థులుగా నిలిచి గెలుస్తున్నారు. అనేకమంది యువత దేశం కోసం, ఆయా రాష్ట్రాల్లోనూ నిబద్ధతతో ఆధునికంగా ఆలోచించే నాయకత్వం చేయాలన్నా దానికి పాలకులు యువ నాయకత్వాన్ని అణచివేయడంలో విజయవంతమవుతున్నారు. ఫలితంగా రాజకీయ వారసులను తెరపైకి తెచ్చుకొని అందలాలు ఎక్కిస్తున్నారు. ఎక్కడో అమెరికా, లండన్‌లో చదివి, ఇక్కడి సమాజం, ఇక్కడి ప్రజల కష్ట, నష్టాలు, సామాజిక అంతరాలు ప్రత్యక్షంగా చూడలేని వారు రేపు సమాజంలో ఎటువంటి మార్పు తీసుకువస్తారు. కేవలం వారు అధికార హోదాను అనుభవించడం తప్పా. అసోం రాష్ట్రంలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆనాడు అసోం ఘనపరిషత్ తరపున దేశంలోనే అతిచిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ప్రఫుల్లానాథ్. విద్యార్థి ఉద్యమ సామాజిక అసమానతల పోరాటం నుంచి రాజకీయ పార్టీగా మార్చి రాష్ట్రానికి దేశంలో అందరూ ఆశ్చర్యపోయేలా రాజకీయ పోరాటం ద్వారా ముఖ్యమంత్రి బాధ్యతలు గతంలో చేపట్టారు. ఈ దేశంలో మొదటి లోక్‌సభ ఏర్పడిన సమయంలో దాదాపు 27శాతం యువకులు ఆనాడు పార్లమెంటులో సభ్యులుగా ఉంటే నేడు ఇంతటి ఆధునికకాలంలో కేవలం ఏడు శాతం మాత్రమే యువకులు లోక్‌సభ సభ్యులుగా ఉన్నారంటే దేశ రాజకీయాలలో యువత అణచివేత ఏ మేరఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా యువత కలిగిన దేశంగా టాప్ రెండోస్థానంలో ఉన్న భారత్‌లో యువనాయకత్వం మాత్రం జీరోగానే మారింది. అందుకు పాలకుల పరోక్ష కారణంతో పాటు ధనస్వామ్య రాజకీయాలని స్పష్టంగాచెప్పవచ్చు. అలాగే యువతలో రాజకీయ చైతన్యం లేకపోవడమూ మరో కారణంగా అర్థం చేసుకోవచ్చు. ఈ దేశ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఓ కార్యక్రమానికి హాజరై విద్యార్థి నాయకత్వంవల్లే దేశానికి మేలు చేకూరుతుందని చెప్పడంలో మనం సుదీర్ఘంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా అసమానతలు, అభివృద్ధికి దూరంగా బతుకుతున్న ఎందరికో దారిచూపడానికి సామాజిక పోరాటం ఒక్కటే కాదు. చట్టాల ద్వారా వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా భారత్ అన్నిరంగాల్లో రాణించాలంటే యువశక్తి నాయకత్వంలో ప్రధాన పాత్రను పోషించడంవల్లనే అది సాధ్యమవుతుంది. బార్డర్‌లో జవాన్లలా, ప్రజాస్వామ్య రక్షకులుగా, వారసత్వ రాజకీయాలను తిప్పి కొట్టడానికి యువత సంఘటితంగా చట్టసభల్లోకి వెళ్లేలా ధన, వారసత్వ రాజకీయాలపై తిరుగుబాటు చేసి నవ సమాజాన్ని, కుట్రలు లేని గుణాత్మకమైన రాజకీయాల కోసం పోరుబాట పట్టాల్సిన అవసరం ఉంది. ●



# పెళ్లిలో 'కరెన్సీ' వర్షం

## 500నోట్లను వెదజల్లిన కుటుంబం

**మెహసానా(గుజరాత్), ఫిబ్రవరి 19:** ఇంటిపైకి ఎక్కి లేదంటే ఫ్లై ఓవర్‌పైనుంచి నోట్లను విసిరేయడం ఇటీవలికాలంలో ఒకనయా ట్రెండ్‌గా మారింది. బిల్డప్‌ల కోసం ఇలాచేస్తున్నవారే ఎక్కువ మంది ఉన్నారు. డబ్బులు దానంచేయాలంటే చేతికి ఇవ్వవచ్చు. ఇలాంటిఎక్స్‌ట్రాలతో మేం బిలియనీర్లమని చెప్పుకునేందుకు ఇలాంటి తుగ్లక్ వేషాలు వేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. దేశంలో ప్రతి పదిరోజులకు ఒకసారి అయినా ఎక్కడో ఒక చోట ఇలాంట ఇసంఘటనలు జరుగుతున్నాయి. ఇపుడు గుజరాత్ వంతు వచ్చింది. మెహసానాలోని ఓ ఇంటిపైనుంచి 500 నోట్ల వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది మాజీ సర్పంచ్ మేనల్లుడిపెళ్లిలో ఈఘటన జరిగింది. కేక్రి తహసీల్దార్‌ఫరిధిలోని సెవాడా గ్రామంలో మాజీ సర్పంచ్ ఫ్యామిలీ ఇలాచేసింది. పెళ్లివేడుక సందర్భంగా కరెన్సీ నోట్లవర్షం కురిపించింది. రెండంతస్తులభవనంపైనుంచి రూ.500 కోట్లు విసిరారు. దీనితో అక్కడున్న వారంతా వీటిని తీసుకునేందుకు ఎగబడ్డారు. పెళ్లిసందర్భంగా ఆనందంలో ఇలా చేసామని చెపుతున్నారు. మొత్తం ఐదు లక్షలకు పైనే మేడపైనుంచి వెదజల్లినట్లు సమాచారం.నోట్లు పెద్ద ఎత్తున గాల్లోకి లేవడంతో అక్కడున్నవారంతా ఎగబడ్డారు. కిందపడిన, గాలిలో ఎగురుతున్న నోట్లను పట్టుకునేందుకు జనం పోటీపడటంతో తోపులాటకూడా జరిగింది. మాజీ సర్పంచ్ కరీంబాయి దాదుబాయ్ జాదవ్ మేనల్లుడు రజక్ వివాహం సందర్భంగా ఆ కుటుంబం ఇలా నోట్లను వెదజల్లింది. వారి కుటుంబంలో రజక్ ఒక్కడే మగ సంతానమని ఆతడిపెళ్లి సందర్భంగా ఆనందంతో వారిలా నోట్లను గాల్లోకి విసిరారని ప్రజలు చెపుతున్నారు. అయితే దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈ విడియోను చూసిన కొందరునెటిజన్లు షాక్ అవుతుండగా మరికొందరువ న్రాత్రం తిట్టుకుంటున్నారు. మరికొందరేమో గుజరాత్‌లో ఇది సర్వసాధారణమని చెపుతున్నారు. గతంలోను ఒక ఈవెంట్‌లో సింగర్‌పై రూ.50 లక్షల రూపాయలు కరెన్సీ నోట్లను వెదజల్లారు.

# విచారణ వాయిదా కోరిన సిసోడియా

## సానుకూలంగా స్పందించిన సిబిఐ

## మరో తేదీతో సమన్లు జారీ చేస్తామన్న దర్యాప్తు సంస్థ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:**మద్యం కుంభకోణం కేసులో ఆదివారం తమ ముందు హాజరుకావాలని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సిబిఐ నోటీస్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, తాను ఆదివారం హాజరు కాలేనని, తన విచారణను ఫిబ్రవరి చివరి వారం వరకు వాయిదా వేయాలని సిబిఐని సిసోడియా కోరారు. ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్‌ను ఖరారు చేసే పనిలో తలమునకలై ఉన్నందున తనకు సమయం ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. అందుకు సిబిఐ సానుకూలంగా స్పందించిది. తదుపరి తేదీని ఖరారు చేసి మరోసారి సమన్లు జారీ చేస్తామని సిబిఐ పేర్కొంది. బడ్జెట్‌ను సకాలంలో సమర్పించడం ఆర్థిక మంత్రిగా నా కర్తవ్యం. ఇది చాలా కీలకమైన ప్రక్రియ. దీనికోసం 24 గంటలు పని చేస్తున్నా. బడ్జెట్‌ను ఖరారు చేస్తున్న నేపథ్యంలో సమయం కావాలని సిబిఐకి లేఖ రాశా. ఫిబ్రవరి చివరి వారం తర్వాత విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని కోర్గా అని సిసోడియా మీడియాకు తెలిపారు. ఇప్పటివరకు కోర్టుకు సిబిఐ సమర్పించిన ఛార్జ్‌షీట్లలో సిసోడియా పేరు చేర్చనప్పటికీ..ఈ కుంభకోణంలో ఆయన పాత్రపై దర్యాప్తు జరుగుతోందని సిబిఐ వెల్లడించింది. విచారణకు హాజరు కావాలని సిబిఐ నుంచి మరోసారి తనకు పిలుపొచ్చిందని సిసోడియా శనివారం ట్వీట్ చేశారు. సిబిఐ, ఇడిలను తనపై ఉసిగొలుపు తున్నారంటూ కేంద్రాన్ని ఆయన విమర్శించారు. గతంలో తన ఇల్లు, బ్యాంక్ లాకర్ తనిఖీ చేసినా ఆ దర్యాప్తు సంస్థలకు ఏమీ దొరకలేదని ఆయన గుర్తు చేశారు. ఆదివారంఉదయం 11 గంటలకు హాజరు కావాలని సిబిఐ సూచించగా వాయిదా వేయాలని సిసోడియా కోరారు. సిసోడియా విజ్ఞప్తిపై సిబిఐ సానుకూలంగా స్పందించింది. త్వరలోనే మరోసారి సమన్లు జారీ చేస్తామని తెలిపింది.

# పదిమంది పిల్లలకు తల్లి

## కుటుంబనియంత్రణ పాటించిందని గెంటేసిన భర్త

## ఒడిశాలో కొనసాగుతున్న మూఢవిశ్వాసాలు



**భువనేశ్వర్,ఫిబ్రవరి 19:** పదిమంది పిల్లల్ని సాకుతున్న ఓ వివాహితను ఆశా కార్యకర్తలు ఒప్పించి అవగాహన కల్పించి కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేస్తే శివాలెత్తిన భర్త ఆమెను ఇంటినుంచి గెంటివేసాడు. మూడురోజులుగా ఆమె తన పిల్లలతో రోడ్డుపైనే గడుపుతోంది. ఒడిశాలోని కేంఝర్‌జిల్లా టెల్కోయి సమితి దిమిరియా గ్రామంలో జరిగిన ఈసంఘటనతో అధికారులు ముందుకు కదిలారు. ఆధునిక కాలంలోను వింతపోకడలను అనుసరించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దిమిరియా గ్రామానికి చెందిన రవి దెహురి, జానకి దంపతులకు పదకొండేళ్లకిందట వివాహం జరిగింది. పది మంది పిల్లలుంటే ఇటీవలే మరో బిడ్డను ప్రసవించింది. అయితే కాన్పు సమయంలో ఆబిడ్డ చనిపోయాడు. పదకొండేళ్లకు 11మంది పిల్లల్ని ప్రసవించింది. తరచూ గర్భం దాలుస్తుండటంతో ఆమె కూడా అనారోగ్యానికి గురయింది. దీనితో స్థానిక ఆశా కార్యకర్తలు చొరవతీసుకుని ఆమెకు పరిస్థితిని వివరించారు. కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేయించుకుంటే మంచిదని చెప్పారు. అందుకు అంగీకరించి ఆమె ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి వచ్చింది. తన ఇష్టానికి వ్యతిరేకంగా భార్య ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకుందని భర్త రవి ఆగ్రహం వ్యక్తంచేసి ఇంట్లోకి రానీయకుండా అడ్డుకుని పితృదేవతలకు పూజలు చేయడానికి అర్హురాలివి కాదని బయటికి గెంటేశాడు. లోనికి వస్తే చంపేస్తానంటూ ఇంటిముందు ఆయుధాలు పట్టుకుని తిరుగుతున్నాడు. దీనితో ఆమె రోడ్డుపాలయింది. ఆశా కార్యకర్తలే ఆహారం అందిస్తున్నారు. వైద్య అధికారులు రవికి నచ్చచెప్పినా ఫలితం లేకపోయింది. తల్లీపిల్లల్ని సంరక్షణ కేంద్రానికి తరలించి రవిపై పోలీసులకు పిర్యాదు చేస్తామని అధికారులు చెప్పారు. నాపిల్లలు పెద్దవాళ్లవుతున్నా ఏటా గర్భధారణ నాకు ఇబ్బందిగా ఉందని, మా ఊరిలోని చాలామంది మహిళలు కుటుంబ నియంత్రణ చికిత్సలుచేయించు కునేందుకువెళ్లారు. కానీ నాపరిస్థితి అర్థంచేసుకోకుండాభర్త ఇంటినుంచి గెంటేసాడని భార్య జానకి వాపోయింది. భర్త రవి మాత్రం మేం భూయాన్ కులానికి చెందినవారమని, సమాజంలో ఉన్న నమ్మకం ప్రకారం ఆడవాళ్లకు ఆపరేషన్‌చేస్తే నీల్లురావు. అలాంటి ఆపరేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపాడు.

# శివసేన పార్టీ పేరు, గుర్తు కోసం

# రూ.2000కోట్ల డీల్!

## ఉద్ధవ్ థాకరేవర్గం ఎంపి సంజయ్‌రౌత్



**ముంబయి, ఫిబ్రవరి 19:** ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ ఎంపి సంజయ్‌రౌత్ సంచలన ఆరోపణలు చేశారు. శివసేన పార్టీ పేరు, విల్లు..బాణం గుర్తు విషయంలో రూ.2000 కోట్లు చేతులు మారాయని రౌత్ ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చీలికవర్గంకు అధికారిక పార్టీ గుర్తు చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ అంశంపై రౌత్ ఆదివారం హిందీ, మరాఠీలో ట్విట్టర్ పోస్టులు పెట్టారు. తన ట్వీట్‌ను ప్రధానమంత్రి కార్యాలయానికి(పిఎంఒకు), కేంద్ర ఎన్నికల కమిషన్‌కు(ఇసిఐకి) ట్యాగ్ చేశారు. మీడియా సమావేశంలోనూ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. 'నేను నిశ్చయంగా చెప్పగలను. పార్టీ పేరు, ఎన్నికల గుర్తు పొందేందుకు ఇంతవరకు రూ.2000 కోట్లు చేతులు మారాయి. ఇది తొలి లెక్క. ఇది వందశాతం నిజం. అతి త్వరలో మరిన్ని విషయాలు వెలుగుచూస్తాయి. దేశ చరిత్రలోనే ఇలాంటిది ఎప్పుడూ జరగలేద్దు అని సంజయ్‌రౌత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రాథ మిక సమాచారం మాత్రమే అని మీడియా ముందు కూడా అన్నారు.

ఈ డీల్‌లో రూ.50 కోట్లు కార్పొరేటర్లకు, రూ.50 కోట్లు ఎమ్మెల్యేలకు, రూ.100 కోట్లు ఎంపీలకు చేతులు మారాయన్నారు. పార్టీ పేరు, గుర్తు కోసం రూ.2000 కోట్లు చేతులు మారాయంటే విషయం అర్థం చేసుకోవాలన్నారు. ఇదేమీ చిన్నమొత్తం కాదన్నారు. ఇసి నిర్ణయం ఒక డీల్ అన్నారు. తనకు అత్యంత సన్నిహితుడైన ఓ బిల్డర్ నుంచి ఈ సమాచారం వచ్చిందని సంజయ్ రౌత్ తెలిపారు. గతేడాది జూన్‌లో ఏక్‌నాథ్ షిండే వర్గం అప్పటి మహా వికాస్ అఘాడీ సంకీర్ణ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా శివసేనలోని 50మంది ఎమ్మెల్యేలలో 40మంది, 18 మంది ఎంపీల్లో 13మంది షిండేవైపు వెళ్లారు. దాంతో, ఉద్ధవ్ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయింది. షిండే ముఖ్యమంత్రిగా, బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఉపముఖ్యమంత్రిగా నూతన ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం శివసేనకు చెందిన రెండు వర్గాలు తమకే అధికారిక గుర్తింపు ఇవ్వాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ముందు దరఖాస్తు చేసుకున్నాయి.

# 68 లక్షలకు చేరుతున్న ప్రపంచదేశాల కరోనా మరణాలు



67.86 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసుల్లో మళ్లీ పెరుగుదల నమోదవుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.90 లక్షలమంది చనిపోయారు. మరో 40,880 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.12 కోట్లవరకూ ఉన్నాయి. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమంది వైరస్ బారినపడి 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6447 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లమంది వైరస్‌బారినపడి వారిలో 16.07 లక్షలమందిచనిపోయారు. మరో 8032 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.93కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.90 లక్షల మంది ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79కోట్లమంది వైరస్‌బాధితుల్లో ఇప్పటివరకూ 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,211 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61కోట్లకుపైగానమోదుకాగా మరో 4,51,533 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.61 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 25,943 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.19 లక్షలమంది వైరస్‌తో పోరాడుతూ ఆసుపత్రుల్లోనే ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది.

# శివాలయంలో ప్రవేశంపై రెండు కులాలమధ్య ఘర్షణ

## ఇరువైపులా రాళ్లు రువ్వుకోవడంతో పోలీసుల రంగప్రవేశం



**భోపాల్, ఫిబ్రవరి 19:** మహాశివరాత్రి సందర్భంగా ఎవరు పూజలు ముందు చేయాలన్న వివాదం చిలికి చిలికి ఘర్షణగా మారి రెండు కులాలమధ్య పతాకస్థాయి పోరుకు దారితీసింది. నైరుతి మధ్యప్రదేశ్‌లో రెండుకులాలమధ్య జరిగిన ఈఘర్షణలో 14 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. దళిత కులానికి చెందిన కొందరిని అగ్రకు లస్తులు దేవాలయంలో ప్రార్థనలకు అడ్డుకోవడంతో ఈ వివాదంప్రారంభం అయింది. ఖర్గోన్ జిల్లాలో శివాలయంలోనికి ప్రవేశించేందుకు అగ్రకులాలు తీవ్రంగా వ్యతి రేకించాయి. సనావాద్‌ప్రాంతం, చాప్రా ప్రాంతంలో మూడు కులాలకు చెందిన వారు ఈ దేవాలయాన్ని నిర్మించారని, దళితులు వాదనకు దిగడంతో వివాదం మరింతగా ముదిరి భౌతిక దాడులవరకూ వెళ్లింది. రెండువైపులా రాళ్లురువుకున్నారు. భోపాల్‌కు 250 కిలోమీటర్లదూరంలో జరిగిన ఈ విద్వేషఘర్షణలు తీవ్రస్థాయికి చేరకుండా పోలీసులు నిరోధించగలిగారు. రెండువైపులా ఫిర్యాదులు స్వీకరించామని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సీనియర్ అధికారి వినోద్‌దీక్షిత్ తెలిపారు. దళిత వర్గానికి చెందిన ప్రేమ్‌లాల్ తన ఫిర్యాదులో భయ్యాలాల్‌పటేల్ తమ బాలికలను దేవాలయంలోకి ప్రవేశించనీయలేదని ఆతడు గుజ్జర్‌కులానికి చెందినవాడని పేర్కొన్నాడు. మొత్తం 17 మంది అనుమానితులు, 25 మంది గుర్తుతెలీని వ్యక్తులున్నారని పోలీ సులు కేసులునమోదుచేసారు. వారిపై ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టంకూడా బనా యించారు. అలాగే ప్రత్యర్థి వర్గంనుంచి రవీంద్రరావు మరాఠానుంచి కూడా ఫిర్యాదు వచ్చింది. ప్రేమ్‌లాల్ మరో 33 మంది వారిపై ఆయుధాలతో దాడికి దిగారని ఫిర్యాదులో వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఇరువర్గాలను కూడా ముందు దేవాలయంలోప్రవేశించకూడదని ఆంక్షలు విధించారు. గడచిన కొన్నిరోజులుగా గ్రామంలో ఒక అరటిచెట్టును కొట్టిన సందర్భంగాను, దళితనేత బిఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషిచేయడంనుంచే వివాదాలు మొదలయ్యాయి. అరటిచెట్టును కూల్చివేసిన కేసులో గుజ్జర్ కులస్తులు ఆరుగురు దళితులపై ఫిర్యాదులుచేసారు.

# కొలిక్కి వస్తున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్ పారిశ్రామిక సంఘాల చీఫ్ సైమా కుల్లసీ అల్‌డ్రిడ్జ్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:** భారత్‌బ్రిటన్‌లమధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సత్వరమే కొలికి వస్తుందని బ్రిటన్‌నుంచి వచ్చిన పారిశ్రామిక సంఘాల సమాఖ్య చీఫ్ వెల్ల డించారు. రెండువైపులా ఇప్పటివరకూ ఏడుపర్యాయాలు సంప్రదింపులు చర్చలు జరిగాయని, ఎనిమిదో విడత చర్చలు వచ్చేనెలలోనే ఢిల్లీలో నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ(సిబిఐ)ముఖ్య వ్యూహకర్త సైమా కుల్లసీ ఆల్‌డ్రిడ్జ్ ఢిల్లీ సంప్రదింపుల అనంతరం లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ, ముంబయిలలో జరిగిన ప్రతినిధి బృందాల సంప్రదింపులు అత్యంత ఆశాజనకంగా జరిగినట్లు ఆయన తెలిపారు. భారత్‌బ్రిటన్‌లమధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం జరిగితే అపారమైన వాణిజ్య అవకాశాలున్నాయన్నారు. బ్రిటన్‌లో సుమారు 1.90 లక్షల వ్యాపార సంస్థలు వివిధ రంగాల్లో ఉన్నవాటికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత పర్యటన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మరింత చురుకుగా ముందుకువెళ్లే కార్యాచరణకు దోహదంచేసిందని అన్నారు. కీలకరంగాల్లో రెండుదేశాలమధ్య భాగస్వామ్య విధానానికి ఎంతో మేలుచేస్తుందన్నారు. గ్రీన్‌ఫైనాన్స్, సృజనాత్మకత, కొత్త టెక్నాలజీ రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఎన్నో అవకాశాలున్నాయన్నారు. అంతేకాకుండా నైపుణ్యం, విద్య పరంగా రెండువైపులా పరస్పర సహకారంతో కొనసాగేందుకు మంచి వాతావరణం ఏర్పడిందని కుల్లసీ ఆల్‌డ్రిడ్జ్ చెప్పారు. ఏడో విడత సంప్రదింపులు ఈనెల పదవ తేదీనే ముగిసాయి. బ్రిటన్‌కేబినెట్‌లో మార్పులుచేర్పులను కుల్లసీ అల్‌డ్రిడ్జ్ స్వాగతించారు. వాణిజ్యం, పారిశ్రామిక విభాగాలను కెమీ బడెనోచ్‌పరిధిలోనికి తెచ్చారు. బ్రెగ్జిట్ తర్వాత బ్రిటన్‌కు సొంత వాణిజ్య సంబంధాలు మెరుగుపడాల్సి ఉందని, భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, బ్రిటన్ ఆదేశంతో కలిసి వాణిజ్యపరంగా ముందుకువెళ్లడం ఉభయులకు మేలుచేస్తుందన్నారు. భారత్‌తో భాగస్వామ్యానికి బ్రిటన్‌కు ప్రయోజనకరమేనని అన్నారు. భారత్ బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంవల్ల భారత్‌తో వాణిజ్యం 2035నాటికి 28 బిలియన్ పౌండ్ల వరకూ ఉంటుందని, మూడు బిలియన్ పౌండ్ల వేతనాల్లో కూడా పెరుగుదల ఉంటుందన్నారు. 2022 దీపావళి నాటికే రెండుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తికావాల్సి ఉందని, అయితే బ్రిటన్‌లోనెలకొన్నరాజకీయ పరిణామా లనేపథ్యంలో అవి వాయిదా పడుతూ వచ్చిందని, సంప్రదింపులు నిలిచిపోయాయయన్నారు. భారత్‌బ్రిటన్‌లమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఏడాదికి 29.6 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఇపుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలుకువస్తే ఈ మొత్తం రెట్టింపు అవుతుందని, ఈ ఏడాదిచివరినాటికి ఒప్పందం పూర్తికాగలదని ఆల్‌డ్రిడ్జ్ ధీమా ప్రకటించారు.

# మా సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడొద్దు

## బెలూన్ వ్యవహారంలో చైనాను మరోసారి హెచ్చరించిన అమెరికా

## ఇరు దేశాల ఉన్నతస్థాయి ప్రతినిధుల మధ్య గంటపాటు చర్చ



**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** తమ దేశ గగనతలంపై నిఘా బెలూన్ వ్యవహారంలో చైనాను మరోసారి అమెరికా హెచ్చరించింది. అలాంటి బాధ్యతారహిత చర్యలను పునరావృతం చేయొద్దని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ తాజాగా చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్‌యీకి స్పష్టం చేశారు. తమ సార్వభౌమత్వానికి ముప్పు కలిగించే చర్యలను అమెరికా సహించదని హెచ్చరించారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. నిఘా బెలూన్ వ్యవహారంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తలెత్తిన నేపథ్యంలో అగ్రనేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి భేటీపై అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్‌వివరణ ఇచ్చారు.' అమెరికా ప్రాదేశిక గగనతలంలో నిఘా బెలూన్ ద్వారా దేశ సార్వభౌమాధికారానికి వాటిల్లిన ముప్పు, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా చైనా వ్యవహరించిన తీరుపై బ్లింకెన్ నేరుగా మాట్లాడారు. ఈ బాధ్యతారాహిత్య చర్య మరోసారి జరగకూడదని వాంగ్‌యీకి స్పష్టం చేశార్లు అని నెడ్ ప్రైస్ తెలిపారు. దీంతోపాటు ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కోకు సహకారం అందించినట్లయితే ఎదురయ్యే చిక్కులు, పరిణామాల గురించి వాంగ్‌యీని హెచ్చరించినట్లు నెడ్ ప్రైస్ పేర్కొన్నారు. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటసేపు చర్చలు జరిగాయని తెలిపారు.

మరోవైపు చైనా దౌత్యవేత్త వాంగ్‌యీ కూడా అమెరికా తీరును తప్పుపట్టారు. బెలూన్ వ్యవహారంలో వాషింగ్టన్ స్పందించిన తీరుతో తమ దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. స్థానిక సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు అమెరికా ఇలాంటి పనులు చేయొద్దని వాంగ్‌యీ సూచించారు. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమెరికా గగనతలంపై ప్రయాణించిన చైనా బెలూన్‌ను కూల్చివేసిన నేపథ్యంలో ఇరుదేశాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం గమనార్హం. ఈ విషయంలో చైనాకు క్షమాపణలు చెప్పబోమని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ బెలూన్ ఘటన కారణంగా ఫిబ్రవరి ప్రారంభంలో జరగాల్సిన బ్లింకెన్ చైనా పర్యటన రద్దయింది.



లడక్‌లో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

## ప్రధాని మోడీ ట్వీట్

**లేహ్(లడక్), ఫిబ్రవరి 19:** లడక్‌లోప్రజల సులభశైలి జీవన విదానాన్ని అన్ని అభివృద్ధి సంక్షేమ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. లడక్ ఎంపి జాంయాంగ్ త్సేరింగ్ నాంగ్యాల్ పోస్టును షేర్‌చేస్తూ మోడీ లడక్‌ప్రజల సంక్షేమంకోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 1681.51 కోట్లతో నిర్మిస్తున్న 4.1 కిలోమీటర్ల సింకున్ లా సొరంగం 2025 నాటిక ఇపూర్తి అవుతుందని, అన్నిరకాల వాతావరణాల్లోకూడా ఈ టన్నెల్లో సులువుగా ప్రయాణించవచ్చున్నారు. లుంగ్నక్ లోయలోని గ్రపజలు ఎంతో వెనుకబడి ఉన్నారని, మోడీ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారని లోక్‌సభలో లడక్ ఎంపి వెల్లడించారు. ఈ ట్వీట్‌ను ట్యాగ్‌చేస్తూ ప్రధాని మరో ట్వీట్‌చేసారు. కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన లడక్‌ప్రజల సులభతర జీవనశైలికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మోడీపేర్కొన్నారు. కేంద్రపాలితప్రాంతంగా ఏర్పడిన లడక్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని అక్కడి హక్కులనేతలు ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రహోదా ఇస్తే అసెంబ్లీ వంటివి ఉంటాయి. అలాగే పాకిస్థాన్, చైనాలతో సరిహద్దులున్న గ్రామాల్లో సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, స్థానికులకు ప్రాధాన్యం ఉంటేనే అక్కడి అభివృద్ధికి సార్థకత చేకూరుతుందని వారు పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో లడక్ ఎంపి ప్రస్తావించిన 1681 కోట్ల సొరంగం నిర్మాణంపై ప్రధానిమోడీ కూడా ట్యాగ్‌చేసి రీట్వీట్‌చేసారు. కొత్తకేంద్ర పాలితప్రాంతం లడక్‌లో ప్రజల సులభశైలి జీవనవిధానానికి అన్ని చర్యలు చేపట్టామని రీట్వీట్ చేసారు.

## ప్రపంచాన్ని ఇంటర్‌నెట్ శాసిస్తుందని

## 25 యేళ్ల క్రితమే అంచనా వేసిన ఎలాన్ మస్క్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ప్రపంచాన్ని సాంకేతికంగా ఇంటర్‌నెట్ ఒకటి చేస్తుందని ఎలాన్ మస్క్ 25యేళ్ల క్రితమే అంచనా వేసిన విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. భవిష్యత్‌లో ప్రపంచాన్ని ఇంటర్‌నెట్ ఎలా శాసిస్తుందో 1998లోనే టెస్లా సిఇఒ, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ అంచనా వేస్తూ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలు ఇప్పుడు నిజమయ్యాయి. దీనిని టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ సోషల్ నెట్‌వర్క్ విభాగం ఇటీవల పోస్టు చేసింది. అందులో ఇం టర్నెట్ ప్రభంజనం గురించి ముందుగానే అంచనా వేసిన మస్క్. ఇది అన్ని మీడియాలను మించిపోతుంది. అన్నిరకాల అంశాలను ఇంటర్నె ట్‌లో చూడొచ్చు. రెండు మార్గాల కమ్యూనికేషన్‌లో ఇది తొలి అడుగు. వినియోగదారులు తమ కు ఏదికావాలో అదే ఎంచుకోవచ్చు. సంప్రదాయ మీడియాలో ఇదో విప్లవం కాబోతోందని అనుకుంటున్నా అని ఎలాన్‌మస్క్ అందులో చెప్పారు. ఎలాన్ మస్క్ అప్పట్లో చెప్పిన వీడియో క్లిప్‌ను షేర్ చేయడంతో అది ఇప్పుడు వైరల్ అయింది. రెండున్నర దశాబ్దాల క్రితమే ఇంటర్నెట్ విప్లవంపై మస్క్ వేసిన అంచనాలు ఇప్పుడు వాస్తవ రూపంలో చూస్తున్నామంటూ ట్విట్టర్ యూజర్లు అభినందిస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ప్రియుడు మృతి

### ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన ప్రియురాలు

**తిరువళ్లూరు, ఫిబ్రవరి 19:** రోడ్డు ప్రమాదంలో ప్రియుడు మరణించడంతో ఆవేదన చెందిన ఓ యువతి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తమిళనాడులో జరిగింది. ఈ ఘటన తిరువళ్లూరు జిల్లా పూంపోజిల్ పట్టణంలో జరిగింది. పట్టణంలోని అవది ఆలయ ప్రాంతంలో నివాసముండే రాజేంద్రన్ కుమార్తె వినోదిని(22) అళగప్ప యూనివర్సిటీలో ఎంబిఎ చదువుతోంది. పూంపోజిల్ సమీపంలోని కరిమేడు గ్రామానికి చెందిన వసంత్(23)తో ఆమెకు మూడేళ్లుగా ప్రేమ బంధం కొనసాగుతోంది. ఈ నెల 10న వసంత్ గుమ్మిడిపుండి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వసంత్ మృతితో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన వినోదిని శనివారం(ఈ నెల 18న) ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదుమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

## స్కూలుకు లోడ్‌చేసిన గన్‌తో ఆరేళ్ల విద్యార్థి

**వర్జీనియా, (యుఎస్), ఫిబ్రవరి 19:** అంగట్లో సరుకుల వలె అమెరికాలో తుపాకులను అమ్ముతున్నారు. రక్షణకోసం అనే సాకుతో అక్కడ తుపాకీ సంస్కృతిపెరిగిపోయింది. అది ఎంతవరకూ వెళ్లిందంటే పిల్లలు కూడా గన్నులు పట్టుకునే స్థాయికి వెళ్లింది. ఇలాంటి ఆశ్చర్యకర సంఘటన వర్జీనియాలో జరిగింది. వర్జీనియా నార్‌ఫోక్‌లోని లిటిల్‌క్రీక్ ఎలిమెంటరీ స్కూలులో చదువుతున్న ఆరేళ్ల విద్యార్థి ఏకంగా తరగతి గదికి హ్యాండ్‌గన్ తీసుకునివెళ్లాడు. ఈ అంశం గమనించిన స్కూలు సిబ్బంది చిన్నిరినుంచి తుపాకీ తీసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గన్ స్వాధీనంచేసుకుని విద్యార్థి తల్లిపై కేసునమోదుచేసారు. లోడ్‌చేసిన తుపాకీ పిల్లాడు తీసుకునేంతగా నిర్లక్ష్యంగా ఉన్నందుకు లెట్టీ ఎం లోపెజ్ అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. తర్వాత విడుదలచేసారు. ఈ ఘటనతో క్లాసులను నిలిపేసామని పిల్లలకు సెలవు ఇచ్చి ఇళ్లకు పంపేసామని నార్‌ఫోక్‌ప్రభుత్వ స్కూళ్ల అధికారప్రతినిధి మిషెల్లే వాషింగ్టన్ చెపాట్ర. జనవరిలో వర్జీనియాలోని ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో ఆరేళ్ల బాలుడు కాల్పులుజరపడం కలకలం రేపింది. ఈ ఘటనలో టీచర్ తీవ్రంగా గాయపడ్డారు. గత ఏడాది అమెరికాలో సుమారు గన్ సంబంధిత ఘటనల్లో 44 వేలమంది చనిపోయారని అధికారిక లెక్కలు చెపుతున్నాయి.


# గ్రామీణ జీవితానికి బలాన్ని ఇచ్చిన కథలు



కెవి.మేఘనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న వక్తలు

**అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమ గ్రామీణ జీవితాన్ని చిత్రించిన కథలు కె.వి.మేఘనాథ్‌రెడ్డి రచించిన కలుంకూరి గుట్ట కథలు ఈ కథలో రాయలసీమ పల్లె ప్రజలు జీవితాన్ని రాయలసీమ సంస్కృతిని మట్టివరిమల సౌందర్యాన్ని గురించి చక్కగా రాసి రాయలసీమ గ్రామీణ జీవితానికి బలాన్ని ఇచ్చిన కథకుడు కె.వి.మేఘనాథ్‌రెడ్డి అని వక్తలు కొనియాడారు. విమలా శాంతి సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో 2022వ సంవత్సరపు కానుకగా యువ కథ రచయిత కె.వి.మేఘనాథ్‌రెడ్డి రచించిన కలుంకూరి గుట్ట కథలను విమలా శాంతి కథా సాహిత్య ప్రత్యేక పురస్కార సభ ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీవో హోంలో తరిమెల అమర నాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కలుంకూరి గుట్ట కథల రచయిత కెవి.మేఘనాథరెడ్డిని విమలా శాంతి కథాసాహిత్య ప్రత్యేక పురస్కారం విమల శాంతి సామాజిక సేవా సమితి చైర్మన్ డాక్టర్ శాంతి నారాయణ అతిథుల మధ్య కెవి. మేఘనాథరెడ్డికి రూ.5వేలు నగదు బహుమతి తోపాటు జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసిద్ధ రచయిత జి.వెంకట కృష్ణ ప్రసంగిస్తూ ఆధునిక కథా లక్షణాలు ఉన్న కథలు రైతు కూలీలు, క్రింది కులాల స్త్రీల గురించి తెలియజేసే కథలు రాసిన కెవి.మేఘనాథరెడ్డి ఇంకా నిర్మాణాత్మకమైన కథలు రాయాలన్నారు. కలంకూరు గుట్ట కథలను సమీక్షించిన ఉప్పరపాటి వెంకటేశులు ప్రసంగిస్తూ ఈ కథలో రాయలసీమ పల్లె జీవిత స్పృహను పట్టిస్తాయన్నారు. పురస్కార ప్రధాత డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూ రాయలసీమ నేటి కథకులలో కెవి.మేఘనాథ్‌రెడ్డి కొత్త సంతకం అని ఈ కథల నిండా రాయలసీమ యాస భాష కనిపించడంతోపాటు మానవీయ పార్శ్వ మనుషుల్ని కదలిస్తుందన్నారు. పురస్కారాన్ని స్వీకరించిన కెవి.మేఘనాథరెడ్డి స్పందిస్తూ విమలా శాంతి కథా సాహిత్య ప్రత్యేక పురస్కారం దక్కడం సంతోషకరమన్నారు. నా ప్రాంతం నా నేల నా మట్టూ ఉన్న జీవితాన్ని ప్రతిబింబిస్తూ ఇంకా రాశాను అన్నారు. నా ఊరు అస్తిత్వాన్ని నా ప్రాంత అస్తిత్వాన్ని ఈ కథలో రాశాను అన్నారు. కార్యక్రమంలో ఆర్.శశికళ, సొంటి జయప్రకాష్, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, డాక్టర్ తన్నీరు నాగేంద్ర, జి.అశ్వర్థరెడ్డి, జామవా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్.నాగలింగయ్య, ఒంటెద్దు రామలింగారెడ్డి, టి.రాజారామ్, డాక్టర్ రాధేయ, కంబదూర్ షేక్ నబి రసూల్, కొత్తపల్లిసురేష్, ఎస్.ఎం.బాషా, గోవిందరాజులు, మధురశ్రీ, ఆది ఆంధ్ర తిప్పేస్వామి, చెట్ల ఈరన్న, గోసల నారాయణస్వామి, వన్నప్ప దాము, గట్ల హిదాయతుల్లా, దాసన్న గారి కృష్ణ మూర్తి, చిలుకూరి దీవెన తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న కేసులో బిగిస్తున్న ఉచ్చు



ఎ.వణకరాయిలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనంతో పట్టుబడిన వ్యక్తితో అధికారులు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఐదువేల కిలోల రేషన్ బియ్యాన్ని అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తుండగా రెవిన్యూ అధికారులు పట్టుకున్న కేసులో ఉచ్చు బిగిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీ ఎ.వణకరాయి గ్రామసమీపంలో వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఈనెల 18 తేదీన సాయంత్రం రాజవొమ్మంగి మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్య నారాయణ, ఇన్‌చార్జి విఆర్వో సీతారపు నానాజీ బృందంగా పట్టుకున్న విషయం తెలిసిందే. బియాన్ని జెడ్డంగి మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్‌పాయింట్‌లో తూకం వేసి భద్రపర్చి, వ్యాన్‌ను జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌కు రెవెన్యూ అధికారులు అప్పగించారు. బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యక్తిపై నిత్యావసర వస్తువులను పక్కదారి మళ్ళించి అధికధరలకు విక్రయించడం, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ పట్టుబడినందుకు మరో కేసు నమోదుకు రంగం సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యాపారులకు ఇదో గుణపాఠమే మరి.

## పుణ్యక్షేత్రం వద్ద మాంసం అమ్మకాలు పట్టించుకోని అధికారులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినాన పుణ్యక్షేత్రమైన ముక్త్యాల శ్రీభవానీ ముక్త్యేశ్వరస్వామి కొలువుతీరిన ముక్త్యాల గ్రామంలో ప్రధాన రహదారి వెంట రోడ్డుకు రెండు పక్కలా బండ్లపై పంది మాంసం అమ్మకాలు యధేచ్ఛగా కొనసాగాయి. వేలాదిగా పలు ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులకు ఈదృశ్యాలు ఏవగింపుతోపాటు ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్య ధోరణిపట్ల, బాధ్యతారాహిత్యం పట్ల ఈసడింపుకు లోనుచేశాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల క్షేత్రం శనివారం పోటెత్తిన భక్తులతో కిటకిటలాడింది. అయితే రహదారిపై వచ్చే భక్తులను పిలుస్తూ, బహిరంగంగా పందిమాంసం కుప్పలు చూపిస్తూ కొనుగోలుకు రావాలని పిలుస్తున్న వారి కృత్యాలపట్ల భక్తులు, యాత్రికులు కలత చెందారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతి ఏడాది శివరాత్రి నాడు ఇక్కడ ఇలా జరుగుతున్న తంతు గురించి అధికారులకు తెలియదనుకోవటం, పంచాయితీవారు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండటం జరిగిపోతోంది. సచివాలయాలు, మండల పలు శాఖల అధికారులకు ఎందుకు కన్పించలేదనేది ప్రశ్నగా మిగిలిపోయింది.

# ప్రజలను ఆకర్షిస్తున్న ప్రాచీన సంస్కృతి



పవిత్ర కృష్ణానదిలో దేవరలను సంప్రోక్షణచేసి సంప్రదాయసిద్ధంగా మేళతాళాలతో తోడ్కొనివెళ్తున్న భక్తులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** తెలుగు వారిసంస్కృతిలో అంతర్భాగంగా బడుగుల జీవన విధానంలో ఆచారంగా వీరులు-దేవరల ఆరాధనలను తరతరాలుగా కొనసాగిస్తున్న నేపథ్యంలో శివరాత్రి గడిచిన తెల్లారి ఈప్రాంతంలో ఈవిధమైన ప్రాచీన సంస్కృతి ప్రజలను ఆకర్షిస్తోంది. పూర్వీకుల ఆత్మలకు శాంతిచేకూరాలని, తమ వంశాలకు వారి ద్వారా సుఖశాంతులు, రక్ష కలగాలని ఆకాంక్షిస్తూ రుణానుబంధానికి కర్మఫలంగా దేవరలను వీరులుగా పూజించే అత్యద్భుతమైన జీవన విధానాన్ని బడుగులు ఆవిష్కరిస్తున్నారు. పాశ్చాత్యపోకడలతో భారతీయ జీవన సరళిలో దేశీయ సంస్కృతిని కొందరు విద్యావంతులు తృణీకరిస్తున్న సమకాలీనంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భారతీ యతను చాటుతున్న బడుగులు వంశపారంపర్య కర్తవ్య దీక్షను, నిస్వార్థ భక్తిని ప్రతిబింబిస్తూ ప్రాచీన ఆచారాలను ఒడిగట్టనీయకుండా స్ఫూర్తిని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ఈవిధంగా పాదుగొల్పుతున్నారు. కష్టజీవులైన పేదబడుగు వర్గాలకు చెందిన వడ్డెర, ఎరుకల, యానాది, దాసరి, కుమ్మరి తదితర నిమ్న జాతుల, కులాల వారు శివరాత్రి వేడుకల్లో తమ పూర్వీకులకు విశేషమైన శక్తిని, పారమార్థిక ఫలితాన్ని విశ్వాసంతో అందిస్తున్నారు. భక్తి ప్రపత్తులతో సంస్కృతిని గౌరవిస్తూ వారసత్వ సంపదగావస్తున్న ఆచార విధి విధానాలను అనుసరిస్తూ ఆరాధన, అర్చనాది క్రతువులను స్ఫూర్తిదాయకంగా నిర్వర్తిస్తున్నారు.

శివరాత్రి పర్వదినంనాడు తమ పితృదేవతలకు చాలా కులాల వారు పిండ ప్రధానంచేస్తారు. నెలసరి మాసి కాలు, సంవత్సరాది దినాలు, ప్రత్యేక కర్మలను సక్రమంగా పాటించలేని వారు కూడా శివరాత్రి నాడు శాస్త్రోక్తంగా ఈవిధి నిర్వర్తించటం అనాదిగా వస్తోంది. కృష్ణానది ఒడ్డునవున్న శైవ క్షేత్రంలో తమ పితృదేవతలకు పిండప్రధానాలు చేయటం ద్వారా వారిని తృప్తిపర్చటం కర్తవ్యంగా స్వీకరించి ఈకార్యక్రమాలను నిర్వర్తించటం అనదిగా జరుగుతోంది. అలాగే బడుగులు తమ కుటుంబాల్లో వివాహం కాకుండా దివంగతులైన వారు వీరులుగా వచ్చి తమకు రక్షణగా నిలుస్తారని, ఇలవేల్పులై కాపాడుతారని విశ్వశిస్తూ వారి పేరుతో కత్తులు రూపొందించి వాటికి కంకణకట్టి పూజించి వెదురుబుట్టలో నిక్షిప్తంచేసి పూజిస్తారు. కృష్ణాజలాల్లో ఈకత్తులను శుద్ధిచేసి వాటితో ఊరే గుతూ డోలుడప్పుల మేళతాళాల మధ్య నృత్యాలు చేస్తూ తమ నివాసాలకు చేరుకుంటారు. కొన్నికుటుంబాల్లో వారి ఇలవేల్పులుగా దేవరలు ఉంటారు. వెదురుబుట్టల్లో భద్రపర్చిన దేవరలరూపులు (కత్తులుతదితర బొమ్మ వస్తువులు) ప్రతి ఏడాది శివరాత్రినాడు మండలంలోని ముక్త్యాల క్షేత్రానికి తీసుకువెళ్ళి రాత్రిజాగారంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారిన తర్వాత వేడుకగా పల్లకీల్లో ఊరేగిస్తూ తమ ఇళ్ళకు చేరుకుంటారు. పట్టణ వడ్డెరల సంఘ నాయకుడు కుంచపునారాయణ, మిట్ట గూడెంలో వేంచేసివున్న అంకమ్మ, రెడ్డంకమ్మ దేవరల భక్తులు ఆధ్వర్యంలో ఈవేడుకలు ఆదివారం నిర్వహించారు.

# కన్నుల పండువగా మీనాక్షి-సుందరేశ్వరుల కల్యాణం



బలుసుపాడు శ్రీగురుధామ్‌లో మీనాక్షి-సుందరేశ్వరుల కల్యాణ వేడుకలో ప్రముఖ తాత్వికులు, ధర్మ ప్రచారకులు వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సుఖ సంతోషాలపట్ల పొంగిపోవటం, బాధలు-దుఃఖాల పట్ల అమితంగాలోనై జీవితాలను దుర్భరం చేసుకోవటం నుండి బయటపడేందుకు సమస్థితితో కూడా తృప్తిని మించినది లేదని అనేక ఉద్గ్రంథాలు బోధించిన రీతిగా మనని మనం సంస్కరించుకునేందుకు శివరాత్రి పర్వదినం జాగృతంచేస్తుందని ప్రముఖ తాత్వికులు, ధర్మ ప్రచారకులు గెంటేల వెంకటరమణ ప్రవచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశివానందగురు కల్చరల్-ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో సద్గురు శ్రీశివానందుని మూర్తికి, పంచలోహ మహాదేవుడికి వైభవంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా శాంతిహోమం, పూర్ణాహుతి జరిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల సమక్షంలో మీనాక్షి-సుందరేశ్వరుల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ భక్తులకు శివరాత్రి సందేశం ఇచ్చారు. భక్తులకు శివరాత్రి విశిష్టతను, శివతత్వాన్ని తెలియజేస్తూ సృష్టి అంతటా వ్యక్తమయ్యేవి అన్నీ శివ స్వరూపాలేనన్నారు. మనిషి తన ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని మనసును శుద్ధిచేసుకోవటం ద్వారా హృదయంలోని ఈశ్వరుడు అనుభవంలోకి వస్తాడన్నారు. అర్ధనారీశ్వర తత్వంలోని భార్య భర్తల బంధం గురించి వివరిస్తూ అది బంధమే కాదని, ఇరువురూ ఒక్కటిగా ఉన్నారనే సమత్వానికి నిదర్శనమన్నారు. ఈభావనే భారతీయుల్లో దాంపత్య జీవితానికి మూలం అవుతుందని, శివ రాత్రికి శివకళ్యాణం జరుపుకోవటంలో మనసుకు కలిగే ఈసమత్వ కళ్యాణమే లింగోద్భవంలోని శివ స్వరూప అంతర్యమన్నారు. వెలుతురులో చీకటి, చీకటిలో వెలుగు చూడటం, సుఖ దుఃఖాలు అశాశ్వతమని తెలియటం తద్వారా కలిగే తృప్తే శాంతి అవుతుందని విశ్లేషించారు. కష్టంలో ఉండగా సుఖం కోసం ఎదురు చూడనివాడు ముక్తి పొందినవాడు అవుతాడన్నారు. దుఃఖం వస్తే దాన్ని స్వీకరించాలేగాని పలాయనం తగదని, సుఖపడే సందర్భంలో కూడా పొంగు లేకుండా మనసును నియంత్రించుకోవటం ద్వారా నిశ్చల మనస్సును పొందవచ్చునని వివరించారు. మనసుకు కలిగే ఈకళ్యాణ గుణమే శివకళ్యామని పేర్కొన్నారు.

అనంతరం తీర్థప్రసాద గోష్టి, అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాల్లో జగ్గయ్యపేట, బలుసుపాడు, విజయవాడ, హైద రాబాద్, అన్నవరం, తక్కెళ్ళపాడు, రామాపురం, వరంగల్లు తదితర జగ్గయ్యపేట పరిసర గ్రామా లకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కోసం

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెల 26, 27 తేదీల్లో జరగనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకలను పురస్కరించుకుని రైల్వే శాఖ, తెలుగురాష్ట్రాల మీదుగా హుబ్లీ-హజరత్ నిజాముద్దీన్-హుబ్లీల మధ్యప్రత్యేక రైలు సౌకర్యాన్ని కల్పించింది. **హుబ్లీ-హజరత్ నిజాముద్దీన్ ప్రత్యేకరైలు :** హుబ్లీ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 07301 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23న గురువారం మధ్యాహ్నం 02:30 గంటలకు హుబ్లీ నుంచి బయలేరి, గదగ్ 03:30/32, కొప్పళ్ల సాయంత్రం 4:18/20, హొస్పేట 5:00/05, బళ్లారి 7:10/15, గుంతకల్లు రాత్రి 07:55/09:00, డోన్ 11:30/40, కర్నూలు అర్ధరాత్రి 12:40/42, గద్వాల 01:50/51, మహబూబ్‌నగర్ తెల్లవార జామున 3:15/17, షాద్‌నగర్ 4:04/05, కాచిగూడ 05:10/15, సికింద్రాబాద్ 05:35/45, లింగంపల్లి 06:30/32, వికారాబాద్ ఉదయం 07:20/22, తాండూరు 07:55/08:00, సేరం 07:13/14, వాడి 10:20/25, గుల్బర్గా 11:08/10, షోలాపూర్ మధ్యాహ్నం 12:40/45, మన్మాడ్ రోడ్ రాత్రి 9:15/20, భుసావల్అర్ధరాత్రి 12:05/10, ఖండ్వా తెల్లవారుజామున 03:00/05, ఇటార్సి ఉదయం 06:30/35, హబీబ్ గంజ్ 08:15/29, బినా 11:40/45, ఝాన్సీ మధ్యాహ్నం 21:45/50, ఆగ్రా కంటోన్‌మెంట్ సాయంత్రం 05:00/05, హజరత్ నిజాముద్దీన్‌కు ఈ నెల 25నశనివారం రాత్రి 8:20 గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో హజరత్ నిజాముద్దీన్ నుంచి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 07302 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న మంగళవారం మధ్యాహ్నం 03:45 గంటలకు హజరత్ నిజాముద్దీన్ నుంచి బయల్దేరి, ఆగ్రా కంటోన్‌మెంట్ 6:25/30, ఝాన్సీ రాత్రి 11:50/55, బినా 02:35/40, హబీబ్ గంజ్ తెల్లవారుజామున 05:55/6:00, ఇటార్సి ఉదయం 08:10/15, ఖండ్వా 11:40/45, భుసావల్ మధ్యాహ్నం 01:39/44, మన్మాడ్ రోడ్ సాయంత్రం 4:44/49, షోలాపూర్ తెల్లవారుజామున 3:20/25, గుల్బర్గా 05:08/10, వాడి 06:15/20, సేరం ఉదయం 07:00/01, తాండూరు 07:35/40, వికారాబాద్ 08:10/12, లింగంపల్లి 08:10/12, సికింద్రాబాద్ 09:45/55, కాచిగూడ 10:10/12, షాద్‌నగర్ 11:10/11, మహబూబ్‌నగర్ మధ్యాహ్నం 12:10/12, గద్వాల 01:09/10, కర్నూలు 02:30/32, డోన్ 03:20/22, గుంతకల్లు సాయంత్రం 4:45/50, బళ్లారి 06:00/05, కొప్పళ్ల 07:50/52, గదగ్ 08:50/52, హుబ్లీకు మార్చి 02న, గురువారం రాత్రి 10:45 గంటలకు చేరుకుంటుంది.


# చెన్నైలో గరికిపాటికి గురుశ్రీ పురస్కారం, స్వర్ణకిరీటం

**చెన్నై, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు బేతిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన చెన్నై, టి.నగర్‌లోని ఆంధ్ర సోషియల్ కల్చరల్ అసోసియేషన్ (ఆస్కా) వేదికగా మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త, పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావును గురుశ్రీ పురస్కారం, స్వర్ణకిరీట ధారణతో ముఖ్య అతిథి, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, గౌరవ అతిథి ఆస్కా అధ్యక్షుడు డాక్టర్ కె.సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో మహాశివరాత్రి విశిష్టతపై, శివతత్వంపై గరికిపాటి ప్రవచించారు. శివతత్వం మనిషి విలువలను పెంచుతుందని, శివుడి అనుగ్రహం వెల్లివిరిసిన రాత్రి మహాశివరాత్రి అని మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు పేర్కొన్నారు. సభానంతరం మండలి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా మహాశివరాత్రి మహోత్సవాలను ఆనందంగా ఉందని, కళాసుధ సంస్థ వ్యవస్థాపకులు బేతిరెడ్డి శ్రీనివాస్ కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా శివ తాండవం పేరిట రోషిణి పెండ్యాల నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో తెలుగు ప్రముఖులు జేకె రెడ్డి, డాక్టర్ సీఎంకే రెడ్డి, ఎం. ఆదిశేషయ్య, కళాసుధ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



గరికిపాటి నరసింహారావును సత్కరిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్, బేతిరెడ్డి శ్రీనివాస్ తదితరులు

# గంగాపార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్ల కల్యాణ మహోత్సవం





మల్లేశ్వరస్వామివార్ల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు, స్వామి, అమ్మవార్ల రథోత్సవ ఊరేగింపులో ఆలయ చైర్మన్, ఆలయ ఈవో తదితర సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి 12 గంటలకుల లింగోద్భవ కాలంలో శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం మహారాజగోపురం ధర్మపదం వేదికపై వేదమంత్రాలు, మంగళ వాయిద్యముల నడుమ నిర్వహించడమైనది. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో, వైదిక కమిటీ, వేద పండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


లోక సంరక్షణార్థం ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యారాధన నిర్వహించారు. అలాగే ధర్మపదం వేదికపై కళాకారులు ప్రదర్శించిన బుర్రకథ భక్త ప్రేక్షకులను అలరించింది. ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల రథోత్సవం ఆలయం నుండి మంగళవాయిద్యములు, మేళతాళములతో ఊరేగింపుగా కనకదు ర్గానగర్ నుండి పాత శివాలయం చేరుకోగా పాత శివాలయం అధికారులు ఊరేగింపుకు స్వాగతం పలికి ఆలయం వద్ద పూజలు నిర్వహించిన అనం తరం రథోత్సవ ఊరేగింపు రథం సెంటర్‌కు చేరుకుంది. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, కొలుకులూరి రామసీత, ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాదశర్మ, అర్చక సిబ్బంది, పాత శివాలయం ఈవోతో పాటు సిబ్బంది, కన్యకాపరమేశ్వరి సత్రం సిబ్బంది, ఆలయ అధికారులు, పోలీసులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన విజయవాడ పుస్తక మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** అక్షరమోక పదునైన జ్ఞానాయుధం.అక్షర జ్ఞానం అనంతం.ఆ అనంత విజ్ఞానం నిక్షిప్తమైందే పుస్తకం.ఒక గ్రంథం బతుకులో సుగంధాలను పండిస్తోంది.అటువంటి అనేకానేక పుస్తకాలన్ని ఒక చోట చేరితే అది జ్ఞాన ఉత్సవం.దాదాపు 10 రోజుల పాటు విజయవాడ మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని పంచుతూ సాగిన 33వ విజయవాడ జాతీయ పుస్తక మహోత్సవాలు ఆదివారం ముగిసాయి.ఈ పుస్తక ఉత్సవాలను ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి పౌరుడు తన మాతృభాషను అత్యధికంగా ప్రేమించాలని ఇది కనీస పౌర బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఇతర భాషలను నేర్చుకోవాలంటే మాతృభాషలో ప్రావీణ్యం అవసరమన్నారు.తద్వారా ఇతర భాషలను సుళువుగా అధ్యయనం చేయవచ్చునన్నారు.మాతృభాష మాధ్యమంగా సాగే సంభాషణలు,రచనలు ఎంతో ప్రభావంతంగా ఉంటాయన్నారు..పుస్తక పఠనం వలన మెదడుకు వ్యాయమం,మెరుగైన జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణ, సాహిత్య నైపుణ్యం.మంచి నిద్ర,ఒత్తిడిని అధిగమించడం సాధ్యమగుతుందన్నారు.విశ్వనాథ సత్యనారాయణ వేయి పడగలకు జ్ఞాన పీఠ అవార్డు లభించడం తెలుగువారికి గర్వకారణమన్నారు.ఈ పుస్తకాన్ని హిందీలో అనువదించిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావు తెలుగువారు కావడం అమోఖమన్నారు.ఈ సభలో ఎమెస్కో విజయకుమార్,విశాలాంధ్ర బుక్‌హౌస్ ప్రతినిధులను రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సత్కరించారు.విద్యా, పౌర గ్రంథాలయశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాషాభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విద్యా వ్యవస్థలో తెచ్చిన మార్పులు తెలుగు భాషాభిమానానికి ఎటువంటి ఇబ్బంది కాదన్నారు.పాలనా వ్యవస్థలో తెలుగు వినియోగం అధికంగా ఉందన్నారు.అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ తెలుగులో కాలానుగుణ మార్పులు,సంస్కరణలు అవసరమన్నారు. పుస్తకం ప్రతి మనిషికి తోడులాంటిదన్నారు.తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,పుస్తక మహోత్సవ కమిటీ చైర్మన్,కార్యదర్శులు మనోహర్‌నాయుడు,లక్ష్మయ్యలు ఉత్సవాల్లో క్రియాశీలకమయ్యారు.ఉత్సవాల్లో గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై సుప్రసిద్ధ కవి ముదిపర్తి కొండమాచార్యుల శతజయంతి సభ, మల్లంపల్లి సోమశేఖరశర్మ వ్యాససంకలనాల ఆవిష్కరణ సభలో భారత పూర్వపు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిభాషిస్తూ పిల్లలకు తెలుగును తల్లిదండ్రులు తప్పని సరిగా నేర్పించామన్నారు.సామాజిక అవసరాలకు అనుగుణం ఇతర భాషల్లో అధ్యయనం మంచిదనేని,అయితే తల్లిభాషను వదిలిపెట్టడం మంచిది కాదన్నారు. విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డును ఎంజీరోడ్డుగా పిలవడం మన దౌర్భాగ్య మన్నారు. ఎంజీ రోడ్డును మహాత్మాగాంధీ రోడ్డుగానే పిలవాలని కోరుతున్నానన్నారు.ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ సభా నిర్వహణలో సాగిన ఈ సభకు ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్,కవి, సాహిత్యవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు,సుప్రసిద్ధ చరిత్రకారులు వకుళాభారణ రామకృష్ణ, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాలు ఏర్పాటు చేసిన స్థలం ఎగుడుదిగుడుగా ఉన్నప్పటికి,వయస్సు సహకరించనప్పటికి పెద్ద సంఖ్యలో ప్రసిద్ధ సుప్రసిద్ధ రచయితులు, రచయిత్రులు ఈ ఉత్సవాలు హాజరయ్యారు. ముదిమి,యవ్వని తరాల రచయితులు, రచయిత్రులు, కవులు,కళాకారుల నడుమ ఈ ఉత్సవాలు వారధులునిలిచాయి.సమావేశాల్లో అనేక సాహిత్య సదస్సులు చోటుచేసుకున్నాయి, ఆంధ్ర, తెలంగాణలకు చెందిన కవులు ప్రసంగాలు ఈ సదస్సులో చోటు చేసుకున్నాయి.తుది రోజు సమావేశంలో పూర్వపు విద్యాశాఖ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ ,స్త్రీవాద రచయిత్రులు యండ్లూరి మానస, గొగుమండ్ల అరుణ ,నవ్యాంధ్ర రచయితలసంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ,విరసంఅధ్యక్షుడు అరసవల్లి కృష్ణ, శిఖాకాష్, తంగిరాల సోనీ,సరికొండ నరసిం హరాజు, జనసాహితీ దివికుమార్, పండితులు కృష్ణశ్రీ. పూర్ణానం దాచార్యులు, కోకా విమల కుమారి, డాక్టర్ రేజీనా గాంధీదేశం సామాజిక స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపులు నేటిగాంధీ ఆర్,ఆర్‌గాంధీ నాగరాజన్ ఆకర్షణగా నిలిచారు. పౌరాణిక, ఇతిహాసిక గ్రంథాలు ఈ పుస్తక ప్రదర్శనలో నిలిచాయి.సమీప పాఠశాలల విద్యార్థులు ఈ ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్ర ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు తదితరులు వీటిని పర్యవేక్షించారు.గతం ఉత్సవాలకు సరితూగే దిశలో ఉత్సవాలు లేకున్నా 200స్టాల్స్ విభిన్న సాహిత్య ప్రక్రియలకు అద్దంపట్టాయి. పుస్తకం అంతరం సందర్శనం, ఆవిష్కరణం అన్నట్లుగా ఉత్సవాల్లోని పొత్తాలన్ని పరవశింపచేసాయి. అయితే పుస్తకం అమ్మకం దారులు ప్రదర్శనకు ఇచ్చి స్థలం దూరంకావడంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో అమ్మ కాలు సాగలేదని ఆవేదన వ్యక్తం చేసారు.







భీమవరంలో సోమేశ్వర స్వామి వారి రథోత్సవం వైభవంగా జరిగింది

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ముక్కుతూ మూలుగుతున్న సొంతింటి కల

**లక్ష్యం లక్షల మీద పూర్తవుతున్నది వేళ్ల మీద**
**భారంగా మారిన ఇనుము ఇసుక..**
**ఇటుక కొనాలంటే గుండె గుబేల్ .**
**50 శాతం నిర్మాణంలోనే ఆగిపోయిన గృహాలు**



ప్రభాతవార్త నరసాపురం : పేదలు మధ్యతరగతివారు ముఖ్యంగా కలకనేది సొంతింటి గురించి. అదెఇంట్లో శుభానికి అంగీకరిస్తారు తప్ప ప్రాణం పోతే మాత్రం శవాన్ని ఇంటికి తీసుకు రావద్దు అంటారు .ఇది చాలా చోట్ల జరిగే సహజమైన ఒత్తిడి .అందుకే తిన్న తినకపోయినా అపో సప్పో చేసి అధిక వడ్డీలు చెల్లించైనా సొంత ఇల్లు కట్టుకోవాలని తాపత్రయపడతారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 68,000 ఎకరాల్లో కోటి 24 లక్షల మందికి లబ్ధి చేకూరేలా 32 లక్షల ఇళ్లను నిర్మించేందుకు గొప్ప లక్ష్యంతో శ్రీకారం చుట్టింది. అలాగే రెండు లక్షల టిడ్కో ఇళ్ళను పూర్తి చేయడానికి తలపెట్టింది .ప్రతి ఇంటికి 4 లక్షలు మంజూరు చేస్తూ మౌలిక వసతులు కల్పిస్తూ ఆదేశాలు కూడా జారీ చేశారు .కానీ క్షేత్రస్థాయిలో అనేక జిల్లాల్లో ఈ పథకం మూలుగుతోంది. లబ్ధిదారుడు అదనంగా పెట్టవలసిన పెట్టుబడికి పెరిగిన ధరలకు అంతులేకుండా పోయింది. టన్ను ఇనుము ధర 80 వేల నుండి 90000 పలుకుతుంది. ఇసుక ధర ఆకాశంలో ఉంది .ట్రాక్టర్ ఇసుక రూ 7000 లారీ ఇసుక 20000 పలుకుతున్నాయి .1000 ఇటుక 8000 పైగానే ఉంది .ఇల్లు స్లాబ్ లెవెల్ కు రావడానికి లక్షలు పోయాల్సి వస్తుంది. మరోవైపు కూలీల ధరలు కూడా మండి పోతున్నాయి .ఈ దశలో పేద మధ్యతరగతి వారు ఇల్లు నిర్మించుకోవడం కణా కష్టమవు తోంది. ప్రభుత్వం సెంటు సెంటున్నరా స్థలం ఇచ్చినా ఇల్లు కట్టుకోలేకపోతున్నారు .కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు హౌసింగ్ అధికారులు ఒకటికి పది సార్లు లబ్ధిదారుల చుట్టూ కాలనీ ల చుట్టూ తెగ తిరుగుతున్నారు. అయినా చలనం ఉండడం లేదు. కారణం అధిక ధరలు సిమెంటు ఐరన్ పెయింట్స్ కలప కొనుగోలుల పై 28% వరకు జీఎస్టీ పడుతోంది. అంటే ఐదు లక్షలు పెట్టుబడిలో లక్ష రూపాయల వరకు టాక్స్ కింద పోతుంది .మరోవైపు ఉద్యోగస్తులు ఇల్లు నిర్మించుకోవాలన్నా ఇదే పరిస్థితి. బ్యాంకు వడ్డీలు విపరీతంగా పెంచారు .ఇంటి సామాగ్రి ధరలు దారుణంగా పెంచేశారు .ఈ కారణంగా సొంత ఇల్లు కలగానే మిగిలిపోతుంది. కాదని ఇంట్లో ఉన్న బంగారం చిన్నాజిత్తుకు స్థిరాస్తి అమ్ముకొని ఇల్లు పూర్తి చేసిన వడ్డీల భారం భరించలేక రెండు మూడు ఏళ్లలో తిరిగి కలల సౌధాన్ని అమ్మేసుకుంటున్నారు. ధరలు తగ్గే దారి లేదు ఇంటి కల నెరవేరే దారి లేదు .పేద మధ్యతరగతి బ్రతుకులకు సొంత కూడు వన గూరే ఆశ కనబడడం



లేదు. ఇంతేలే పేదల బ్రతుకులు నెరవేరని ఆశల తలపులు.

## నందమూరి తారకరత్న మృతి బాధాకరం

### - మెంటే పార్థసారథి



భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మరియు నందమూరి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో భీమవరం టిడిపి కార్యాలయంలో నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించి సంతాప సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర పార్టీ కోశాధికారి మెంటే పార్ధసారథి మాట్లాడుతూ నందమూరి తారకరత్న చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని తారకరత్న సమాజ సేవలో ముందుఉండాలని ఒకమంచి ఆలోచనతో రాజకీయంలోకి రంగ ప్రవేశంచేసి ఒకమంచి పాత్రను తీసుకునేటువంటి తరుణంలో ఇటువంటి దురదృష్టకరమైన సంఘటన జరగటం దురదృష్టం అన్నారు. డ్వాక్రా అంగనవాడి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తారకరత్న మృతి తెలుగుసినీ పరిశ్రమకు తెలుగుదేశంపార్టీనకు తీరనిలోటని సానుభూతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకేరోజు 9 చిత్రాలు ప్రారంభోత్సవాలుచేసి రికార్డ్ సాధించిన తారకరత్న మన మధ్యలో లేకపవడం దురదృష్టకరమన్నారు. పట్టణ కన్వీనర్ వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్రలో అత్యంత ఉత్సాహంగా పాల్గొని దురదృష్టవశాత్తు గుండెపోటుతో ఆసుపత్రిలో 23 రోజులు చికిత్స పొందుతూ మరణించడం విచారకరమన్నారు. ఈసందర్భంగా నందమూరి అభిమాన సంఘాల నాయకులు పడమట సోమేశ్వరరావు చిలుకూరి రామకృష్ణచౌదరి మాట్లాడుతూ నందమూరి తారకరత్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయనకు నివాళులర్పిస్తూ నందమూరి మరియు నారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు రేపు వెంకన్న కౌరు పృథ్విశంకర్ మదాసు కనకదుర్గ మైలాబత్తుల ఐజాక్ బాబు గంటా త్రిమూర్తులు మద్దుల రాము గునుపూడి తిరుపాల్ ఎద్దు ఏసుపాదం పంతం వెంకటసతీష్ కటికల పల్లారావు చల్లబోయిన గోవింద్ కొంద్రు శ్రీనివాస్ వీరమల్లు సూరిబాబు మల్లువలస రాము పాలా శ్రీరామదాసు పడమట నరసింహమూర్తి దొంగ వెంకటేశ్వరరావు భీమవరపు పెద్దిరాజు పాల రామకృష్ణ గూడూరి సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మద్దిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి ఆలయాన్ని ఆదివాంఎర ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరిని ఆలయ ముఖ మండపంలో వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు స్వామివారి చిత్రపటం బహూకరించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కర్పూరం రవి పాల్గొన్నారని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో ఉప్పులూరి సాంబశివరావు జయంతి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఉద్యమాల ఉపాధ్యాయుడు ఉప్పులూరి సాంబశివరావు 73వ జయంతి ఆదివారం స్థానిక దుర్గాభవాని కర్పెంటర్స్ భవనంలో చిప్పాడ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మల్లవరపు సత్యనారాయణ (ఎంఎస్), పీపీఎన్.చంద్రరావు, బత్తిన చిన్న, శివాజీ, మద్రి వెంకటేశ్వరరావు, ఎల్ఆర్.కృష్ణబాబు, మానికల వెంకటేశ్వరరావు, కలపాట రాజకుమార్, గెద్దాడ శ్రీను, షేక్ అమీర్, అయినపర్తి ఉషారాణి, నడింపల్లి సత్యనారాయణ, మల్లవరపు నాగపోశి, ఉప్పలపు నాగేశ్వరరావు పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సాంబశివరావు ఉపాధ్యాయుల ఉద్యమకారుడని, కమ్యూనిస్టు సిద్ధాంతాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం పోరాటాలు చేశారని నివాళులర్పించారు.

## గడువులోగా ఈ పంట నమోదు పూర్తి చేయాలి



పోడూరు, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త : గడువులోగా ఈ పంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి(డీఏవో) జెడ్ వెంకటేశ్వరరావు అధికారులు, సిబ్బందికి సూచించారు. పోడూరు-2, వేడంగి-1 ఆర్బీకేలను ఆదివారం ఆయన సందర్శించి ఈకేవైసీ, ఈ పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 (సోమవారం)తో గడువు పూర్తవుతుందన్నారు. 11,500 ఎకరాలు నమోదైందని, మిగిలినది త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. రైతులంతా స్వచ్ఛంగా స్థానిక ఆర్బీకేలకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. రైతులకు కావలసిన ఎరువులను ఆర్బీకేలో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎ. పార్వతి, ఏవో జి. సత్యనారాయణ, వీఏఏ కె. జ్ఞానేశ్వరి, ఎం.హన్నమణి పాల్గొన్నారు.

## ఎస్ఐ రాత పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐజి పాలరాజు, ఎస్పీ శర్మ



ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమినరీ రాత పరీక్షా కేంద్రాలను ఏలూరు రేంజ్ ఐజి జి.పాలరాజు, ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతా సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఏలూరు రేంజ్ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఏలూరు నగరంలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 9,014 మంది అభ్యర్థులకు గాను 7,823 మంది అభ్యర్థులు హాజరయ్యారని 1,191 మంది గైర్హాజరు కావడంతో మొత్తం 86.79% మంది అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాల పరీక్షలు రాశారన్నారు. ప్రిలిమినరి పరీక్షలకు 9014 మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ఏలూరు జిల్లాలో రైల్వే స్టేషన్, బస్టాండ్ వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి మ్యాప్ ద్వారా అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను గుర్తించే విషయంలో ఎప్పటికప్పుడు పోలీసులు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అలాగే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించలేదని, ఏ విధమైన లోపాలు లేకుండా పరీక్షలను సవ్యంగా జరగడానికి పోలీస్ శాఖ అన్ని భద్రత చర్యలు తీసుకున్నారని ఐజి పాలరాజు స్పష్టం చేశారు. ఐజి జి.పాలరాజుతో పాటు ఏలూరు ఇన్చార్జి డిఎస్పి జివియస్. పైడేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ వి. రవికుమార్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి ఆది ప్రసాద్, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఇన్స్పెక్టర్ అఖిల్ జామ మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై రాత పరీక్షల్లో సొమ్మసిల్లిన అభ్యర్థినికి సపర్యలు చేసిన సిసిఎస్ సిఐ



ప్రభాతవార్త-ఏలూరు : సబ్ ఇన్స్పెక్టర్ రాత పరీక్షల కు హాజరైన ఒక అభ్యర్థిని అస్వస్థతకు గురి కావడంతో వెంటనే అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు హుటాహుటిన ఆమెకు సకాలంలో వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు సెంట్ ఆన్స్ కళాశాలలో ఆదివారం జరుగుతున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమినరీ రాత పరీక్షలకు హాజరయ్యేందుకు వచ్చిన చింతలపూడి పట్టణానికి చెందిన బేతం నాగలక్ష్మి అకస్మాత్తుగా అనారోగ్యంతో వాంతులు చేసుకొని సొమ్మసిల్లి పడిపోయింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏలూరు సిసిఎస్ సిఐ సిహెచ్ వి.మురళీకృష్ణకు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ హెచ్.పద్మజ సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన సీఐ మురళీకృష్ణ పరీక్ష రాస్తున్న నాగలక్ష్మిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ సంఘటన చూసిన ఇతర అభ్యర్థులంతా పోలీస్ శాఖ పనితీరును మెచ్చుకుంటూ సిఐ మురళీకృష్ణని అభినందించారు.

## పట్టిసీమ హుండీ లెక్కింపు



ప్రభాతవార్త పోలవరం 19: పట్టిసీమ ఉత్సవాల సంబంధించి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నుండి చేపట్టినట్లు దేవస్థానం ఈవో సంగమేశ్వర శర్మ తెలిపారు. ఉండి లెక్కింపులో 33 లక్షల 3 వేల 396 రూపాయలు వచ్చిందన్నారు. 300 టికెట్ కి 9 లక్షల 77 రూపాయల 700, 50 రూపాయల టిక్కెట్లు సంబంధించి 3 లక్షల 62 వేల 350 రూపాయలు, 20 రూపాయలు స్పెషల్ దర్శనానికి 3 లక్షల 27 వేల 240 రూపాయలు, కేశఖండడానికి 1 లక్ష 124 రూపాయలు, హుండీలకు సంబంధించి 14 లక్షల 28 వేల 366 రూపాయలు, కొబ్బరి చిప్పలకు 1 లక్ష 500 రూపాయలు. స్త్రీల మూడు కత్తర్లకు 6000 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే మాధవ్ పై కేసు నమోదు



నరసాపురం ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకుడు బండారు మాధవ నాయుడు పై నర్సాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మణేశ్వరం శివాలయం వద్ద శనివారం జరిగిన సంఘర్షణ కారణంగా ఆయనపై రెండు క్రిమినల్ సెక్షన్లు బనాయిస్తూ కేసు నమోదు చేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు .శనివారం మాధవ నాయుడు కాన్వాయ్ వెళుతుండగా పోలీసులకు ఆయనకు తీవ్ర వాగ్వాదం జరిగింది. తీవ్ర ఉద్ధృత పరిస్థితి నెలకొంది .దీనిపై సీఐ సురేష్ బాబు కేసు నమోదు చేశారు .ఎస్సై విశ్వనాథ్ సురేష్ బాబు లతో మాధవ నాయుడు తీవ్ర పదజాలంతో కేకలు వేయటం పోలీసులు ఆయనపై కేకలు వేయటం యూట్యూబ్ ఛానల్స్ లో హల్చల్ చేసిన విషయం తెలిసిం దే. ఈ పరిణామాలు పై మాధవ తో పాటు ఆయన అనుచరుల మీద కూడా కేసు నమోదు చేస్తున్నట్లు సమాచారం.

## హిందూ మతం బిజెపి సొత్తు కాదు డిప్యూటీ సిఎం కొట్టు



తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త : హిందూ మతాన్ని, హిందూ దేవుళ్లను రాజకీయంగా వాడుకోవడం భాజపాకు ఒక క్రీడలా మారిందని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. హిందూ మతం మీద, దేవుళ్లు మీద వీరికి పేటెంట్ హక్కు ఏమీ లేదన్నారు. ఎవరూ ఇవ్వలేదన్నారు. అసలు మతానికి రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకుంటున్న దుర్మార్గ పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒక్క బిజెపి మాత్రమేనని ధ్వజమెత్తారు. రాష్ట్రమంతా శివరాత్రి మహోత్సవాలు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ తరుణంలో....ట్విట్టర్ లో సదుద్దేశంతో వచ్చిన ఒక చిన్న క్యారికేచర్ ను పట్టుకుని వక్రభాష్యాలు వల్లిస్తూ రెచ్చిపోవడం భాజపా నేతల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. హైదరాబాద్ నుంచి ఆదివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. హిందు దేవుళ్లు రాముడు, శివుడ్ని వాడుకుని వదిలేసే ఈ భాజపాను, ఆ పార్టీ నేతలను ఏమి చేయాలో ఆ భగవంతుడే తేలుస్తాడు..దేవుళ్లు విషయంలో అబద్ధాలు ఆడితే కళ్లు పోతాయని చెప్పేవారు...అది వీళ్లకు కూడా వర్తిస్తుందన్నారు. రాష్ట్రమంతా శివనామస్మరణ తో శివమయమైన ప్రస్తుత తరుణంలో, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉందనే విషయాన్ని కూడా వదిలేసి రాజకీయం చేయడం ఎంతవరకు సబబు అన్నారు. భాజపా నేతలు చేస్తున్న అల్లరి శివుడికి చేస్తున్న మహాపచారాంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీతో అంటకాగినపుడు మీ పార్టీ నేత దేవాదాయ శాఖా మంత్రి గా ఉండగా 40 గుళ్లు కూల్చినా ఆ పార్టీని పల్లెత్తు మాట అనలేదు. మీరంతా అప్పుడు ఏమి చేస్తున్నారు. ఎక్కడ నిద్రపోతున్నారని విమర్శించారు. మీరు కూలిస్తే మేము ఆ దేవాలయాలను పునర్నిర్మించామని చెప్పారు. ఇప్పటికీ వైయస్సార్సీపీ మీద ద్వేషంతో రాజకీయంగా ఎదుర్కోలేక రథాలు తగలబెట్టించి, విగ్రహాలు కాళ్లు,చేతులు విరగ్గొట్టి ఆ బురదంతా వైకాపా పై చల్లాలని కుట్రలు, కుతంత్రాలు చేసింది మీరు కాదా...అంటూ విమర్శించారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి హిందూ మతం మీద, మత సామరస్యం మీద ఎంతో గౌరవం, ఉన్నత భావాలు ఉన్నాయన్నారు. ఆయన ఆదేశానుసారం ఈ రాష్ట్రంలో తాను నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హిందూ దేవాలయాలు పునర్వైభవానికి, హిందూ మత పరిరక్షణకు, సంస్కృతిని కాపాడడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయన వివరించారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని సహేతుక విమర్శలు చేయండి..లేదా సలహాలు ఇవ్వండి...అంతే తప్ప మీ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మా ప్రభుత్వం మీద విమర్శలు చేస్తే ఆకాశం మీద ఉమ్మినట్లవుతుంది...అది గుర్తు పెట్టుకోవాలి...అని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ హితవు పలికారు.

# ‘పుష్ప 2’ నుంచి మళ్లీ స్పెషల్ ట్రీట్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జోడీగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ పుష్ప.. క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించారు. కాగా పుష్ప 2 కోసం అభిమానుల సహా యావత్ పాన్‌ఇండియా మార్కెట్ అదిరిపోయే రేంజ్‌లో వెయిట్ చేస్తోంది.. కాగా తాజాగా షూటింగ్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈసినిమా నుంచి ఓ అప్‌డేట్ కోసం వారు ఎదురు



చూస్తున్నారు. ఈ అప్‌డేట్‌ను పార్ట్1కి ఎలా అయితే ఇచ్చారో ఈ సినిమాకు కూడ అలాగే ప్లాన్‌చేస్తున్నారని తెలిసింది.. కాగా గతంలో పుష్ప ఫస్ట్‌లుక్‌ను ఏప్రిల్‌లో బన్నీ బర్త్‌డేకానుకగా రిలీజ్ చేశారు. ఇపుడు పుష్ప2 కు కూడ మేకర్స్ ఇలాగే ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.. మళ్లీ అల్లు అర్జున్ బర్త్‌డేకు ఆ స్పెషల్ ట్రీట్ ఉండనుందని సమాచారం.. దీపిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది

# ‘సార్’కు కొనసాగుతున్న విశేష స్పందన

వెర్సటైల్ హీరో ధనుష్ హీరోగా సంయుక్తామీనన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం సార్.. శ్రీకర స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంస్థలపై తెరకెక్కిన ఈ యాక్షన్ మూవీ సార్.. ఈ మూవీలో ధనుష్ పవర్‌ఫుల్ రోల్ చేశారు. ఇతర పాత్రల్లో సాయికుమార్, సముద్రఖని, హైపర్ ఆది, తనికెళ్ల బరణి నటించారు. .ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. ద్విభాషా చిత్రంగా తెరకెక్కి తమిళ, తెలుగు భాషల్లో సార్ చిత్రం శుక్రవారం భారీగా విడుదలై బ్లాక్‌బస్టర్



హిట్ అందుకుంది.. తమిళనాడు, తెలుగు రాష్ట్రాలోన మంచి స్పందనతో కొనసాగుతోంది. ముఖ్యం గా యువతతోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి సార్ చిత్రానికి మంచి స్పందన వస్తోందని మేకర్స్ తెలిపారు. వీకెండ్ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఈ మూవీకి థియేటర్స్‌ను పెంచినట్టు తెలిసింది.. మొత్తంగా తమ సినిమాకు అందరి నుంచి ఇంత భారీ స్పందన లభిస్తుండటంతో యూనిట్ సంతోషం వ్యక్తంచేస్తోంది.

# రూ.1000 కోట్ల దిశగా ‘పఠాన్’ !

బాలీవుడ్ సెన్సే షనల్ బ్లాక్‌బస్టర్ మూవీ ‘పఠాన్’.. ఇపుడు హిందీతోపాటు ప్రపంచ వ్యాప్తంగా కూడ బాలీవుడ్ సత్తా చాటుకుంటోంది.. బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖానన హీరోగా, దీపికా పడుకొనే హీరోయిన్‌గా ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. ఈ యాక్షన్‌ఎమోషనల్ ఎంటర్‌టైనర్ షారూఖ్ జీవితంలో ఓ రికార్డు బ్రేకింగ్ కంబ్యాక్‌గా నిలవటమే కాకుండా నార్త్ బెల్ట్‌లో ఆల్‌టైం రికార్డు హైయ్యస్ట్ గ్రాసర్‌గా దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. అంతేకాకుండా ప్రధానంగా హిందీలో వసూళ్లతోనే ఏకంగా 1000 కోట్ల గ్రాస్



దిశగా ఈచిత్రం ఇపుడు దూసుకెళుతోందని బాలీవుడ్ మరో సెన్సే షన్ విజయాన్ని నమోదు చేసుకుంది.. కాగా వీకెండ్స్‌లో అదరగొడుతున్న ఈ మూవీ ఈవారాంతానికి ఆల్‌మోస్ట్‌గా 1000 కోట్ల దగ్గరకు వచ్చేసిందని అంటున్నారు . దీంతో ఈచిత్రం నెక్స్ట్ వీక్ నాటికి ష్యూర్‌షాట్‌గా ఈ మార్క్‌ను అందుకుంటుందని అంటున్నారు. ఇండియన్ సిఇమా వద్ద మరో1000 కోట్ల సినిమాగా ఇది నిలవబోతోందని తెలిసింది. ఇదిలా ఉండగా ఈచిత్రం టాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కూడ ఓ సాలిడ్ క్యామియోలో కన్పించారు.

# నందమూరి ఫ్యామిలీలో మరో బెస్ట్‌యాక్టర్

## ఒకేసారి 9సినిమాలు మొదలుపెట్టి వరల్డ్‌రికార్డు



టాలీవుడ్ యువ నటుడు నందమూరి తారకరత్న(39) మృతితో ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది.. తన తొలిచిత్రాన్ని ఏకంగా దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో చేసే అవకాశాన్ని ఆయన అందిపుచుకున్నారు. అంతేకాదు ఏకంగా 9 చిత్రాలను ఒకే సారి షూటింగ్ ప్రారంభించి చలనచిత్ర చరిత్రలో రికార్డు సృష్టించారు..ఆయన తొలి చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యిం ది. ఈ చిత్రానికి మ్యూజిక్ ఆల్బమ్ ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా వస్తోంది. అంతేకాదు ఆయన తన కెరీర్‌లో ఏకధాటిగా హీరోగా పలు చిత్రాలు చేశారు. అయితే కమర్షియల్‌గా సక్సెస్‌కాలేకపోయినా ఆయన్ని నటుడుగా తీర్చిదిద్దాయి.. నటుడిగా ఆయన తనలోని డిఫరెంట్ యాంగిల్స్‌ను తారకరత్న పరిచయం చేశారు.. రవిబాబు తెరకెక్కించిన ‘అమరావతి’ సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో అద్యంతం తారకరత్న మెప్పించారు. ఆయన పెర్ఫామెన్స్‌కువిమర్శకుల ప్రశంసలు కూడ లభించాయి. అంతేకాదు మంచి ఇంటెన్సివ్ యాక్టర్ తారకర్నతలో ఉన్నాడని కితాబు అందు

### టాలీవుడ్‌లో తారకరత్న జ్ఞాపకాలు





కున్నారు.. ఈసినిమాతో ఆయన ఏకంగా ఉత్తమ నటుడిగా నంది అవార్డును కూడ అందుకున్నారు. ఇక రాజా చెయ్యివేస్తే అనే సినిమాలో పూర్తిస్థాయి విలన్‌గా నటించారు. అంతేకాదు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, విలన్‌గా అన్నిరకాల పాత్రలు చేశారు. అంతేకాదు గత ఏడాది డిజిటల్ ఎంట్రీ గా 9 అవర్స్ అనే వెబ్‌సిరీస్‌లో నటించారు. ఎస్5 నోఎగ్జిట్ అనే మూవీ చేశారు. ఈసినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది..నందమూరి ఫ్యామిలీ నుంచి మరో బెస్ట్ యాక్టర్ అనే గుర్తింపును తారకరత్న తన






సినిమాల ద్వారా సంపాదించుకున్నారు. సుదీర్ఘకాలం నటుడిగా ఆయన తన ప్రయాణం చూడకుండానే కన్నుమూయటం ఇండస్ట్రీలో, అభిమానుల్లో దిగ్భ్రాంతి నెలకొంది. 2001లో ఒకేసారి 9సినిమాలు మొదలుపెట్టి వరల్డ్‌రికార్డు క్రియేట్‌చేసిన నందమూరి తారకరత్న 1983 ఫిబ్రవరి 22న చెన్నైలో జన్మించారు. విశ్వవిఖ్యాత సార్వభౌమ నందమూరి తారకరామా రావు కుమారుడు మోహనకృష్ణ సీత దంపతులకు తారక రత్న ఒక్కగానొక్క కుమారుడు.. ఏడవ తరగతి వరకు చెన్నై లోనే విద్యను సాగిం చారు.. ఆ తర్వాత హైదరాబాద్ జూబ్లి హిల్స్‌లోని భారతీయ విద్యాభవన్‌లో హైస్కూల్ విద్యను అభ్య సించారు. గుంటూరు విజ్ఞాన్ కళాశాలలో ఇంటర్, హైద రాబాద్ విజ్ఞాన్ ఇంజనీ రింగ్ కళాశాలో బిటెక్ పూర్తిచేశారు. అలేఖ్యతో వివాహం తర్వాత ఇద్దరు కుమార్తెలు ఒక కమారుడు ఉన్నారు. ఆయన నటించిన చిత్రాలు ‘ఒకటో నెంబరు కుర్రాడు’, యువరత్న, తారక్, భద్రాద్రి రాముడు, అమరావతి, వెంక టాద్రి, ముక్కంటి, నందీశ్వరుడు, విజేత, ఎదురులేని అలగ్జాం డర్, చూడాలని చెప్పాలని. మహాభర్త సిరియాల, కాకతీయుడు, ఎవరు, మనమంతా, రాజా చెయ్యి వేస్తే, కయ్యూంభాయ్, దేవినేని, సారధి, ఎస్5 నో ఎగ్జిట్, వీటితోపాటు 9 అవర్స్ అనే వెబ్‌సిరీస్‌కూడ చేశారు. 2009లో అమరావతి చిత్రంతో ఉత్తమ ప్రతినాయకుడిగా నంది పురస్కారాన్ని అందుకున్నారు.

# ప్రభాస్-మారుతి మూవీ ...





పాన్‌ఇండియా స్టార్‌హీరో ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రంల్లో ఆల్‌రెడీ సెట్స్ మీద ఉన్న చిత్రాల్లో దర్శకుడు మారుతితో చేస్తున్న ఆసక్తికర చిత్రం కూడ ఉంది. ఓ హారర్, కామెడీ థ్రిల్లర్‌గా ప్రభాస్‌ను కంప్లీట్ డిఫరెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ వస్తున్న ఈసినిమా షూటింగ్ దాదాపు పూర్తి అయ్యింది.. అయితే రీసెంట్‌గా ప్రభాస్ హెల్త్‌సమస్యతోకొద్దిగా షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చారు. కాగా ఈచిత్రాన్ని వచ్చేవారం ప్రభాస్ మళ్లీ రీస్టార్ట్‌చేయనున్నట్టు టాక్ విన్పిస్తోంది. ఈ షూటింగ్ లో ప్రభాస్‌తోపాటు హీరోయిన్ మాళవిక మోహనన్ కూడ జాయిన్ కానున్నట్టు తెలిసింది. ఈ జంటను ఆన్‌స్క్రీన్‌పై చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎన్నికలు

# నూతన అధ్యక్షుడిగా దామోదరప్రసాద్



నిర్మాతల మండలి అధ్యక్షునిగా దామోదర ప్రసాద్ విజయం సాధించారు. 339 ఓట్ల ఆధిక్యంతో ప్రత్యర్థి ప్యానల్ అభ్యర్థి జెమిని కిరణ్‌పై దామోదర ప్రసాద్ విజయం సాధిం చారు. 315 ఓట్లతో జెమినీ కిరణ్ తన ప్రత్యర్థికి పోటాపోటీగా నిలిచారు.. ఈ హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కిప్రోగ్రెస్సివ్ నిర్మాతల గిల్డ్‌కు చెందిన దిల్‌రాజు బృందం అండడగా నిలవగా, కేవలం 24 ఓట్ల తేడాతో దామోదర ప్రసాద్ గెలుపొందారు. జెమిని కిరణ్‌కు మాజీ అధ్యక్షుడు సి.కల్యాణ్ బృందం అండగా నిలిచింది. ఉపధ్యక్షత పదవికి సుప్రియ,అశోక్‌లు ఏకగ్రీవం అయ్యారు. ట్రెజరర్‌గా రామసత్యనారాయణ విజయం సాధించారు. గౌరవసెక్రటరీగా ప్రసన్న కుమార్ గెలుపొందారు. 362 ఓట్లతో వైవిఎస్‌చౌదరి విజయం సాధించారు. జాయింట్ సెక్రటరీలుగా భారత్ చౌదరి, చిన్న నిర్మాతల సంఘం అధ్యక్షుడిగా కొనసాగిన నట్టికుమార్ 247 ఓట్లతో విజయం సాధించారు. ఈసి మెంబర్స్‌గా దిల్‌రాజు , దానయ్య, రవి కిశోర్, యలమంచిలి రవి, పద్మిని, బెక్కం వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, గోపీనాథ్ ఆచంట, మధుసూధన్‌రెడ్డి, కేశవరావు, శ్రీనివాస్ వజ్జ, అభిషేక్ అగర్వాల్ , కృష్ణతోట, రామకృష్ణ గౌడ్, కిశోర్ పూసల విజయం సాధించారు..

# సిసిఎల్‌లో అఖిల్ మాస్ ఇన్నింగ్స్



సినిమా క్రికెట్ మ్యాచ్‌లో సిసిఎల్ కు ప్రత్యేకత ఉంది.. తాజాగా ఈ లీగ్ మ్యాచ్‌లో రీసెంట్‌గా మన ఇండియన్ సినిమా వద్ద ఉన్న అన్ని సినిమా ఇండస్ట్రీల నుంచి టీంలు మ్యాచ్‌లు స్టార్ట్ అయ్యిం ది. కాగా ఆదివారం టాలీవుడ్ నుంచి తెలుగు వారియర్స్, కేరళ స్ట్రైకర్స్ మధ్య మ్యాచ్ ప్రారంభమైంది.. ఈ మ్యాచ్‌లో మన టాలీవుడన జట్టు సారధి అఖిల్ మాసివ్ ఇన్నంగ్స్‌తో ఒక్కొక్కరికి మైండ్ బ్లాక్ చేశారు. ఓపెనర్‌గా దిగిన ఆయన ప్రిన్స్‌తో కలిసి భారీ పార్టనర్ షిప్ అందించారు. ఆయన కేవలం 30 బాల్స్‌లో 91 పరుగులతో సెన్సే షనల్ రికార్డు చేశారు.. దీంతోబాలీవుడ్ మూవీ లవర్స్, అక్కినేని అభిమానుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ‘మిరపకాయ్’ సరికొత్త రీరిలీజ్ డేట్

మాస్ మహారాజా రవితేజ నటించిన సూపర్‌హిట్ చిత్రం ‘మిరపకాయ్’ ఈనెల 26న రీరిలీజ్ కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. హరీశ్‌శంకర్ దర్శకత్వం వహించిన ఈచిత్రం ఫిబ్రవరి 24న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆదివారం మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో రిచా గంగోపాధ్యాయ, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. థమన్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.



# మాయిశ్చరైజర్ ఏది మంచిది ?



**మార్కెట్‌లో ఎన్నో బ్రాండ్లు. వాటిల్లో ఏది ఎంచుకోవాలన్న సందేహమా? నిపుణుల సూచనలివిగో !**

- ఏది ఎంచుకోవాలో తెలుసుకునే ముందు వాటిలో ఏవి ఉండకూడదో చూసుకోమంటారు నిపుణులు. మాయిశ్చరైజర్ ఏదైనా.. కృత్రిమ సువాసనలు, స్టెరాయిడ్‌లు, యూరియా, మినరల్ ఆయిల్స్, పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్ వంటి రసాయనాలు లేకుండా చూసుకోవడం ప్రధానం.
- పొడి చర్మం ఉన్న వారికి ఎక్కువ తేమ కావాలి. వీరు ఆయింట్‌మెంట్ తరహా క్రీములను ఎంచుకోవడం మేలు. హైలురోనిక్ యాసిడ్, డైమెథికాన్, గ్లిజరిన్, ప్రొటీన్లు ఉన్నవి మంచివి. నీటి ఆధారితమైనవి జిడ్డు చర్మం వారికి సరిపడతాయి. ఆల్ఫాహైడ్రాక్సి యాసిడ్‌లు, సెరామిడ్‌లున్న నాన్ కమెడోజెనిక్ రకాలు వీళ్లకి సరైనవి.

సాధారణ చర్మం ఉన్నవారు మరీ జిడ్డు, మరీ నీళ్ల తరహా కాని లోషన్లను వాడొచ్చు. ఏ తరహా చర్మమైనా క్రీముల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండేలా చూసుకుంటే చర్మం ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంది.

- ఉదయమైతే ఎస్‌పిఎఫ్ ఉన్నదీ, రాత్రి అయితే యాంటీ ఏజింగ్ గుణాలున్నవీ ఎంచుకుంటే మేలు. అలాగే తేమకే పరిమితం కాకుండా ప్రత్యేక అవసరాలు తీరేలా ఉందో లేదో చెక్ చేసుకోవడమూ ముఖ్యమే. ఉదాహరణకు మొటిమలు, చర్మం నిర్జీవంగా మారడం వంటి సమస్యలకు చెక్ పెట్టేలాంటివి కొనాలి. ఇతర చర్మ సమస్యలేమైనా ఉంటే మాత్రం వైద్యుల సలహా ప్రకారమే వాడాలి. ❑

# పచ్చళ్లతో మహిళలకు మరింత ఉపాధి

**ఇంట్లో భార్య చదువుకుంటాననంటే అర్థం చేసుకుని ఆమెకు అండగా నిలిచే మగవాళ్ల గురించి వింటూనే ఉంటాం. అయితే ఈ కథ కాస్త రివర్స్! పేద కుటుంబం నుంచి వచ్చి భర్త చదువుకోసం పచ్చళ్లు అమ్మి.. వ్యాపారవేత్తగా ఎదిగిన గిరిజన మహిళ ఆమని గెలుపు గూర్తి తెలుసుకుందాం..**



మాది ప్రకాశం జిల్లా, సింగరాయకొండ. గిరిజన కుటుంబం. నా చిన్నప్పుడే అమ్మ చనిపోతే, అమ్మమ్మ పెంచింది. పదో తరగతి కాగానే పెళ్లైంది. మావారు పరమేశ్వరరావు పెట్రోలు బంకులో పనిచేసేవారు. అత్తయ్య, నేను కట్టెలు కొట్టి అమ్మేవాళ్లం. ఇంట్లో ఇంతమంది కష్టపడ్డా ఆ సంపాదన ఏ మూలకీ వచ్చేది కాదు. దాంతో డ్వాక్రా సంఘంలో చేరా. వాళ్లు రూ.1,500 రుణమిచ్చారు. ఏం చేయాలా అని ఆలోచించా. చాలామంది పట్నం నుంచి పచ్చళ్లు తెచ్చుకోవడం చూసి, దాన్నే వ్యాపారంగా ప్రారంభించా. అత్తయ్యతో చిన్న కిరాణాకొట్టు పెట్టించి, అందులో పచ్చళ్లు చేసి ఉంచేదాన్ని. చాలామంది మా పచ్చళ్లు కొనడానికి వెనుకాడారు. వీళ్లేం చేస్తారులే అన్నట్టు చిన్నచూపు చూసేవారు. రూ.10 ప్యాకెట్లు తయారుచేసి అందరికీ పంచి.. నచ్చితే డబ్బులిమ్మని చెప్పి వచ్చేశా. నాలుగురోజుల తర్వాత వెళ్తే అందరూ నా కోసమే ఎదురు చూస్తున్నారు. 'పచ్చళ్లు బాగున్నా'యన్నారు. నా పెట్టుబడి నాకొచ్చేసింది. నెలలోపే అప్పు కూడా తీర్చేశా. నెమ్మదిగా పచ్చళ్ల అమ్మకాలు పెరిగాయి. ఇంట్లో ఎంతోకొంత జరుగుబాటు ఉంది కదాని ఆయన బిఇడి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తే మా జీవితాలు బాగుపడతాయని సరే అన్నా. కానీ అదంత తేలిక్కాదని కొన్నిరోజులకే అర్థమైంది.

**అరికాళ్లు బొబ్బలెక్కాయి....** మండుటెండలో.. 25 కేజీల పచ్చళ్లను నెత్తిమీద మోసుకుంటూ అమ్మకానికి వెళ్లా. చెప్పులేక ఎండకి అరికాళ్లు బొబ్బలెక్కాయి. పైగా ఏడోనెల గర్భవతిని. అలసిపోయి బాధతో ఒక చోట కూలబడి బోరున ఏడ్చా. వాటిని అమ్మితే కానీ మావారికి ఫీజు కట్టలేనన్న విషయం గుర్తుకురాగానే తిరిగి పచ్చళ్ల బుట్ట నెత్తిన పెట్టుకున్నా. రేషన్ బియ్యం తినేవాళ్లం. వర్షానికి ఇల్లంతా కారుతూనే ఉండేది. కూర్చోడానికి జాగా ఉండేదికాదు. ఇలాంటి పేదరికంలో నా బిడ్డ పెరగకూడదనుకున్నా. అప్పుడే నా పట్టుదల పెరిగింది. బాబు పుట్టాక వాడిని అత్తయ్యకు అప్పగించి.. చిన్నచిన్న హోటల్స్‌కూ పచ్చళ్లు ఇచ్చేదాన్ని ఈలోగా మావారి చదువు పూర్తయ్యి కాంట్రిక్ట్ పద్ధతిలో రూ.1200 జీతానికి టీచర్‌గా చేరారు. అది చాలా చిన్న మొత్తం. అందుకే డ్వాక్రాలో ఈసారి రూ.25వేలు రుణాన్ని తీసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేశా. 2002లో 'అమృత పచ్చళ్లు' ప్రారంభించా. ఇంతలో మరో బాబు పుట్టాడు. మా ఉత్పత్తుల గురించి డిఆర్‌డిఎ అధికారులకు తెలిసి, హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్‌కు ఆహ్వానించారు. టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూనే రూ.లక్ష పెట్టుబడితో పచ్చళ్లు చేసి తీసుకెళ్లా. పోటీపడి మరీ కొన్నారు. అలా పెద్ద ఆర్డర్లు మొదలయ్యాయి. అప్పట్నుంచీ ఢిల్లీ, చైన్నై, బెంగళూరు. తెలంగాణ, ఆంధ్ర ఇలా దేశవ్యాప్తంగా ప్రదర్శనలకెళుతూనే ఉన్నా. ప్రస్తుతం 30 రకాల శాకాహార, 10 రకాల మాంసాహార పచ్చళ్లు చేస్తున్నాం. కారప్పొడులు సహా 60పైగా ఉత్పత్తులూ అమ్ముతున్నా. కొవిడ్ సమయంలో రూ.3 లక్షల విలువ చేసే ఆహార ఉత్పత్తులను మా చుట్టుపక్కల గ్రామాల్లో గిరిజన కుటుంబాలకూ ఉచితంగా ఇచ్చా. లాక్‌డౌన్ వల్ల సరకు అమ్ముడుపోక రూ.20 లక్షలు నష్టమొచ్చింది. అయినా డీలాపడలేదు. ఆన్‌లైన్ మార్కెటింగ్ ప్రారంభించి అమెరికా, జర్మనీ, యుకె, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నా. రూ.80-90 లక్షల వార్షికాదాయం వస్తోంది. 20మంది మహిళలకు ఉపాధినిస్తున్నా. అన్నట్టు ఆయనిప్పుడు పర్మినెంట్ టీచర్ అయ్యారు. ❑

# ఒంటరిగా పెంచాల్సివస్తే..



**తల్లిదండ్రులు విడిగా ఉన్నప్పుడు ఎవరో ఒకరు పిల్లలను బాధ్యతగా తీసుకోకపోతే వాళ్లు డ్రాప్ అవుట్స్ అయ్యే అవకాశాలున్నాయి. అలాగే పలురకాల శారీరక, మానసిక అనారోగ్యాలబారిన పడే ప్రమాదమూ ఉంది. అయితే వీటన్నింటినీ అధిగమించి ఒంటరిగానైనా చిన్నారులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దొచ్చంటున్నారు మానసిక నిపుణులు.**

అమ్మానాన్న విడిపోవడం లేదా ఇరువురిలో ఎవరో ఒకరు చనిపోతే.. వాళ్లల్లో మిగిలిన ఆ ఒక్కరూ ఒంటరిగానే పిల్లల బాధ్యత సంపూర్ణంగా తీసుకోవాలి. ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనే ధైర్యంతో పిల్లలను పెంచగలిగితే ఆ చిన్నారులు బలమైన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులుగా ఎదుగుతారు.

**ప్రయత్నించాలి..** ఒంటరిగా పిల్లలను పెంచాల్సి వచ్చినప్పుడు ఎదురయ్యే సమస్యలకూ పరిష్కరించుకోగలగాలి. చిన్నారులకు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, సామాజికపరమైన ఒత్తిడి వంటి ఛాలెంజ్‌లను తట్టుకొని నిలబడాలి. తనకోసం, తన పిల్లల కోసం వీటన్నింటినీ పరిష్కరించుకోవడానికి సానుకూలతగా ఆలోచించాలి. భర్త లేదా భార్య తన నుంచి దూరంగా లేక శాశ్వతంగా దూరమైనప్పుడు మానసిక ఆందోళన, ఒత్తిడి, కుంగుబాటు, కోపం, స్వీయసానుభూతి మొదలవుతాయి. వీటన్నింటినీ దూరం చేసుకోగలగాలి. ఉద్యోగం, క్షణం తీరికలేకుండా పనిచేయడం, తమ పిల్లల సంరక్షణపై శ్రద్ధచూపించడం, జీవితాన్ని సమన్వయం చేసుకోవడం వంటివి సాధన చేయాలి.

**అంకితభావంతో..** తల్లిదండ్రుల వద్ద సంతోషంగా పెరగాల్సిన పిల్లలు అలా అమ్మ లేదా నాన్న వద్ద మాత్రమే ఎదగాల్సి రావడం ఆ చిన్నారుల్లోనూ ఒత్తిడిని కలిగిస్తుంది. కొందరు కుంగుబాటుకూ గురవుతారు. ఇలా జరగకుండా ఉండాలంటే.. పిల్లలను మరింత ప్రేమించాలి. వారు చేస్సే ప్రతి విషయాన్నీ సహనంగా వినడం, వారి సమస్యలను విని పరిష్కరించడానికి ప్రయత్నించడంవంటివి చేయాలి. చదువులో వెనుకబడినా కృషితో తిరిగి వారిని మంచి మార్గంలోకి మళ్లించాలి. కోప్పడటం, ఇతర పిల్లలతో పోల్చడం, దండించడం, దూషించడం వంటివి చేయకూడదు. వారిపట్ల సున్నితంగా ప్రవర్తించాలి. ఇలా మరింత ప్రేమ, గౌరవాన్ని అందించ గలిగితే చాలు. తమకోసం అమ్మ లేదా నాన్న ఉన్నారనే భరోసా వారికి కలిగి చదువులో, జీవితంలో ఉత్సాహంగా ముందడుగు వేస్తారు. ❑

# టూర్ ప్లాన్ చేసేయండి..



**మొన్నేగా పండక్కి వెళ్లొచ్చా మంటారా? ఇంట్లో వాళ్లంతా ఆనందించారు సరే! మరి మన సంగతో? ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు, అతథుల హడావుడితో బాగా అలసిపోయాం. తిరిగి రోజువారీ పనులు రానే వచ్చాయి. పైగా పిల్లల పరీక్షలూ దగ్గర పడుతున్నాయి. వీటన్నింటి నుంచీ వాళ్లనీ, సిద్ధం చేయాలంటే ఒక టూర్ తప్పనిసరే!**

- ఆహ్లాదభరితంగా సాగే ప్రాంతాన్ని ఎంచుకుంటే ఇంట్లో పిల్లలు, పెద్దలు అందరూ ఆస్వాదించగలుగుతారు. దూరప్రాంతాలకు ప్రయాణం చేయటం కూడా సరదాగా అనిపిస్తుంది. ట్రావెలింగ్‌లో ఎన్నో కొత్త అనుభవాలను పోగుచేసుకోవచ్చు.
- కొండలు, నదులు, ప్రకృతి బడిలో గడిపేలా చూసుకుంటే మీతోపాటు పిల్లల్లో గూడుకట్టుకున్న ఒత్తిడి దూరమవుతుంది. పిల్లల వయసును బట్టి, ఆటలు, మెదడుకు మేత పెట్టేలా, ఆనందాన్ని నింపేలా కొత్తగా ప్రయత్నించే అవకాశమున్నది చూసుకుంటే వాళ్లూ ఆస్వాదించగలుగుతారు.
- అక్కడికెళ్లినా మీమీదే భారం పడేలా ఉంటే వెళ్లకపోవడమే మేలు. కాబట్టి, పెద్దవాళ్లని చూసుకోవడం, వట మీరే చేయడం లాంటి పనులుండొద్దు. మరీ పెద్దవాళ్లయితే వాళ్లు సేదతీరేలా ఉండే ప్రాంతాలను ఎంచుకోవాలి. ఖర్చు భయముంటే బడ్జెట్‌లోనే పూర్తిచేయగల ప్రదేశాలను ఎంచుకుంటే సరి.
- ప్రాంతాన్ని ఎంచుకోవడానికి ముందే ఖర్చులు ఎలా ఉంటాయో, అసలు మీ బడ్జెట్ ఎంత, ఏఏ ప్రదేశాలు చూడాలనుకుంటున్నారో ముందే ప్రణాళిక వేసుకుంటే తర్వాత తేలికగా ఉంటుంది. కొద్ది బరువుతో, స్మార్ట్‌గా ప్లాన్ చేసుకుంటే తక్కువ ఖర్చుతో.. బోలెడు ఉల్లాసాన్ని మూటగట్టుకోవచ్చు. ❑

# చిలగడదుంపల పూరీ



**కావలసినవి :** చిలగడ దుంపలు-2 (కుకర్‌లో మెత్తగా ఉడికించుకుని, పైతొక్కతొలగించి, గుజ్జులా చేసుకోవాలి). గోధుమపిండి-2 కప్పులు, గోరువెచ్చని నీళ్లు-సరిపడా, మైదాపిండి-1 టేబుల్ స్పూన్, కొత్తిమీర తురుము-2 టేబుల్ స్పూన్, కొత్తిమీర తురుము-2 టేబుల్ స్పూన్లు, కారం-1 టీస్పూన్, పసుపు-1 టీస్పూన్, పసుపు-చిటికెడు, గరం మసాలా-1 టీ స్పూన్, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో చిలగడదుంప గుజ్జు, గోధుమ పిండి, మైదాపిండి, కొత్తిమీర తురుము, గరం మసాలా, ఉప్పు, కారం, పసుపు, అరటీస్పూన్ నూనె వేసుకోవాలి. సరిపడా గోరుపెచ్చని నీళ్లతో ముద్దలా చేసుకోవాలి. 20 నిమిషాలు పక్కన పెట్టుకుని నూనె అప్లై చేసుకుంటూ చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. తర్వాత కళాయిలో నూనె కాగించి దోరగా వేయించుకోవాలి. ❑

# ఆ నొప్పికి పసుపు పాల మంత్రం



**పాలల్లో పసుపు వేసి కాచి తాగితే మంచి ఔషధం లాగా పనిచేస్తుంది. గోల్డెన్ మిల్క్‌గానూ పిలిచే దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే రోగ నిరోధక పెరుగుతుంది.**

- బరువు తగ్గటానికి అనేక వ్యాయామాలు చేస్తాం. వాటితో పాటు పసుపు పాలు కూడా తీసుకుంటే తొందరగా అనుకున్న ఫలితం పొందొచ్చు. గోరువెచ్చని పసుపుపాలను రోజూ రాత్రి వేళ తాగితే చక్కగా నిద్ర పడుతుంది. ఒత్తిడి అదుపులో ఉంటుంది.
- మెనోపాజ్ దశలో క్యాల్షియం తగ్గటం వల్ల కీళ్లనొప్పులు అధికంగా బాధిస్తాయి. అలాంటి సమ యంలో క్రమం తప్పకుండా రోజూ ఓ గ్లాసు పసుపుపాలు తీసుకుంటే కీళ్లనొప్పులు దరిచేరవు. ఈ పాలల్లో ఉండే సుగుణాలు రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను అదుపులో ఉంచుతాయి.
- పసుపు పాలల్లో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి గ్యాస్ట్రిక్ సమస్యలకు స్వస్తి చేస్తాయి.
- ఈ బంగారు పాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ప్రొటీన్, మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లూ శరీరానికి తక్షణ శక్తినిస్తాయి. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ కారక కణాలను వృద్ధి చెందకుండా చేస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను అదుపులో ఉంచి నెలసరిని క్రమబద్ధం చేస్తాయి.

**కాచేద్దాం...** గ్లాసు పాలల్లో అరచెంచా పసుపు వేసి తక్కువ మంట మీద పొంగు వచ్చే వరకూ మరిగించాలి. మార్కెట్లో దొరికే పసుపు కంటే మనం ఇంట్లో పసుపు కొమ్ములతో చేసుకున్నదైతే ఇంకా మంచిది. దీంట్లో తీపి కోసం పంచదారకు బదులుగా బెల్లం లేదా తేనె ఉపయోగిస్తే ఇంకా మేలు.

1. నెలసరి నొప్పులు తగ్గాలంటే.. రోజూ గ్లాసు పసుపు పాలను తాగి చూడండి. ఫలితం కనిపించడమే కాదు. అనేక అనారోగ్య సమస్యలూ దూరమవుతాయి. ❑

# శివతాండవమంటే ?



యావత్ విశ్వానికి లయకారకుడు పరమేశ్వరుడు. శివ అంటే సంతోషం లేదా శుభకరం ఓం. శివ అనే పదాలకు అర్థం ఒకటే. మాండుక్య ఉపనిషత్‌లో శాంతమ్ శివమ్ అద్వైతం అని ఉంది. దేశంలో శివారాధన వేల సంవత్సరాలుగా పరంపరగా కొనసాగుతోంది. శివుడిని లింగ రూపంలో ఎక్కువగా చూస్తుంటాం. శైవ సంప్రదాయంలో శివునికి 25 కంటే ఎక్కువ రూపాలు ఉన్నాయని తెలుస్తోంది. పరమేశ్వరుడు ఎర్రటి శిరోజాలతో హిమాద్రిపై చేసే నృత్యమే శివతాండవం. శివుని డమరుకం నుంచి వెలువడ్డ శబ్దాలే భాషగా మారిందంటుంది సనాతనధర్మం. శివతాండవంలో ఉదయించే సూర్యుడు, సముద్రపు ఘోష, గ్రహాల భ్రమణం, ప్రళయకాల ఉరుములు, మెరుపుల ధ్వనులుంటాయి. ఆయనకున్న నాలుగు చేతులు నాలుగు దిక్కులను సూచిస్తాయి. భగవంతుడు సర్వాతర్యామి. భగవంతుని చేతులలో ఒక దానిలో డమరుకం ఉంటుంది. దీని ద్వారా నాదం వెలువడుతుంది. అందుకే తత్వశాస్త్రంలో ఉమాపతిని నాద బ్రాహ్మణ అంటారు. మరోచేయి అర్ధచంద్రముద్రలో కనిపిస్తూ అగ్నిని కలిగివుటంఉది. అగ్ని అన్నింటిని దహించివేస్తుంది. మరో చేయి అభయముద్రలో ఉంటుంది. సమస్త ప్రాణకోటికి అభయాన్నిస్తుంది. మరో చేయి స్వామి పాదాలను సూచిస్తుంది. ఆయన చరణాలు నమ్ముకుంటే చాలు రక్షణ లభిస్తుంది. శివతాండవం లోక సంక్షేమాన్ని కోరి చేసే నాట్యం. కాల్పనిక మాయలో ఉన్న మన జీవితాలను విముక్తి చేస్తుంది. ఆ నృత్యంతో అంధకారంతోపాటు లోక కంటక శక్తులు నశిస్తాయి. ప్రాణులు జ్ఞానశుద్ధి సాధించాలంటే చుట్టూ ఉన్న అజ్ఞానం నశించాలి. అందుకే ఆ పరమేశ్వరుని తాండవంతో చీకట్లు తొలగిపోతాయి. ❑

ఆధ్యాత్మికం

# పక్కాగా పొదుపు పద్ధతులు



**అబ్బాయిలతో సమానంగా ఉద్యోగాలు సంపాదించుకోవడమే కాదు.. జీతాలూ అందుకుంటున్నారు నేటితరం అమ్మాయిలు. కానీ, ఆడపిల్లలకి మనీ మనీ మేజేజ్‌మెంట్ తెలియదన్న అపవాదుని దూరం చేసుకోవాలంటే.. మొదటి జీతం తీసుకున్నప్పటి నుంచే పక్కాగా పొదుపు పద్ధతులు పాటించాలి. అందుకోసమే ఈ సూచనలు..**

- మెచ్చే కానుకలే కానీ.. మొదటి జీతంతో ఇంట్లో వాళ్లకి బహుమతులు, ప్రేమించే వారికి మన గుర్తుగా ఏదో ఒక వస్తువూ కొనాలనుకుంటాం. అయితే, అవన్నీ ఖరీదైనవే అయ్యి ఉండాలనేం లేదు. మీ బడ్జెట్‌లో కొంత మొత్తాన్ని మాత్రమే ఇందుకు ఖర్చు చేయండి. రాయితీల ద్వారా, నోకాస్ట్ ఈఎమ్‌ఐ పద్ధతుల్లో కొనగలిగేవి ఉంటే ప్రయత్నించండి. అప్పుడు ఒకేసారి భారం నెత్తిన పడదు.
- బడ్జెట్ వేశారా.. మొదటి నెల జీతాన్ని ఎలాగూ మనం ఖర్చు పెట్టలేదు కదా ఇప్పుడైనా మన అవసరాలు తీర్చుకుందాం అని అవసరం ఉన్నవీ, లేనివీ అన్నీ కొనేస్తారు. అలా కాకుండా అత్యవసరమైన వస్తువులే కొనుక్కొని మిగిలిన వాటిని వాయిదా వేస్తేసరి. తర్వాత వాటిని ప్రాధాన్యతా క్రమంలో కొనుక్కోవచ్చు. అయితే, వీటన్నింటికంటే ముందు మీ జీతానికో బడ్జెట్ వేయడం మరిచిపోవద్దు.
- ప్రణాళిలో... వచ్చే జీతం ఎంత? నిత్యా వసరాలు, ఇత రత్ర ఖర్చులు ఏముంటాయి? ఎంత పొదుపు చేయాలి.. వంటి వన్నీ పక్కాగా లెక్కలు వేసుకోవాలి. ఖర్చు పెట్టే ప్రతి రూపాయినీ పుస్తకంలో రాసుకోవాలి. అప్పుడే వృథా ఎంతో అర్థం అవుతుంది. మిగులూ, లోటు తెలుస్తాయి. జీతంలో ఖర్చులు పోగా కొంత భాగ అత్య వసరాలకూ, మిగలిన దాన్ని పెట్టుబడికీ కేటాయించుకోండి. మనం డబ్బును నిరుపయోగంగా అకౌంట్లోనో, బీరువాలోనో ఉంచడం మూలంగా ఉపయోగం ఏమీ ఉండదు. వాటిని పెట్టుబడిగా పెట్టినప్పుడు మాత్రమే అవి రెట్టింప వుతాయి. జీవితబీమాలు తీసుకోవటం వల్ల మన కుటుంబంలోని వారికీ భరోసా కల్పించొచ్చు. వీటన్నింటికీ జీతం అందుకున్న మొదటి నెల శ్రీకారం చుడితే.. తర్వాత నుంచి కొనసాగించ గలుగుతారు. క్రమంగా ఆర్థిక క్రమశిక్షణా అలవడుతుంది. ❑

## చెలి చిట్కా

కప్పు అడుగు భాగంలో టీమరకలు ఎండిపోతే.. కాస్త ఉప్పు చల్లి నీళ్లు పోసి నానబెడితే సరి. సులువుగా వదిలిపోతాయి.



## పుజారాకోసం హిట్‌మ్యాన్ వికెట్ త్యాగం!

**న్యూఢిల్లీ:** అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టులో పుజారాకోసం హిట్‌మ్యాన్ రోహిత్‌తన వికెట్ త్యాగంచేసాడు. ఇద్దరు సీనియర్లమధ్య సమన్వయ లోపం కారణంగా ఆస్ట్రేలియాకు అనుకోకుండానే కీలక వికెట్ రాబట్టింది. ఖునేమాన్‌వేసిన తర్వాతి ఓవర్‌లో సిక్స్ కొట్టిన రోహిత్ మరుసటి బంతికి రనౌట్ అయ్యాడు. ఆన్‌సైడ్ దిశగా షాట్ ఆడిన రోహిత్ ఒక పరుగు పూర్తిచేసాక రెండోపరుగు మొదలుపెట్టాడు. దీనితో



పుజారాకూడా పరిగెత్తుకుంటూరాగా కాసేపయ్యాక వద్దంటూ హిట్‌మ్యాన్ వారించాడు. ఈలోపే పుజారా దాదాపుగా పరుగును పూర్తిచేసాడు. వందో టెస్టు ఆడుతున్న పుజారాకోసం రోహిత్ తన వికెట్ త్యాగంచేసాడు. రనౌట్‌పరంగా తప్పు ఎవరిదన్న అంశం పక్కనపెడితే పుజారాకోసం రోహిత్ తన వికెట్‌నుత్యాగంచేసిన తీరు అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నిస్వార్థానికి మారుపేరు హిట్‌మ్యాన్ అని ఆతడి అభిమానులు అభినందనలతో ముంచెత్తారు. అందరూ రోహిత్‌లా త్యాగంచేయలేరని నెటిజన్లు ట్వీట్లు జోరందుకున్నాయి. వందో టెస్టు మ్యాచ్ ఏ క్రికెటర్‌కైనా స్పెషల్. ఇప్పటి వరకూ భారత్‌కు ఎన్నో విజయాలుఅందించిన పుజారా వందో టెస్టుమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లోపు పుజారా అసౌకర్యం ఫీలయ్యాడు. ఇది గుర్తించిన రోహిత్‌కుదురుకోడానికి టైమ్‌తీసుకో అంటూ సీనియర్‌కు సలహా ఇచ్చాడు. మరో ఎండ్‌తో తన దూకుడుగా ఆడుతూ ఆసీస్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. అదరపు పరుగుకోసం రోహిత్‌తో సమన్వయ లోపం తలెత్తేసమయానికి పుజారాకేవలం ఏడుపరుగులేచేసాడు. వందో టెస్టు పుజారాకు ఇబ్బందికరంగా ఉండవద్దన్న లక్ష్యంతో తనే పెవిలియన్‌చేరాడు. తిరిగి రెడు టెస్టుల్లో పుజారా ఫామ్‌లోకి రావడం ఎంతోముఖ్యం.

## సచిన్ రికార్డు బ్రేక్ చేసిన కింగ్‌కోహ్లీ!



**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డుసాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ముగిసిన రెండో టెస్టులో భారత్ జట్టు 115 పరుగుల ఛేదనకు దిగితే కోహ్లీ 31 బంతుల్లో 3ఫోర్లసాయంతో 20 పరుగులుచేసాడు. ఈక్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో 25వేలపరు గుల మైలురాయిని కూడా కోహ్లీ చేరాడు. క్రికెట్‌లో ఇప్పటివరకూ 25 వేల పరుగుల మార్కును కేవలం ఐదుగురు మాత్రమే అందుకోగా విరాట్ కోహ్లీ ఆరోప్లేయర్‌గా ఘనత సాధించాడు. సచిన్ టెండూల్కర్ అందరికంటే వేగంగా ఈ25వేల పరుగుల మార్క్‌ని అందుకున్న క్రికెటర్‌గా ఈరోజువరకూ రికార్డుల్లోఉండగాకోహ్లీ తాజాగా సచిన్‌ని వెనక్కినెట్టి టాప్‌లోకి వెళ్లాడు. కోహ్లీకేవలం 549ఇన్నింగ్స్‌లోనే 53.64 సగటుతో ఈ 25వేల పరుగులుసాధించాడు. సచిన్ తన సుదీర్ఘ కెరీర్‌లో 664 మ్యాచ్‌లుఆడి 48.52 సగటుతో 34,357పరుగులుచేసాడు. 25వేల పరుగుల మార్క్‌నివేగంగా అందుకున్న క్రికెటర్ల జాబితాలో కోహ్లీ, సచిన్ తర్వాత రిక్కీపాంటింగ్ 27483, జాక్వెస్ కలిస్ 25,534, కుమార సంగక్కర 28,016, మహేల జయవర్ధనే 25,957 టాప్ ఆరుగురిలో ఉన్నారు.



ఆట

## రెండోటెస్టులోనూ భారత్ విక్టరీ

### ఆరువికెట్ల తేడాతో ఆసీస్‌జట్టు ఓటమి

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రవీంద్రజడేజా

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న రెండో టెస్టులోను భారత్ జట్టు ఘనవిజయం అందుకుంది. స్థానిక అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఆదివారం ముగిసిన టెస్టు మ్యాచ్‌లో ఆల్‌రౌండర్‌ప్రదర్శన చూపించిన టీమిండియా ఆరువికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై సులువుగా గెలిచింది. దాంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2:0 ఆధిక్యంతో నిలవగా ఇక మూడో టెస్టుమ్యాచ్ ఇండోర్ వేదికగా మార్చి 1నుంచి ప్రారంభం కానుంది. గతవారం నాగ్‌పూర్ వేదికగా ముగిసిన తొలిటెస్టుమ్యాచ్‌కూడా మూడురోజుల్లోనే ముగిసింది.

భారత్ ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో మొదటి టెస్ట్ గెలిచింది. మూడుజులక్రితం ఆరంభించిన రెండో టెస్ట్‌మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ టీమ్ మొదటి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ కాగా తర్వాత భారత్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 262 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో ఒక్కపరుగు ఆధిక్యం అందుకున్న ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు రెండో ఇన్నింగ్స్‌లో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఓవరాల్‌గా 115 పరుగుల టార్గెట్ భారత్‌ముందు నిలిచింది. ఒకసెషన్‌లోనే భారత్ జట్టు లక్ష్యాన్ని ఛేదించేసింది. 115 పరుగుల ఛేదనలో కెప్టెన్ రోహిత్‌శర్మ 20 బంతుల్లోనే మూడు ఫోర్లు రెండు సిక్స్‌ల సాయంతో 31 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ కెఎల్‌రాహుల్ ఒకే ఒక్కపరుగుతో విఫలం అయ్యాడు. అలాగే విరాట్‌కోహ్లీ 20 పరుగులుచేసాడు.

31 బంతుల్లో మూడు ఫోర్లు సాధించాడు. శ్రేయస్ అయ్యర్ 12 పరుగులుచేసాడు. పది బంతుల్లో ఒకఫోర్, ఒకసిక్స్ సాధించాడు. గేర్ మార్చే పనిలో ఔట్ అయ్యారు. కానీ ఛతేశ్వర్‌పుజారా 31 పరుగులచేసి నాటౌట్‌గా నిలిచాడు. 74 బంతుల్లో నాలుగుఫోర్లు రాబట్టాడు. తెలుగు క్రికెటర్ కెఎస్‌భరత్ 23 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 22 బంతుల్లో మూడుఫోర్లు, ఒకసిక్స్ ఆతని ఖాతాలో వేసుకున్నాడు. మరో వికెట్ ఇవ్వకుండా భారత్ 118/2తో పూర్తిచేసింది. పుజారాకి ఇది 100వ టెస్ట్‌మ్యాచ్‌కాగా బౌండరీతో మ్యాచ్‌ని ఆతడు ముగించాడు.

మొత్తంగామ్యాచ్‌లో ఆటగాళ్లప్రదర్శన పరంగాచూస్తే ఆసీస్ టీమ్‌లో ఉస్మాన్‌ఖవాజా 81 పరుగులు హ్యాండ్స్‌కబ్ 72 పరుగులుచేసారు. మొదటి ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీలునమోదుచేయగా మొదటి ఇన్నింగ్స్‌లో భారత్‌నుంచి అక్షర్‌పటేల్ 74 అర్ధశతకంతో మెరిశాడు. బౌలింగ్‌పరంగాచూసుకుంటే రవీంద్రజడేజా రెండు ఇన్నింగ్స్‌లోకలిపి పది వికెట్లు తీస్తే అశ్విన్ ఆరు, షమీ నాలుగు వికెట్లుతీసారు.

## రంజీ ఛాంపియన్ 'సౌరాష్ట్ర'

### రెండోసారి ట్రోఫీముద్దాడిన ఉనద్కత్ టీమ్

**కోల్‌కత్తా:** దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీరంజీట్రోఫి టైటిల్‌ను జయదేవ్ ఉనద్కత్ సారథ్యంలోని సౌరాష్ట్ర సొంతంచేసుకుంది. బెంగాల్ టీమ్‌తో కోల్‌కత్తా వేదికగాజరిగిన ఫైనల్‌లో సమిష్టిగా రాణించిన సౌరాష్ట్ర తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచి వరుసగా రెండో టైటిల్‌ను ముద్దాడింది. గత సీజన్‌రంజీ ట్రోఫిని కూడా సౌరాష్ట్రకే దక్కింది. చివరిరోజు




ఆదివారం బెంగాల్‌కెప్టెన్‌క్రీడా మంత్రిమనోజ్ తివారి 154 బంతుల్లో పదిఫోర్లతో 68 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసాడు. జయదేవ్ ఉనద్కత్ 6/85తో ఆరువికెట్లతో చెలరేగడంతో బెంగాల్ ఓటమి ఖాయమైంది. తొలి ఇన్నింగ్స్‌లో 3/44 మూడు వికెట్లు తీసిన జయదేవ్ ఉనద్కత్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా వచ్చాడు. ఈ టోర్నీలో 907 పరుగులుచేసిన సౌరాష్ట్ర ప్లేయర్ అర్పిత్ వసవాడా ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ అవార్డు సాధించాడు. ముందు బ్యాటింగ్‌చేసిన బెంగాల్‌జట్టు 174 పరుగులకు కుప్పకూలింది.

చేతన్ సకారియా జయదేవ్‌ఉనద్కత్‌మూడేసి వికెట్లు తీయడంతో బెంగాల్ స్వల్పస్కోరుకే పరిమితం అయింది. అనంతరం సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగుల భారీస్కోరుచేసింది. అర్పిత్ వసవాడ 81, షెల్డన్ జాక్సన్ 59, హార్విక్‌దేశాయి 50, చిరాగ్‌జెనీ 60 అర్ధసెంచరీలతోరాణించారు. 230 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బెంగాల్ జయదేవ్ ధాటికి 241 పరుగులకే కుప్పకూలింది. మనోజ్ తివారి 68, అనుస్టప్ మజుందార్ 61, అర్ధసెంచరీలుచేసిన ఫలితం లేకపోయింది. 12పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన సౌరాష్ట్ర 2.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 14పరుగులుచేసి ఛాంపియన్‌గా నిలిచింది. వాస్తవానికి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికయిన జయదేవ్ ఉనద్కత్ ఫైనల్‌మ్యాచ్‌కోసం బిసిసిఐకి విజ్ఞప్తిచేసిమరీ ఈ మ్యాచ్ ఆడాడు. బెంచ్‌పై కూర్చోవడం కంటే తన జట్టును ఛాంపియన్‌గా నిలపడం ముఖ్యమని ఉనద్కత్ భావించాడు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు భారత్ జట్టుసిద్ధం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగే వన్డేసిరీస్‌కోసం భారత్‌జట్టును బిసిసిఐప్రకటించింది. మార్చినెల 17 నుంచి22వరకూ భారత్‌ఆస్ట్రేలియాలమధ్య మూడు వన్డేల సిరీస్‌జరగనుంది. ఈ సిరీస్‌కోసం 18 మంది తోకూడిన జట్టుని సెలక్టర్లుఎంపికచేసారు. ఈ వన్డే జట్టుకి కెప్టెన్ రోహిత్‌శర్మ ఎంపికకాగా వైస్ కెప్టెన్సీని హార్ధిక్ పాండ్యాకి భారత సెలక్టర్లు అప్పగించారు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్ ఎంపికయ్యాడు. సౌరాష్ట్ర పేసర్ జయదేవ్‌ఉనద్కత్ తొమ్మిదేళ్ల విరామం తర్వాత మళ్లీ వన్డే జట్టులో భారత్ సెలెక్టర్లు ఎంపికచేసారు. 2013 నవంబరులో వెస్టిండీస్‌పై చివరిగా జయదేవ్ ఉనద్కత్ భారత్ తరపున వన్డే మ్యాచ్ ఆడాడు.జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌వర్మ, వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా, కీపర్‌గా ఇషాన్‌కిషన్‌లతోపాటు శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్,యుజ్వేంధర్‌చాహల్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.భారత్ ఆస్ట్రేలియా మధ్య మార్చి13వరకూ నాలుగు టెస్టుల సిరీస్ జరుగుతుంది. తర్వాత 17న ముంబయి వేదికగా మొదటి వన్డే జరుగుతుంది. 19న రెండో వన్డేకి విశాఖపట్టణం సిద్ధంచేస్తున్నారు. చివరి




వన్డేమ్యాచ్ చెన్నైలో మార్చి 22న జరుగుతుంది.

**మూడు,నాలుగుటెస్టులకు మార్పులు:** ఆస్ట్రేలియాతోజరిగే మూడు,నాలుగో టెస్టులకు భారత్‌జట్టులో స్వల్పమార్పులు చేసారు. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్ కోహ్లీ, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్,ఆర్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, శ్రేయాస్ అయ్యర్,సూర్యకుమార్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది.

## ఎఫ్‌అండ్‌ఒలో బ్రోకరేజీలదే హవా

**ముంబై, ఫిబ్రవరి 19:** డిస్కౌంట్ బ్రోకరేజీలను మించి పూర్తిస్థాయి బ్రోకింగ్‌సంస్థలు ఇటీవల రిటైల్ డెరివేటివ్ విభాగంలో జోరు చూపుతున్నాయి. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌అండ్‌ఒ) లావాదేవీలలో ఏంజెల్‌వన్, మోతీలాల్ ఓస్వాల్ డిస్కౌర్ బ్రోకరేజీలను మించుతూ ఆదాయాన్ని




పెంచుకుంటున్నాయి. రిటైల్ విభాగంలో ఏంజెల్ వన్ 82 శాతం, మోతీలాల్ ఓస్వాల్ 54శాతం ఆదాయ వాటాను పొందినట్లు ఒక నివేదిక పేర్కొంది. కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల చేపట్టిన ఒక పరిశీలన ప్రకారం డిస్కౌంట్ బ్రోకర్స్ ఎన్‌ఎస్‌ఇలో అత్యధికంగా జరిగే ఎఫ్‌అండ్‌ఒ లావాదేవీల జోరుకు కారణమవుతున్నాయి. ఎఫ్‌అండ్‌ఒ పరిమాణంలో 2022లోనూ ఎన్‌ఎస్‌ఇ వరుసగా నాలుగో యేడాది ప్రపంచంలోనే అతిపెద్ద డెరివేటివ్ ఎక్ఛేంజీగా నిలిచిన సంగతి విదితమే. గత కేలండర్ ఇయర్‌లో రిటైల్ ట్రేడర్లు నిర్వహించిన 10 ఎఫ్‌అండ్‌ఒ ట్రేడ్‌లలో 9 నష్టాలతోనే ముగిసినట్లు గత నెలలో సెబి పేర్కొంది. సుమారు రూ.1.1 లక్షల కోట్ల నష్టాలునమోదైనట్లు తెలియచేసింది. అంతేకాకుండా 2019తో పోలిస్తే డెరివేటివ్ విభాగంలో రిటైల్ ట్రేడర్ల సంఖ్య 500 శాతం పెరిగినట్లు వెల్లడించింది. వెరసి ఇన్వెస్టర్ల కోసం బ్రోకర్లు, స్టాక్ ఎక్ఛేంజీలు రూపొందించే అదనపు రిస్క్ మార్గదర్శకాలను త్వరలోనే జారీచేయనున్నట్లు తెలియచేసింది. టెక్నాలజీపై దృష్టిపెట్టిన ఏంజెల్‌వన్ అతితక్కువ కాలంలోనే 12.89 మిలియన్ కస్టమర్లను పొందడం ద్వారా 2023 జనవరి కల్లా అతిపెద్ద బ్రోకరేజీగా ఆవిర్భవించింది. 2022 అక్టోబరు- డిసెంబర్ మూడవ త్రైమాసికంలో సాధించిన రూ.800 కోట్ల ఆదా యం 82శాతం వాటాను ఈక్విటీ డెరివేటివ్ ట్రేడింగ్ ద్వారానే పొందింది. ఈ కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం వరుసగా గత రెండు సంవత్సరాలలో ఎఫ్‌అండ్‌ఒ వాటా 72శాతం, 52శాతంగా నమోదైంది. ఇక ఈ మూడవ త్రైమాసికంలో మోతీలాల్ ఆర్జించిన రూ.688 కోట్ల ఆదాయంలో 54శాతం వాటా ఎఫ్‌అండ్‌ఒ విభాగం నుంచే లభించింది. 2019 లో 39శాతంగా నమోదైన ఈ వాటా తదుపరి ఇదే స్థాయిలో కొనసాగుతూ తాజాగా 54శాతానికి పెరిగింది. మరోవైపు బ్రోకింగ్ రంగంలో రెండో ర్యాంకులో ఉన్న జిరోధా డెరివేటివ్ విభాగం నుంచి 20 శాతమే పొందింది. ఈ సంస్థ 7 మిలియన్ యాక్టివ్ కస్టమర్లతో డిస్కౌంట్ బ్రోకింగ్‌లో టాప్ ర్యాంకులో నిలుస్తోంది. ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ నుంచి 75 శాతం పరిమాణాన్ని సాధిస్తోంది. అప్‌స్టాక్స్ 5పైసా, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తదితరాలు కూడా డిస్కౌంట్ బ్రోకింగ్ సేవలు అందిస్తున్న విషయం విదితమే. కాగా పూర్తిస్థాయి బ్రోకింగ్ సేవలందించే జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎఫ్‌అండ్‌ఒ నుంచి 20 శాతం ఆదాయాన్ని అందుకుంది. ఈ బాటలో 8.7మిలియన్ కస్టమర్లను కలిగిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్ డెరివేటివ్స్ నుంచి 20శాతం ఆదాయాన్నే పొందింది.

## రెపో రేట్లతో గృహ రుణ భారం నుంచి బయటపడే మార్గం ఇదే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఇటీవలి కాలంలో వడ్డీరేట్లు పెరిగిపోతున్నాయి. ఫలితంగా గృహ రుణాలు అందరికీ భారంగా మారాయి. రెపో రేటు మరోసారి త్రైమాసికంలో పెరిగింది. ఈ నేపథ్యంలో రుణ గ్రహీతలకు రుణ కాలపరిమితి లేదా నెలవారీ వాయిదాలు చెల్లించడం కష్టతరం చేస్తుంది. ఇంత కష్టకాలంలో ఈ అప్పు త్వరగా తీర్చే మార్గం ఏంటీ? ఈ రుణాలు భాగంగా మారకుండా ఎలా ఉంచుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం. ఇటీవల రెపో రేటును మళ్లీ 6.50శాతానికి పెంచారు. గత మేలో ఇదే రెపో రేటు 4.0గా ఉంది. ఇప్పుడు 2.5 శాతం పెరిగింది. కాబట్టి గత యేడాది రెపో రేటు ఆధారంగా 6.5 శాతం ఉన్న గృహ రుణం. మేము ఈ రేటును లెక్కించినప్పుడు 20 సంవత్సరాల పాటు తీసుకున్న హోమ్ లోన్ కాలపరిమితి ఇప్పుడు 30 సంవత్సరాల వరకు ఉండవచ్చు. దీంతో పాటు ఇఎంఐ కూడా పెరుగుతుంది. అందువల్ల అటువంటి రుణ భారాలను నివారించడానికి ముందస్తు చెల్లింపు చేయవచ్చు. మీ వార్షిక ఆదాయం పెరిగేకొద్దీ, మీ హోమ్‌లోన్ వాయిదాలను ప్రతి సంవత్సరం 5-10 శాతం పెంచాలి. ఇది రుణ కాల వ్యవధిని కొన్ని సంవత్సరాలు తగ్గిస్తుంది. ఇఎంఐ పెంచడం వల్ల పెరుగుతున్న వడ్డీరేటును తగ్గించవచ్చు. సాధారణంగా రుణం ప్రధాన భాగం నుంచి ఇఎంఐ తీసివేయబడుతుంది. కొంతమంది రుణదాతలు ఇఎంఐ మొత్తాన్ని రెట్టింపు అడగవచ్చు. అంటే దాని పాక్షిక చెల్లింపు లక్ష అవుతుంది. ఈ చెల్లింపు ఎల్లప్పుడూ సాధ్యం కాదు. కాబట్టి ఇఎంఐ పెంచండి. ప్రతి నెలా ముందస్తుగా చెల్లించడం మొదలు పెట్టాలి. ఉదాహరణకు మీ ఇఎంఐ రూ.25వేలు అయితే, మీరు రూ.30వేలు చెల్లించడం ద్వారా రుణాన్ని ముందుగానే చెల్లించవచ్చు. ఫలితంగా వడ్డీరేటు కూడా గణనీయంగా తగ్గుతుంది. వాయిదాలు చెల్లించడం కష్టంగా భావించే వారు ప్రతి సంవత్సరం అసలు మొత్తాన్ని చెల్లించవచ్చు. ఇలా చేయడం ద్వారా మీరు మీ 20 సంవత్సరాల రుణాన్ని 12 సంవత్సరాలలో చెల్లించవచ్చు. మీరు మీ ఆర్థిక పరిస్థితిని బట్టి ఈ అసలు మొత్తాన్ని చెల్లించవచ్చు. ఈ విధంగా 66శాతం లోన్ మొత్తం ఇఎంఐ ద్వారి చెల్లిస్తే, మిగిలిన మొత్తాన్ని ముందుగానే చెల్లించవచ్చు.



## వాణిజ్యం

## నిఫ్టీ నెక్స్ట్50లోకి అదానీ విల్మార్

**ముంబై, ఫిబ్రవరి 19:** నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఇ) తన అర్థవార్షిక సమీక్షలో నిఫ్టీ50, నిఫ్టీ500, నిఫ్టీ నెక్స్ట్50 సహా మొత్తం 42 ఇండెక్స్ స్టాక్‌లలో మార్పులు చేసింది. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. అదానీ విల్మార్ నిఫ్టీ నెక్స్ట్50, నిఫ్టీ100 సూచికలలో చేర్చారు. అదానీ పవర్ కూడా నిఫ్టీ 500లో భాగం కానుంది. ఇదికాకుండా, అదానీ పవర్ నిఫ్టీ200, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్, నిఫ్టీ మిడ్‌క్యాప్ 150, నిఫ్టీ లార్జ్ మిడ్‌క్యాప్ 250, నిఫ్టీ మిడ్‌స్మాల్‌క్యాప్ 400 ఇండెక్స్‌లలో చేర్చారు. ఈ మార్పులన్నీ మార్చి 31, 2023 నుంచి అమల్లోకి వస్తాయని ఎన్‌ఎస్‌ఇ ప్రకటనలో తెలిపింది. నిఫ్టీ 500 ఇండెక్స్‌లో అదానీ విల్మార్‌తో పాటు ఎబిబి ఇండియా, కెనరా బ్యాంకు, పేజ్ ఇండస్ట్రీస్, వరుణ్ బెవరేజెస్ ఉండగా, నిఫ్టీ 50 ఇండెక్స్ నుంచి బంధన్ బ్యాంకు, బయోకాన్, గ్లాండ్ ఫార్మా, పేటిఎంతో పాటు ఎంఫసిస్ తీసేశారు. అయితే నిఫ్టీ తన టైమ్ వారీ రివ్యూలో నిఫ్టీ 50 ఇండెక్స్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ వచ్చినప్పనటి నుంచి నిఫ్టీ50 నుంచి అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ మినహాయించాలని డిమాండ్ వచ్చింది. కానీ ఎన్‌ఎస్‌ఇ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ నివేదిక వచ్చిన తర్వాత, అదానీ గ్రూప్ షేర్లలో భారీ క్షీణత వచ్చింది. అంతేకాకుండా అదానీలో పెట్టుబడి పెట్టిన ఎల్‌ఐసి, అప్పులిచ్చిన ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా స్టాక్‌లు ఒత్తిడి ఎదుర్కొన్నాయి.




## బంగారంపై ప్రభుత్వ తిరకాసు..

**ముంబై, ఫిబ్రవరి 19:** బంగారంపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలన్న పరిశ్రమల డిమాండ్‌ను ఆమోదించినట్లు ఆర్థిక మంత్రి ఈ యేడాది బడ్జెట్‌లో ప్రకటించిన విషయం విదితమే. దీంతో అందరూ సంతోషించారు. కానీ అది ఎక్కువ సేపు నిలబడలేదు. ఎందుకంటే నిర్మలమ్మ ఒకవైపు దిగుమతి సుంకాన్ని తగ్గించారు. మరోవైపు, వ్యవసాయ సెస్ రెట్టింపు చేశారు. ఈ కారణంగా బంగారం దిగుమతులపై మొత్తం పన్ను 15 శాతం వద్ద నుంచి ఏ మాత్రం మార్పు తీసుకోలేదు. గతంలో బంగారం దిగుమతిపై 12.5 శాతం దిగుమతి సుంకం విధించారు. 2.5 శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ విడిగా విధించేవారు. అంటే దిగుమతులపై మొత్తం 15శాతం పన్ను చెల్లించాల్సి ఉండేది. అయితే ఈ సారి ప్రభుత్వం 2023 బడ్జెట్‌లో ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించింది. మరోవైపు వ్యవసాయ అభివృద్ధి సెస్ 5 శాతానికి పెరిగింది. మొత్తం దిగుమతి సుంకం ఇంతకుముందులానే 15శాతం వద్ద నిలిచింది.



అయితే ఈ సారి వెండి దిగుమతులపై ప్రభుత్వం పన్నును నేరుగానే పెంచింది. గతంలో వెండి దిగుమతులపై 7.5శాతం ప్రాథమిక దిగుమతి సుంకం ఉండేది. అలాగే 2.5శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ కూడా విధించేవారు. గతంలో వెండి దిగుమతులపై 7.5శాతం ప్రాథమిక దిగుమతి సుంకం ఉండేది. అలాగే 2.5శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ కూడా విధించేవారు. దాని పైన 0.75శాతం సాంఘిక సంక్షేమ సర్‌చార్జి కూడా ఉంది. అంటే మొత్తం వెండి దిగుమతులపై 10.75శాతం పన్ను విధించేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం వెండిపౌఐ ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10శాతానికి పెంచింది. దీనితోపాటు వ్యవసాయ అభివృద్ధి సెస్‌ను కూడా 5శాతానికి పెంచారు. అయితే సాంఘిక సంక్షేమ సర్‌చార్జ్‌ను రద్దు చేశారు. ఇప్పుడు వెండి దిగుమతులపై కూడా బంగారం మాదిరిగానే 15శాతం పను విధిస్తున్నారు.

## బులియన్ కంటే గోల్డ్ ఇటిఎఫ్‌లు బెస్ట్

**ముంబై, ఫిబ్రవరి 19:** పండుగలతో పాటు ప్రత్యేక సందర్భాల్లో బంగారం కొనడం మంచిదని భావిస్తుంటాం. బంగారం కొనుగోలు చేయడం ద్వారా మనం పొదుపు చేసిన డబ్బును ఇలా పెట్టుబడి పెడుతుంటాం. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణ హెచ్చుతగ్గుల మధ్య బంగారం సురక్షితమైన పెట్టుబడి అని నమ్ముతారు. ఇటీవల బంగారం ధర పెరగడంతో ఎక్కువ మంది దీనిపై పెట్టుబడులు పెడుతున్నారు. గోల్డ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో బంగారం ఎలా పనిచేస్తుంది. ప్రయోజనాలు ఏంటో తెలుసుకోవడం ముఖ్యం. తెలివైన పెట్టుబడి విషయానికి వస్తే బంగారం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రత్యేక సందర్భంలో బంగారం అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని కొందరు నేరుగా కొనుగోలు చేస్తారు. కొన్ని అంచనాల ప్రకారం, దేశంలో 27వేల టన్నుల బంగారం ఉంది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా ఇన్వెస్టర్ల ఆలోచనా విధా నంలో మార్పు రావచ్చు. మీరు బంగారంపై కేవలం ఆభరణాలు లేదా నాణేలు కాకుండా గోల్డ్ ఇటిఎఫ్‌గా కూడా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకాలను మ్యూచువల్ ఫండ్ కంపెనీలు అందిస్తున్నాయి. ఇక్కడ గోల్డ్ ఇటిఎఫ్ యూనిట్ ధర ఒక గ్రాము బంగారం లేదా నిర్ణీత మొత్తానికి సరిపోయేలా సెట్ చేయబడింది. వీటిని ఎలక్ట్రానిక్ రూపంలో కొనుగోలు చేయడం, విక్రయించడం సులభ నిర్వహణ సౌలభ్యాన్ని అందిస్తుంది. బంగారాన్ని నేరుగా కొనుగోలు చేస్తున్నప్పుడు, దాని స్వచ్ఛతపై కొన్ని సార్లు సందేహాలు రావచ్చు. గోల్డ్ ఇటిఎఫ్ బంగారం ధరను 99శాతం స్వచ్ఛతతో ట్రాక్ చేస్తుంది. కాబట్టి ఇందులో స్వచ్ఛత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బంగారం కొన్న తర్వాత దాన్ని భద్రంగా ఉంచుకోవడం కూడా పెద్ద సమస్యే. లాకర్ వంటి వ్యవస్థ అదనపు ఖర్చులను భరిస్తుంది. అలాగే దీనికి ఫీజులతో సహా ఇతర ఖర్చులు ఉంటాయి. ఇటిఎఫ్‌లలో ఈ సమస్య తక్కువ. గోల్డ్ ఇటిఎఫ్ డీమ్యాట్ ఫారమ్ ఉంది. కాబట్టి దాని భద్రత గురించి చింతించకండి. గోల్డ్ ఇటిఎఫ్‌లను కొనుగోలు చేయడం సులభం. స్టాక్ మార్కెట్ సమయంలో యూనిట్లను ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చు. విక్రయించవచ్చు. ఒకేసారి చెల్లించే బదులు, మీరు ప్రతి నెలా దశల వారీగా పెట్టుబడి పెట్టవచ్చు. డీమ్యాట్ ఖాతా లేని వారు కూడా ఈ గోల్డ్ ఫండ్‌ని ఎంచుకోవచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.